A-000441

సంపుటము - VIII-A
నెం. 3

10 మార్చి, 1999
బుధవారము
(శక సం. 1920
ఫాల్గుణం - 19)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక

పేజి నెం.


1. సభాకార్యక్రమము : ... 01
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి
2. ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు ... 07
3. స్వల్ప వ్యవధి ప్రశ్న ... 40
4. ప్రకటన : ... 51
   శ్రీ పి. మహేందర్ రెడ్డి అరెస్టు మరియు విడుదల గురించి
5. సభా కార్యక్రమము ... 51
6. జీరో అవర్ ... 63
7. అర్జీల సమర్పణ ... 80
8. ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం కల విషయము : ... 81
   అనంతపురంలోని ప్రభుత్వ కళాశాలలో జూనియర్ లెక్చరర్ల సర్వీసు రిజిష్టర్లు కనబడకుండా పోవడానికి సంబంధించి.
9. 1999 - 2000 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) ... 84
   గ్రాంట్ల కొరకు అభ్యర్థన - ఆరవరోజు
   వ్యవసాయం మరియు తదితర అభ్యర్థనలపై చర్చ.
   (కొనసాగింపు)


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది
1999.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బుచ్చయ్య చౌదరి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ కరణం రామచంద్రరావు<br>శ్రీ బషీరుద్దీన్ బాబూఖాన్<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ పి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ<br>శ్రీ కె. తుర్జానంద సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ<br>శ్రీ డేవిడ్ జ్ఞానకన్<br>శ్రీ ఆర్. భాస్కరన్<br>శ్రీ సయ్యద్ అహమద్<br>శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీమతి ఇందిరాగాంధి<br>శ్రీ పి. కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణరావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం.ఎ. సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి.ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి. నారాయణరెడ్డి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీమతి బి. కనకరామలక్ష్మి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక
## పదవ శాసనసభ
### (పదహారవ సమావేశము : పదిఐదవ రోజు)

---

బుధవారం, మార్చి 10, 1999.

---

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది).
(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సభా కార్యక్రమము
### వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్ ముందే లేడీ లెక్చరర్స్ మీద పోలీసులు లాఠీఛార్జ్ చేశారు, ఈ డెమాక్రసీలో ఈవిధంగా మహిళల మీద లాఠీఛార్జ్ చేయడం ఏమిటి సార్?

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- స్పీకర్ సార్, వుమెన్ లెక్చరర్స్ మీద పోలీసులు లాఠీఛార్జ్ చేశారు, మేము యిచ్చిన ఎడ్జోర్న్‌మెంట్ మోషన్‌ను ఎలౌ చేయండి, డిస్కస్ చేద్దాం.

Mr. Speaker:- I have received your Adjournment motions.

I. Adjournment Motion given notice of by 1. Sri Puvvada Nageswara Rao, 2. Sri Ch.Rajeswara Rao, 3. Sri Vanka Satyanarayana, 4. K.Subba Raju, 5. Sri K.Ramakrishna, 6. Sri D.China Mallaiah, 7. Sri Ch.Vittal Reddy, 8. Sri M.Anjaneyulu, 9. Sri G.Yadagiri Reddy, 10. Sri U.Narayana Rao and 11. V.Abbaiah with regard to the merciless lathi charge and arrest of lecturers specially on the women lecturers of unaided colleges by the police on 9-3-1999, has been disallowed. You should have given a separate notice. That would have been admitted and posted in your name.

II. Adjournment Motion given notice of by 1. Sri Paturu Ramayya, 2. Sri Narra Raghava Reddy, 3. Sri Jakka Venkaiah, 4. Sri M.A.Gafoor, 5. Sri N.Narasimha Reddy, 6. Sri N.Ramamohana Rao, 7. Smt. P.Bharathi, 8. Sri D.Rajagopal,

9. Sri K.Venkata Narsaiah, 10. Sri Kunja Bojji, 11. Sri K.Ramulu, 12. Sri S.Venkata Veeraiah, 13. Sri J.Ranga Reddy, 14. Sri T.Chenchaiah and 15. Sri Ch.Raji Reddy with regard to the indiscriminate lathi charge by police on women lecturers of unaided colleges during their dharna infront of the M.L.As residence on 9-3-1999 for settlement of their 15 years pending problems has been disallowed. This will be posted tomorrow. I have talked to Sri Nageswara Rao. Your names will be added.

III. Adjournment Motion given notice of by 1. Sri P.Janardhan Reddy, 2. Sri Gade Venkata Reddy, 3. Sri R.Damodar Reddy, 4. Sri M.Kodanda Reddy, 5. Sri Kanna Lakshmi Narayana, 6. Sri K.Ram Bhupal Reddy, 7. Sri D.S.Redya Naik, 8. Sri K.R.Suresh Reddy, 9. Dr.D.L.Ravindra Reddy, 10. Sri M.Sashidhar Reddy, 11. Sri D.Nagender, 12. Sri T.Jeevan Reddy, 13. Sri N.Varada-rajulu Reddy, 14. Sri T.S.L.Naicker, 15. Sri R.Venkat Reddy, 16. Sri E.Pratap Reddy, 17. Sri S.Sambaiah, 18. Sri N.Venkata Rama Raju, 19. Sri M.Narayana Reddy, 20. Sri M.Sikhamani, 21. Sri P.Indra Rdddy, 22. Sri Y.S.Vivekananda Reddy, 23. Smt. K.Jyothi Devi, 24. Sri M.Narasimhulu, 25. Sri G.Muddu Krishnama Naidu, 26. Sri Devineni Rajasekhar and 27. Sri Katha Kota Prakash Reddy with reggard to the merciless and indiscriminate lathi charge and arrest made by the police on 9-3-1999 on the lecturers specially on the women lecturers of unaided colleges has been disallowed. Your names also will be added in the notice.

IV. Adjournment Motion given notice of by 1. Sri Asaduddin Owaisi and 2. Sri Mumtaz Ahmad Khan with regard to the utterance of the Chief Minister mentioning the name of Sri Syed Hyder in yesterday's debate on 304 on fake currency notes reflecting on the integrity of M.I.M. has been disallowed. After Question Hour, you can seek clarification.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతింటుంటే ఈ ప్రభుత్వం ఏమి చేస్తోంది సార్.

Sri Asaduddin Owaisi (Charminar):- Why have you included the name of Sri Syed Hyder?

Mr. Speaker:- After question hour, I will permit you.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- లేడీ లెక్చరర్స్‌ను పోలీసులు మోకాళ్ళ పగులకొట్టారు సార్, మహిళల మీద ఈవిధంగా లాఠీఛార్జ్ చేస్తే ఎలా?

మిస్టర్ స్పీకర్:- మీరు నోటీసు యిచ్చారు కదా, రేపు ఎలా చేస్తాను, అపుడు మాట్లాడండి.

(Interruptions)

I told your Leader. It does not come under law and order. I am sorry. What is this? Everyday, you cannot do like this. I will post it for tomorrow. You discuss tomorrow.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- అధ్యక్షా, ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్ ముందే మహిళా లెక్చరర్స్ మీద పోలీసులు లాఠీఛార్జ్ చేశారు సార్. ఏమి దారుణం సార్ యిది.

Mr. Speaker:- You should have some formality. I will post it tomorrow. Nothing will happen in one day. You discuss tomorrow.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మగ పోలీసులు కూడా మహిళా లెక్చరర్స్ మీద లాఠీఛార్జ్ చేశారు సార్, యిది పోలీసు రాజ్యమా లేక ప్రజాస్వామ్యమా?

Mr. Speaker:- Today, I have to complete Agriculture Demands. Tomorrow you can discuss.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):- స్పీకర్ సార్, మహిళల మీద లాఠీఛార్జ్ చేశారు. అది కూడా ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్ ముందు చేశారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- సరెండర్ అయిన నక్సలైట్లతో మాధవరెడ్డిగారు ఫోటోలు దిగారు, అయితే యిక్కడ మహిళా లెక్చరర్స్ తమ న్యాయమైన హక్కుల కోసం ఉద్యమం చేస్తే లాఠీఛార్జ్ చేస్తారా?

Mr. Speaker:- This is not correct. I will post it tomorrow. What is the difference? I don't understand?

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- దొంగనోట్లు ముద్రించే వారితో మీరు ఫోటోలు దిగుతారు, మహిళా లెక్చరర్స్ తమ జీతభత్యాల గురించి ఉద్యమం చేస్తుంటే లాఠీఛార్జి చేస్తారా? ఉమెన్ లెక్చరర్స్‌పై మగ కానిస్టేబుల్స్ లాఠీఛార్జి చేశారు.

ఎ. కె. సుబ్బరాజు (విజయవాడ - పడమర):- లేడీ లెక్చరర్స్‌పై కేసులు పెట్టి వారిని కోర్టులకు పంపించారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- సరెండర్ అయిన నక్సలైట్లతో మాధవరెడ్డిగారు ఫోటోలు దిగారు, యిదేమి వ్యవస్థ సార్, అసలు ఈరాష్ట్రంలో ప్రభుత్వం ఉందా?

Mr. Speaker:- I am sorry. I will confine to the agenda.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- లేడీ లెక్చరర్స్‌పై కేసులు పెట్టారు, ఆ కేసులను విత్‌డ్రా చేయమని చెప్పండి.

Mr. Speaker:- It does not look nice. This is not correct. Tomorrow I will post it. You discuss.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మహిళా లెక్చరర్స్ జీతభత్యాల కోసం ఉద్యమిస్తే, మీరు లాఠీ ఛార్జి చేస్తారా?

Mr. Speaker:- I have talked to Sri Puvvada Nageswara Rao. He has agreed for postponement. This is not the way. You say something in my Chamber; and you do something else here. This is not correct.

They have obstructed the MLAs., while coming to the House. This is wrong. I have seen with my own eyes. They can ask the Members to raise the issue. Every citizen is entitled to ask the Members to raise his/her issue. But they are not expected to obstruct the MLAs, while they are coming to the House. I am sorry.

(Interruptions)

9.10 ఉ. Mr. Speaker:- I asked Sri Puvvada Nageswara Rao. He agreed for it. No, I am sorry. I confine to the agenda. I have to takeup agriculture demands. Everyday we are losing 10 to 15 minutes time like this.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- స్టేట్‌మెంటు ఇప్పించండి సార్. ఎన్నో సంప్రదాయాలున్నాయి సార్...

Mr. Speaker:- Tomorrow you demand whatever you want. I am sorry. This is not the way. This is question hour. After 10 a.m., only single supplementaries. I don't deviate the procedure. I confime to the agenda.

శ్రీ టి.జీవన్‌రెడ్డి:- స్టేట్‌మెంటు అయినా ఇప్పించండి. వారిని జైళ్లకు పంపించారు - న్యాయం కాదు. సభ నడిచేటప్పుడు అత్యంత ప్రాధాన్యత కలిగిన సమస్యను అడుగుచున్నాము.

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు:- లాఠీ ఛార్జి చేశారు అక్కడ...

శ్రీ ఎం.కోదండరెడ్డి:- నల్లగొండలో ముఖ్యమంత్రిగారు మహిళల గురించి మాట్లాడి వచ్చారు.

శ్రీ టి.జీవన్‌రెడ్డి:- మేము పద్ధతితో అడుగుచున్నాము సార్. మినిష్టరుగారిని స్టేటుమెంటు ఇవ్వమనండి. క్వశ్చన్ అవర్ తరువాత అయినా స్టేట్‌మెంటు చేయమనండి.

Mr. Speaker:- You discuss tomorrow. I will give you time. What is this? I don't allow. After 10 a.m., only single supplementaries. I have to complete the demands. That is constitutional obligation. What is this? I don't understand. Tomorrow you can discuss.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- లాఠీఛార్జి మీద స్టేట్‌మెంటు ఇవ్వమనండి?

Mr. Speaker:- He will give the statement tomorrow. Let me tell you one thing. Every citizen has got right to ask the Members to raise their issues. But they are not entitled to obstruct the Members while they are coming to the Assembly. They obstruct the bus. This is not correct.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- మాకు మైకు ఇవ్వండిసార్.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Tomorrow you can speak. This is not correct. I am telling you about our privileges. I am sorry. I will post it tomorrow. You discuss tomorrow.

శ్రీ కన్నాలక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- వారు బాధపడుతున్నారు సార్.

శ్రీ కె.రామకృష్ణ:- మగపోలీసులు లాఠీ చార్జి చేశారండి.

Mr. Speaker:- I am telling about the privileges. If you want to lose your privileges, I don't mind.

శ్రీ కె.రామకృష్ణ:- మగ పోలీసులు కొడతారా సార్...

Mr. Speaker:- I am sorry. I don't deviate from the procedure. Whatever you want to do, you do. But I don't allow. This is question hour. I have to take up demands also.

శ్రీ టి.జీవన్‌రెడ్డి:- ఎందుకు శ్రీ రామకృష్ణ గౌడ్‌కు సన్మానం చేశారుసార్? దొంగ నోట్లు ముద్రించిన వారికి కుర్చీవేసి సన్మానం చేయండి మీరు.

Mr. Speaker:- I don't want to argue with you. I don't deviate from the procedure. I stick to the agenda.

శ్రీ టి.జీవన్‌రెడ్డి:- 'వార్త' పేపరులో వచ్చింది? ఇ.టి.వి.లో చూపారు.

Mr. Speaker:- You discuss tomorrow. Janardhan Reddy Garu, today we have informal BAC meeting. Let us not fix any agenda for a day. We will come, discuss and go. That's all.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు (పుత్తూరు):- లేడీస్‌ను కొట్టారు...

Mr. Speaker:- I will post it tomorrow. You discuss tomorrow.

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
పెడ్ కానిస్టేబుళ్ళకు ఎస్.ఐ. పదవుల ప్రత్యేకింపు

141-

*7800- సర్వశ్రీ ఎన్.రాఘవరెడ్డి (నక్రేకల్), పాటూరు రామయ్య (నిడుమోలు), ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ), జక్కా వెంకయ్య (అల్లూరు), జె.రంగారెడ్డి (మిర్యాలగూడ), కుంజా బొజ్జి (భద్రాచలం):- హోం శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో సబ్-ఇన్స్పెక్టర్ల పదవులకు నియామకంలో హెడ్ కానిస్టేబుళ్ళకు ఇప్పుడున్న 33 శాతం పదవుల ప్రత్యేకింపును పెంచనున్నారా;

(ఆ) తమ నియామకం నుండి పదవీ విరమణ వరకు అదే పదవిలో కొనసాగవలసి వస్తున్నందున హెడ్ కానిస్టేబుళ్ళలో అసంతృప్తి పెరిగి పోతున్నదను విషయం ప్రభుత్వానికి విదితమేనా;

(ఇ) సబ్-ఇన్స్పెక్టర్ల పదవులలో హెడ్ కానిస్టేబుళ్ళ కోటాను 50 శాతానికి పెంచెదరా?

హోం శాఖమంత్రి (శ్రీ ఎ.మాధవరెడ్డి):- (అ) కాదండి.

(ఆ) లేదండి.

(ఇ) పోలీసు సబ్-ఇన్స్పెక్టర్ల పోస్టులకు ప్రస్తుతం వున్న హెడ్కానిస్టేబుళ్ళ ప్రమోషను కోటాను 30 శాతం నుండి 50 శాతానికి పెంచే ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- మంత్రిగారి సమాధానంలో 'లేదండి' 'కాదండి' అన్నారు.

Mr. Speaker:- You are losing 15 minutes time.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- ఇంపార్టెంట్ ఇష్యూస్ మాత్రమే రేజ్ చేస్తున్నాము. అనవసరంగా చేయడం లేదు. లేడీ టీచర్లపై లాఠీ చార్జిచేశారు. మా బాధ అది. మీరు మైకులో మాట్లాడితే, నేను మైకులో మాట్లాడతాను, నాకు కూడా మైకు ఇవ్వండి.

Mr. Speaker:- Each and everything is important for you. No, I am sorry.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మంత్రిగారు 'లేదండి,' 'కాదండి' అన్నారు. మంత్రిగారితో మనవి చేసేది ఏమిటంటే, ఇవాళ ఎంతో మంది గ్రాడ్యుయేట్స్, పోస్టు గ్రాడ్యుయేట్స్ కానిస్టేబుల్సుగా పని చేస్తున్నారు. అలాంటి వారు సత్ప్రవర్తన కలిగి, సరైన పద్ధతిలో నడుస్తున్నవారికి మీరు ప్రమోషన్స్ పెంచడం లేదు. నష్టం ఏమిటి? ఎందుకు ఇవ్వడం లేదు. చదువుకున్న వారు వస్తున్నారు. కనీసం ప్రమోషన్ ఛానెల్కు అవకాశం వుంటుంది అనేది యీప్రశ్నయొక్క అభిప్రాయం. మీరు డైరెక్టు రిక్రూట్మెంటు కాకుండా హయ్యర్ క్వాలిఫికేషన్ వుండి, సత్ప్రవర్తన కలిగిన వారిని వేయండి. కొంతమందిని వేయడానికి రిక్రూట్మెంటు శాతాన్ని పెంచడానికి ప్రభుత్వం ఎందుకు వెనకాడుతుందో చెప్పండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– కానిస్టేబుళ్లకు ఎస్.ఐ.ల ప్రమోషన్లలో 30 పర్సెంటు వున్నది. వారు అన్నట్లుగా గ్రాడ్యుయేట్స్గాని, పోస్టుగ్రాడ్యుయేట్స్ గాని డైరెక్టు రిక్రూట్మెంటులో పాల్గొనడానికి అవకాశం వుంది. పోలీసు కానిస్టేబుల్స్ ఎస్.సి.లకు సంబంధించి 7 శాతం వుంది; మిగతావారు డైరెక్టు రిక్రూట్మెంటులో పాల్గొనే అవకాశం వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– కొంత కాలం సర్వీసు చేసిన వారు, సత్ప్రవర్తన కలిగిన వారికి ఇవ్వడానికి ఇబ్బంది ఏమిటి? 50 శాతం ఇట్లా యిచ్చి డైరెక్టుగా తీసుకోండి. ఇది అవసరమని అభిప్రాయ పడుతున్నాను.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి:– 30 శాతం అని చెప్పుతున్నారు. మేము కోరేది 50 శాతానికి అవకాశం వుందని. శ్రీ రాఘవరెడ్డిగారు చెప్పినట్లు పి.జి గ్రాడ్యుయేట్లు, చదువుకున్న వారికి ఇవ్వాలి. వారి ప్రతిభను గుర్తించినట్లు అవుతుంది. కాబట్టి, 50 శాతం అవకాశం కల్పించి, వారిలో ఉన్న ప్రతిభను బయటకు తేవాలని మరొక్కసారి మంత్రి గారితో కోరుచున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– 100 పర్సెంటులో 20 పర్సెంటు వున్నది. డైరెక్టు రిక్రూట్ మెంటుకు 50 శాతం వుంది. అది కాకుండా రిజర్వేషన్లో పోలీసు ఎగ్జిక్యూటివ్స్కు 20 పర్సెంటు అదనంగా వుంది. పోలీసు కానిస్టేబుల్సు, హెడ్ కానిస్టేబుల్సుకు 7 పర్సెంటు వుంది. మినిస్టీరియల్ స్టాఫ్కు కొంత పర్సెంటు వుంది: స్పోర్ట్సు కోటా కింద 2 పర్సెంటు వుంది. రిజర్వు పోలీసు, ఎ.పి.ఎస్.పి.కి 5 పర్సెంటు; కాంపెన్సేటరీ గ్రౌండ్సు మీద 2 పర్సెంటు వుంది. 50 పర్సెంటు డైరెక్టు రిక్రూట్మెంటు వుంది. ఇంకా, అది తగ్గించాలంటే కష్టం.

శ్రీ పి. జనార్ధన్రెడ్డి:– ఎస్.ఐ. ప్రమోషన్లకు సంబంధించి, కానిస్టేబుళ్లకు డిపార్టుమెంటల్ ప్రమోషన్సు 50 పర్సెంటు డైరెక్టు రిక్రూట్మెంటు వుంది అంటున్నారు. 50 శాతం ప్రమోషన్సులో హెడ్ కానిస్టేబుల్సు, క్లరికల్ స్టాఫ్ చాలా మంది వున్నారు. ఫిలప్ చేయాల్సిన ఎన్ని వేకెన్సీస్ వున్నాయి? హెడ్ కానిస్టేబుల్స్కు 30 పర్సెంటు రిజర్వేషన్ పెట్టారు. 30 శాతం పూర్తి చేయలేదు; ఎంత పర్సెంటు వుందో తెలియచేయాలి?

శ్రీ ఎ.మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు అన్నట్లుగా వేకెన్సీస్ ఏమీ వుండవు. ఎప్పటికప్పుడు హెడ్ కానిస్టేబుల్సులో 3 సంవత్సరాలు సర్వీసు కలిగిన వారికి ఎస్.ఐ. పోస్టులకు రిఫ్రెష్ కోర్సులను ఏర్పాటు చేసి, ట్రయినింగు యిచ్చిన వారు ఎస్.ఐ.గా పోతారు. కాబట్టి, ఎటువంటి వేకెన్సీస్ వుండవు. ట్రయినింగు ఇస్తూ వుంటాము.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- 1996-97లో, 1997-98లో, 1998-99లో ఎంత మందికి ప్రమోషన్స్ ఇచ్చారు? ఇంకా ఎన్ని పోస్టులు ఖాళీగా వున్నాయి? సర్వీసులో వున్నవారికి వచ్చే టోటల్ పోస్టులు ఎన్ని? రిక్రూట్‌మెంటు చేసే పోస్టులు ఎన్ని? 1997-98లో; 1998-99లో ఎంత మంది హెడ్ కానిస్టేబుల్సుకు ప్రమోషన్స్ ఇచ్చారు? ఎన్ని వేకెన్సీస్ వున్నాయి?

9.20 ఉ. | శ్రీ కె.రామకృష్ణ:- అధ్యక్షా, పోలీస్ స్ట్రెంగ్తు విషయంలో రేషనాలిటీ ఉండడం లేదు. అనంతపూర్ జిల్లాలో 2 వేలకు మించి లేదు. చిత్తూరు జిల్లాలో క్రైం రేటు తక్కువ ఉన్నా 3,500 మంది ఉన్నారు.

మిస్టర్ స్పీకర్:- రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి ప్రశ్న కాదు. ప్రమోషన్స్‌ది.

శ్రీ కె.రామకృష్ణ:- ఎస్.ఐ., హెడ్ కానిస్టేబుల్స్ విషయంలో రేషనాలిటీ పాటించాలి.

శ్రీ ఇ.సీతారామమ్మ (కూచినపూడి):- హెడ్ కానిస్టేబుల్స్ నుంచి ఎస్.ఐ.లుగా రిక్రూట్ చేసేటప్పుడు మహిళలను వెయ్యడం లేదు. మంత్రిగారు 33 శాతం రిజర్వేషన్ ప్రకారం లేరు కనుక వెయ్యడం లేదు అంటారు. ఒకవేళ రిక్రూట్ వెయ్యకపోతే, ఆ పోస్టులను బ్యాక్‌లాగ్ పెట్టి, వారికే కేటాయించాలి. రిజర్వేషన్ విధానాన్ని పాటిస్తారా?

శ్రీ ఎ.మాధవరెడ్డి:- టోటల్ ఎస్.ఐ.ల స్ట్రెంగ్తు 2952. అందులో 1994-95లో 400 వేకెన్సీలను ఫిలప్ చేశాము. 1995-96లో 420 ఫిలప్ చేశాము. 1997-98లో 241 వేకెన్సీలను ఫిలప్ చేశాము. రిజర్వుడు ఇన్స్‌పెక్టర్స్ విషయంలో 1995-96లో 89 వేకెన్సీలు, 1996-97లో 187 ఇప్పటికే ఫిలప్ చెయ్యడం జరిగింది. ఎప్పటికప్పుడు 30 శాతం హెడ్ కానిస్టేబుల్స్ నుంచి ఎస్.ఐ. పోస్టులకు ఫిలప్ చేస్తున్నాము.

శ్రీమతి ఇ.సీతారామమ్మ:- నా ప్రశ్నకి సమాధానం రాలేదు అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

## చెరకు ఉత్పత్తి

142-

*3413- సర్వశ్రీ జి.విజయరామారావు (గజ్వేల్), ఎస్.వెంకట వీరయ్య (పాలేర్), ఎస్.విశ్వనాథం (ఉంగుటూరు):- వ్యవసాయ మరియు చక్కెర శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా ఉత్పత్తి అయిన చెరుకు మొత్తం పరిమాణమెంత;

(ఆ) రైతులకు సబబైన ధరను ఇస్తున్నారా;

(ఇ) లేనిచో, అందుకుగల కారణాలేవి?

వ్యవసాయ మరియు చక్కెర శాఖమంత్రి (శ్రీ కె. విద్యాధర్ రావు):– (అ) 1996–1997లో 7.72 లక్షల మెట్రిక్ టన్నులు. 1997–98లో 7.82 లక్షల మెట్రిక్ టన్నులు. 1998–99లో 7.55 లక్షల మెట్రిక్ టన్నులు (5–3–99 వరకు)

(ఆ) అవునండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అధ్యక్షా, ఇంగ్లీష్‌లో క్వశ్చన్ ఒక రకంగా ఉంది. ట్రాన్స్‌లేషన్‌లో తెలుగులో ఒక రకంగా ఉంది. సప్లిమెంటరీస్‌కు క్లియర్‌గా చెబుతాను.

డా. జి. విజయరామారావు:– అధ్యక్షా, మూడు సంవత్సరాలలో చూస్తే, 1996–1997లో 7.72 లక్షల మెట్రిక్ టన్నులు, 1997–98లో 7.82 లక్షల మెట్రిక్ టన్నులు, ఈ సంవత్సరం 7.55 లక్షల మెట్రిక్ టన్నులు అన్నారు. రైతులు చెరుకును పండించిన తరువాత చెరకు ఫ్యాక్టరీల వద్ద నెలల తరబడి చెరకు పెట్టుకుని ఎదురు చూస్తున్నారు. పేమెంట్స్ కూడా వెంటనే దొరకడం లేదు. రైతులకు చెల్లించవలసినది రెండు, మూడు నెలలు కొన్ని సందర్భాలలో సంవత్సరాలు కూడా తీసుకుంటున్నారు. ప్రయివేట్ ఫ్యాక్టరీలలో రైతుల నుంచి చెరకు తీసుకున్న తరువాత రైతులకు చెల్లించవలసిన డబ్బు వెంటనే చెల్లించడం లేదు. మెదక్ జిల్లాలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ కెపాసిటీ కంటే ఎక్కువ క్రషింగ్‌కు అగ్రిమెంట్ చేసుకున్నారు. క్రషింగ్ కెపాసిటీ 2.5 లక్షల టన్నులు ఉంటే 3.5 లక్షలకు అగ్రిమెంట్ చేసుకున్నారు. ప్రయివేట్ వారు కానీ ప్రభుత్వరంగ ఫ్యాక్టరీలు కానీ వారికి డబ్బు చెల్లించడంలో చాలా జాప్యం చేస్తున్నాయి. కొన్ని ఫ్యాక్టరీలు టన్నుకు రు.550 ఇస్తున్నారు. కొన్ని సందర్భాలలో రు.600 ఇస్తున్నారు. మెదక్ జిల్లా జహీరాబాద్‌లో...

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, మైక్ కట్ అయింది.

మిస్టర్ స్పీకర్:– మీరు సప్లిమెంటరీ అడగండి.

డా. జి.విజయరామారావు:- రైతులకు మద్దతు ధర లభించడం లేదు. అందరికీ సమానంగా, సకాలంలో మద్దతు ధర రైతాంగానికి ఇచ్చేందుకు ఖండసారి ఫ్యాక్టరీ నుంచి ఇప్పించేట్లు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ కె.విద్యాధరరావు:- అధ్యక్షా, ఇంగ్లీష్‌లో ప్రశ్న ఒకరకంగా ఉంది. తెలుగులో ఒకరకంగా ఉంది. నేను చెప్పింది పంచదార గురించి. చెరకు గురించి కాదు. వారు చెబుతున్నారు డబ్బు సంవత్సరాల తరబడి ఇవ్వడం లేదని. కాని అది వాస్తవం కాదు. రెండు సంవత్సరాల క్రితం పరిస్థితి అట్లా ఉంటే, ఈ ప్రభుత్వం వచ్చాక, నిజాం షుగర్ ఫ్యాక్టరీకి రాష్ట్రప్రభుత్వం ఫైనాన్స్ ఎలాట్ చేసి రు.70 కోట్లు ఇచ్చి, 15 రోజులకు ఒకసారి పేమెంట్ చెయ్యడం జరుగుతోంది. డిలే ఎక్కువ ఉందనేది వాస్తవం కాదని సగౌరవంగా మనవి చేస్తున్నాను. భారత దేశంలో మన రాష్ట్రంలోనే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం చెరకు ఎక్కువ ఉత్పత్తి అయింది. పోయిన సారి 85 లక్షల టన్నులు అయితే ఈ సారి 110 లక్షల టన్నులు ఉత్పత్తి అయింది. వారన్నట్లు నిజాం షుగర్ ఫ్యాక్టరీలో ఎక్సెస్ తీసుకోలేదు. మెట్‌పల్లిలో తక్కువ ఉంది కనుక అక్కడకు డైవర్ట్ చేసి, ఆ యూనిట్‌ను వయబుల్ చెయ్యడానికి పర్సూ్య చేస్తున్నాము. ఏప్రిల్ 20వ తేదీ లోగా వీలయినంత వరకూ క్రషింగ్ పూర్తి చేయడం జరుగుతుంది.

9.30 ఉ. డా.జి.విజయరామారావు:- తూఫ్రాన్‌లో ఖండసారీ ప్రయివేట్ ఫ్యాక్టరీ ఉంది. సంవత్సరం అయినా పేమెంట్ చెయ్యడం దలేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ అగ్రిమెంట్ డేట్ ప్రకారం ప్రొక్యూర్‌మెంట్ చెయ్యడం లేదు. దాని వల్ల రైతాంగానికి ఇబ్బందిగా ఉంది. నష్టం జరుగుతోంది.

శ్రీ కె. విద్యాధరరావు:- తూఫ్రాన్‌లో ఖండసారీ ఫ్యాక్టరీలో పేమెంట్ చెయ్యడం లేదని అన్నారు. నేను వెరిఫై చేసి చెబుతాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీ - షక్కర్ నగర్‌లో 746.30 టన్నులు, మెట్‌పల్లిలో 696.10 టన్నులకు, జహీరాబాద్‌లో 750.70 టన్నులకు ముంబాజీపేటలో 782 టన్నులకు పేమెంట్ అయింది.

శ్రీ ఎన్.వెంకట వీరయ్య:- కేంద్రప్రభుత్వం ఇస్తున్న ధరకు మద్దతు ధర చెల్లించడం లేదని రైతులు అడుగుతున్నారు. టన్నుకి రు.800 ఇచ్చే ప్రతిపాదన ఉందా? కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలలో క్రషింగ్ స్టార్ట్ అయినప్పటికీ, ఖమ్మం జిల్లాలోని పాలేరు షుగర్ ఫ్యాక్టరీలో ట్రాన్స్‌పోర్ట్ సబ్సిడీ, ఇతరత్రా ఇన్సెంటివ్స్ ఇస్తామన్నారు. ట్రాన్స్‌పోర్ట్ సబ్సిడీ ఇస్తామని మహాసభలో ఎనౌన్స్ చేశారు. కానీ చెరకును పంపిన తరువాత ఇవ్వము అన్నారు. క్రషింగ్‌కి ముందు ప్రకటించిన విధంగా పాలేరు షుగర్ ఫ్యాక్టరీకి గతంలో మాదిరిగా ట్రాన్స్‌పోర్ట్ సబ్సిడీ ఇస్తారా? రు.2 కోట్లు ఆర్థిక సహాయం ఇస్తామన్నారు. గతంలో ఈ సభలో ప్రకటించారు. దీనిపై చర్య తీసుకుంటారా?

శ్రీ కె.విద్యాధరరావు:- పాలేరు ఫ్యాక్టరీ ఆర్థిక పరిస్థితి బాగా ఉంది కనుక ట్రాన్స్‌పోర్ట్ సబ్సిడీ ఇవ్వలేదు. కాని పాలేరు ఫ్యాక్టరీ స్టాండర్డ్స్‌ని మెరుగు చెయ్యడం కోసం నాబార్డ్ ద్వారా రు.2 కోట్లు శాంక్షన్ చేశాము. ఫేస్‌మేట్‌గా ఈ సంవత్సరం మోడర్నైజేషన్ చెయ్యడం జరుగుతుంది.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి (బాలకొండ):- షుగర్ కేన్ అవుట్‌పుట్‌కి సంబంధించి నాలుగు సంవత్సరాల క్రితం చూస్తే, 85 టన్నులు 90 టన్నులు ఉంటే ఇప్పుడు తగ్గిన మాట వాస్తవమా? ప్రభుత్వ పరంగా సరైన సీడ్‌ను రైతులకు ఇవ్వడం లేదు. వ్యవసాయ ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రామ్స్ జరపడంలో నిర్లక్ష్యం జరుగుతున్న మాట వాస్తవమేనా? ప్రత్యేకంగా చెరకుకు సంబంధించి అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రాం విషయంలో ఏం చేస్తున్నారు? క్రషింగ్‌లో చూస్తే, గవర్నమెంట్ మరియు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ చూస్తే ప్రైవేట్‌లో ఎక్కువ ఉంది, గవర్నమెంట్‌లో తక్కువ ఉన్న మాట వాస్తవమేనా? 100 లక్షల టన్నుల క్రష్ అయితే ఎంత ప్రాఫిట్ ఉంటుంది? గవర్నమెంట్‌లో ఎంత వస్తోంది? గవర్నమెంట్ షుగర్ ఫ్యాక్టరీలలో క్రషింగ్ తక్కువ అవుతున్న విషయం వాస్తవమేనా?

(ఇంటరప్షన్)

అట్లాగే అధ్యక్షా, కేన్‌ప్రైస్ అనేది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫిక్స్ చేస్తుంది. దానికి స్టేట్ గవర్నమెంట్ యాడ్ చేస్తుంది. గత మూడు సంవత్సరాల నుంచీ కేంద్రప్రభుత్వం కేన్ ప్రైస్‌ను పెంచుతోంది, కానీ రాష్ట్రప్రభుత్వం మాత్రం కరస్పాండింగ్‌గా ఇంక్రీజ్ చెయ్యడం లేదు. కేవలం రు.125 పెంచుతున్నారు. ఈ ప్రభుత్వం ప్రయివేటు యాజమాన్యాలకు అనుకూలంగా పోయిందనేది వస్తోంది. కేంద్రప్రభుత్వం పెంచుతున్నట్లుగా కరస్పాండింగ్‌గా మీరు పెంచుతారా? ఎంత పెంచుతారు? పర్చేజ్ ట్యాక్స్ ఈ ఫ్యాక్టరీల నుంచి కలెక్ట్ చేస్తున్నారు. దేశంలో అన్ని చోట్ల కంటే మన రాష్ట్రంలోనే హయ్యెస్ట్ పర్చేజ్ ట్యాక్స్ ఉంది. కమాండ్ ఏరియాలో రోడ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మెరుగు చెయ్యడానికి దానిని ఖర్చు చేస్తున్నారా, లేదా? రోడ్స్ ఇంప్రూవ్‌మెంట్ కోసం ఖర్చు చేస్తున్నారా, లేదా?

శ్రీ కె.విద్యాధరరావు:- కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ క్రషింగ్ కెపాసిటీ రోజుకి 20,500 టన్నులు, అదే విధంగా ప్రయివేట్ ఫ్యాక్టరీలలో 47,000 టన్నులు ఉంది. మన కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ లాస్ట్ టైం కంటే కూడా ఈ సంవత్సరం ఎక్కువ క్రష్ చేశాయి. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో చెరకు ఉత్పత్తి గత సంవత్సరం 85 లక్షల టన్నులకు ఉంటే ఈ సారి 110 లక్షల టన్నులు ఉంది. పర్ హెక్టార్ ప్రొడక్షన్ 4 సంవత్సరాల క్రితం 70 టన్నులు ఉంటే ఈ సారి 75 టన్నులు ఉంది. ఇది కూడా సరిపోదని కేన్ ఫార్మ్ డిమాన్‌స్ట్రేషన్ అని ప్రతి ఫ్యాక్టరీకి - కోఆపరేటివ్ ఫ్యాక్టరీస్‌కు వైసెన్సింగ్ సీడ్ ఫార్మ్స్ పెట్టి ఎర్లీ వెరైటీ, మిడ్ వెరైటీ, లేట్ వెరైటీ అని పెట్టి, సీడ్ ఇంప్రూవ్‌మెంట్ ద్వారా ప్రొడక్షన్ పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాము. కేంద్ర ప్రభుత్వం పెంచినప్పుడు, పెంచడం లేదు అన్నారు. అది వాస్తవం కాదు. 1996-97లో కేంద్ర ప్రభుత్వం రు.459 ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం రు.109 కలిపి రు.568 ఇచ్చింది? 1997-98కి రు.484.50 కేంద్ర ప్రభుత్వం ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం రు.125.50 పెంచి రు.610 ఇచ్చింది. 1998-99లో రు.527 కేంద్ర ప్రభుత్వం ఇస్తే రు. 652.50 రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. రు.125.50 కలిపి ఇచ్చింది. గత సంవత్సరం రు.2500 నుంచి రు.2800 వరకూ మొలాసిస్‌కు రేటు అది ఈ సారి రు.500 లకు పడిపోయింది. అయినా రేటు తగ్గించకుండా రైతు ఇంట్రెస్ట్ కోసం ఇచ్చాము. రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా చెల్లించడం లేదు అనేది సరి కాదు.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో వేల ఎకరాలలో చెరకు వేస్తున్నారు. మంత్రిగారు గిట్టుబాటు ధర లభిస్తోందని అంటున్నారు. కానీ చెరకు రైతుల పరిస్థితి దీన పరిస్థితిగా ఉంది. మంత్రిగారు చిత్తూరు జిల్లా నుండి సమాచారం తెప్పించుకోవాలి. రోజుల తరబడి రైతులు ఫ్యాక్టరీల వద్ద పడిగాపులు పడుతున్నారు. పది రోజుల వరకూ కూడా చెరకు లారీలు ఫ్యాక్టరీల ముందు ఉంటాయి. జిల్లా కలెక్టర్ ద్వారా మానిటర్ చేయించాలి. క్రషింగ్‌కు వెంటనే ఆర్డర్ ఇష్యూ, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించేలా చెయ్యాలి. రైతుల సమస్యలను తీర్చాలని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- చిత్తూరు జిల్లాలో వెంకటేశ్వరా కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో 15 వందల మెట్రిక్ టన్నులకి, 1836 మె. టన్నులు క్రష్ చేస్తోంది. నిన్నటి రోజున క్రష్ చేసినది 1900 మెట్రిక్ టన్నులకు, 1818 మెట్రిక్ టన్నులు క్రష్ చేశారు. చిత్తూరు ఫ్యాక్టరీలో 2,07,500 మెట్రిక్ టన్నులు క్రష్ అయింది. వెంకటేశ్వరా షుగర్ ఫ్యాక్టరీలో 1.60 లక్షల మెట్రిక్ టన్నులు క్రష్ చేశారు. చిత్తూరులో రికవరీ 10 శాతం ఉంది. వెంకటేశ్వరాలో 9.90 శాతం ఉంది. నేను తిరిగి రెవ్యూ చేస్తాను. ఏప్రిల్ 20 తేదీలోగా మొత్తం కేన్ క్రష్ చేసే విధంగా చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎ. బాబూరావు (వుయ్యూరు):- రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రయివేట్ యాజమాన్యాల వారు ఇస్తున్నారా? ప్రయివేట్ యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ మద్దతు ధరను కోర్టులో ఛాలెంజ్ చేసినట్లు తెలిసింది. దానికి ప్రభుత్వం ఏం చేస్తోంది?

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రయివేటు వారు కూడా ఇంప్లిమెంట్ చేస్తున్నారు. కె.సి.పి. వారు కోర్టుకు వెళ్ళారు. కోర్టులో కంటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ కె. హరీశ్వర రెడ్డి (పరిగి):- అధ్యక్షా, మంత్రిగారికి అగ్రికల్చర్ సబ్జెక్ట్ మీద అవగాహన ఉంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ అనుబంధ సంస్థలు - జహీరాబాద్, మెదక్‌లలో 50 శాతం కన్‌సంప్షన్‌లో రైతులకు ఇబ్బంది ఉంది. అధికారులు తప్పు సమాచారం ఇస్తున్నారు. 2500 మె.టన్నులు ఉంటే 1000, 1200 మె. టన్నులు మాత్రమే క్రష్ అవుతుంది. ఇంకా రెండు నెలలే ఉంది. చెరకు ఎక్కువగా ఉంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ అనుబంధ సంస్థలు నడవడం లేదు. మంత్రిగారు క్లారిఫై చెయ్యాలి. మొత్తం షుగర్ కేన్‌ను క్రష్ చేసే విధంగా ఆదుకోవాలని కోరుతున్నాను.

9.40 ఉ. శ్రీ కె. విద్యాధర రావు:- హరీశ్వర రెడ్డిగారి ఇబ్బంది నాకు తెలుసు. నేను ఒకటే మనవి చేస్తున్నాను. రైతులకు ఏవిధమయిన ఇబ్బంది రాకుండా చూచే బాధ్యత ప్రభుత్వానిది. అండర్‌టేకింగ్స్‌లో గానీ, కోపరేటివ్ రంగంలో గానీ షుగర్ ఫ్యాక్టరీలను ప్రైవేటు వారికి ధారాదత్తం చేయడం జరగదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ టి.భద్రయ్య (పాలకొండ):- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలసలో కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, పాలకొండలో ప్రైవేటు షుగర్ ఫ్యాక్టరీ వున్నాయి. ఈ రెండు ఫ్యాక్టరీలలోనూ రైతులకు మద్దతు ధర ఇచ్చే దాంట్లో తేడా వున్న మాట వాస్తవమా? అది మీదృష్టికి వచ్చిందా? రెండవది గత సంవత్సరం ఆముదాల వలస షుగర్ ఫ్యాక్టరీలో తయారయిన షుగర్ అంతా ఆ ఫ్యాక్టరీలోనే వుండి సంవత్సరం వరకు మార్కెట్‌కు చేరని మాట వాస్తవమా? ఆముదాల వలస షుగర్ ఫ్యాక్టరీలో చెరకు ఇచ్చిన రైతులకు ఇంతవరకు పేమెంట్ జరగని మాట వాస్తవమా?

శ్రీ కె.విద్యాధరరావు:- భద్రయ్యగారు ఫ్యాక్ట్స్ అర్థం చేసుకోవాలి. ఆముదాల వలస ఫ్యాక్టరీకి అప్ టు డేట్‌గా పేమెంట్ చేశాము. గత సంవత్సరం మాదిరిగా కాకుండా ఈ సంవత్సరం రొటేషన్ ప్రకారం ప్రతి 15 రోజులకు ఒకసారి పేమెంట్ చేయడం జరుగుతోంది. మద్దతుధరలో వ్యత్యాసం ఉందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని షుగర్ ఫ్యాక్టరీలలోనూ ఒకే మద్దతుధర ఇవ్వడం జరుగుతోందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- రైతుల ఇబ్బందులను పరిష్కారం చేస్తామని అంటున్నారు. మన గవర్నమెంట్ పే చేయవలసిన పర్చేజ్ ట్యాక్స్ ఎంత పే చేశారు? ఇంకా ఎంత బకాయి వున్నారు. దీనిని రైతాంగానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రోడ్లు వేయడానికి ప్రయత్నం చేస్తారా? ఈ బకాయి ఎప్పటిలోగా తీరుస్తారు? స్ట్రయిట్‌గా సమాధానం చెప్పండి.

Sri K.Vidyadhar Rao:- As that is different subject, let him put a separate question.

మిస్టర్ స్పీకర్:- వేరే క్వశ్చన్ వేయండి.

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి (మెట్‌పల్లి):- నిజాంషుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి నా నియోజకవర్గం మెట్‌పల్లిలోని ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ చెరకు విస్తీర్ణాన్ని అభివృద్ధి చేయడానికి ఏ చర్యలు తీసుకొంటారా? అక్కడ చెరకు పండించే రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదు. అక్కడ 12 మాసాలు నీటి పారుదల లేనందున బావుల ద్వారా చెరకు సేద్యం చేసుకొంటున్న రైతులకు కరెంటు సరఫరా సరిగా లేనందున ఇబ్బంది పడుతున్నారు. షుగర్ ఫ్యాక్టరీలో కూడా చాలా పాత మిషన్లు ఉన్నందున అవి సరిగా పని చేయడంలేదు. చెరకు మద్దతు ధరగా ఒక టన్నుకు రు.1000 ఇచ్చే ప్రతిపాదన ఏదయినా వుందా? ఉంటే ప్రకటించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం ఏదయినా నిర్ణయం తీసుకొంటే దానిని పక్క రాష్ట్రాలతో పోలుస్తాము. పక్క రాష్ట్రాలలో ఈ విధంగా వుంది మనం బెటర్‌గా వున్నామని మాటి మాటికి చెబుతున్నాము. మన పక్కరాష్ట్రం మహారాష్ట్ర,

తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలతో పోల్చినపుడు ఇక్కడ ఇచ్చేధర చాలా తక్కువగా వుంది. దీనిని తమిళనాడు రాష్ట్రం ధరతో సమానంగా చేసే నిర్ణయం ఏదయినా వుందా? రైతులు అమ్మిన చెరకుకు కేవలం 50 శాతం మాత్రమే పేమెంట్ చేస్తున్నారు. మిగిలిన 50 శాతం కోపరేటివ్ షుగర్ ఇండస్ట్రీలు వాడుకొని తిరిగి సమయం ప్రకారం రైతులకు ఆ డబ్బు ఇవ్వడంలేదు. ఆ బ్యాలెన్స్ డబ్బు త్వరగా ఇప్పించే ప్రతిపాదన ఉందా? వివరిగా ఈ రోజు మొన్న పత్రికలలో కూడా చెప్పారు. నిజామాబాద్ కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో రైతులకు చెరకు క్రషింగ్ పర్మిషన్ ఇవ్వడానికి అధికారులు విపరీతంగా లంచాలు తీసుకొని పరిమిట్లు ఇవ్వడం జరుగుతోందని తెలిసింది. దీనిని అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు. పర్చేజ్ ట్యాక్స్ విషయం మంత్రిగారు చెప్పలేదు. మీరు చాలా ఎక్కువ కలక్టు చేస్తున్నారు. దీనితో ఆయకట్టు రోడ్ డెవలప్‌మెంటు ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీ ఎస్.వి.చిన అప్పల నాయుడు (బొబ్బిలి):- నిజాం షుగర్ ఫ్యాక్టరీ లచ్చయ్య పేటలో ప్రభుత్వం నిర్ణయించిన ధర కాకుండా తక్కువ ఇస్తున్నారు. దానిపై ప్రభుత్వం ఏదయినా చర్య తీసుకొంటుందా ఎస్‌ఎపి కూడా ఇంతవరకు పే చేయలేదు. ప్రభుత్వం దీనిపై ఎటువంటి చర్యలు తీసుకొంటుంది.

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల):- ప్రక్కన ఉన్న తమిళనాడు రాష్ట్రంలో మనకంటే చాలా భారీస్థాయిలో పవర్ తయారుచేస్తున్నారు. అటువంటి ప్రతిపాదన ఏదయినా మన రాష్ట్రానికి కూడా ఉందా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మూడు సంవత్సరాల ఫిగర్స్ ఇచ్చారు. చెరకు ఉత్పత్తి విషయంలో 1996-97లో 77. 77 లక్షల మెట్రిక్ టన్నులు, 1997-98లో 7.82, 98-99లో 7.55 లక్షల మెట్రిక్ టన్నులు అని చెబుతున్నారు. అయితే హిందూపూర్, మెట్‌పల్లి, మిర్యాలగూడ షుగర్ ఫ్యాక్టరీలు ప్రైవేటు వారికి అమ్మిన మాట వాస్తవమా? కొన్ని కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను మూసివేస్తున్నామని అంటున్నారు.

Mr. Speaker:- This is with regard to fixation of remunera-ration. I am sorry. I have been following the proceedings.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- జవాబు చెప్పలేకపోతే చెప్పనని చెప్పమనండి సార్. కూర్చుంటాము.

Mr. Speaker:- This is Question Hour. This is not with regard to co-operative sugar factories.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- రైతులకు గిట్టుబాటు ధర కొరకని పరిస్థితి ఉంది. ప్రైవేటువారు తక్కువ ధర ఇస్తారు.

Mr.Speaker:- Being a senior member you should understand.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– మీకు అన్నీ అర్థం అవుతాయి. అందుకే మైక్ బంద్ చేస్తారు. అర్థం కాకపోతే ఎట్లా బంద్ చేస్తారు? అడగని దానికి ఎన్నో జవాబులు చెబుతున్నారు. అడిగినదానికి ఇవ్వకపోతే ఎట్లా సార్? మెట్‌పల్లి గురించి జ్యోతక్క అడిగారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ మెట్‌పల్లి, హిందూపూర్, మిర్యాలగూడ అమ్మి వేస్తున్నారా? కడప షుగర్ ఫ్యాక్టరీ మూసివేశారు. మిగతా షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించి రైతులు చెరకు ఉత్పత్తిని పెంచారు. కోపరేటివ్ రంగంలో అయితే గిట్టుబాటు ధర బాగుంటుంది. ప్రైవేటువారు గిట్టుబాటు ధర ఇవ్వరు. ఇవి ఎన్ని అమ్మారు? అమ్మడానికి ప్రయత్నం చేశారా? తెలియజేయండి.

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు:– అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో 5 షుగర్ ఫ్యాక్టరీలు వున్నాయి. అందులో 2 కోపరేటివ్ కాగా 3 ప్రైవేటువి. ఈ 5 కు కలిపి క్రషింగ్ కెపాసిటీ 13.14 లక్షల మెట్రిక్ టన్నులుగా ఇచ్చారు. ఎస్.వి.షుగర్స్‌లో 1.6, చిత్తూరు షుగర్స్‌లో 2.2 మెట్రిక్ టన్నులు అని చెబుతున్నారు. మొత్తం 5 షుగర్ ఫ్యాక్టరీలకు కలిపి 25 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు ఆ జిల్లాలో ఉత్పత్తి అవుతున్నది. దానికి ఇంకా కట్టింగ్ ఆర్డర్ ఇవ్వనందున రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. డి.డి.ఆర్.సిలో కూడా ఈ చర్చ వచ్చింది. కమీషనరేట్ ఆఫ్ షుగర్‌కేన్, కడప, కర్నూలు, నంద్యాలలో ఉంది. దీనిని ఇతర ఫ్యాక్టరీలకు తరలించడానికి ఫ్రీ ట్రాన్స్‌పోర్టు ఇచ్చి రైతులను ఆదుకోవాలని రిజల్యూషన్ పాస్ చేసి ప్రభుత్వానికి పంపడం జరిగింది. దీనిపై మంత్రిగారు ఏమి సమాధానం చెబుతారు?

శ్రీ కె.విద్యాధరరావు:– నిజామాబాద్ కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీపై చర్యలు తీసుకోలేదని అన్నారు. నేను స్వయంగా అక్కడకు వెళ్ళి ఆ ఎం.డి అవకతవకలు చేశారని సస్పెండ్ చేయడం జరిగింది. అది ఈరోజు రెక్టిఫై కాబడి సక్రమంగా పనిచేస్తున్నది. అక్కడ రోజుకు 1250 టన్నులు రోజూ క్రషింగ్ చేస్తున్న విషయం వారికి తెలుసు. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి ఎస్ఎపి పే చేయాలని చినఅప్పలనాయుడుగారు అడిగారు. ఈరోజు నిజాం షుగర్ ఫ్యాక్టరీకి పే చేయని మాట వాస్తవం. అచ్చయ్యపేటలో టన్నుకు రు.545.60 పైసలు పే చేస్తున్నారు. మిగిలినది క్రషింగ్ పూర్తయిన నెలరోజులలో ఎకౌంట్స్ సెటిల్ చేసి పూర్తి పేమెంట్ చేసేవిధంగా చర్యలు తీసుకొంటాము. మొట్టమొదటగా నిజాం షుగర్ ఫ్యాక్టరీలో 15 రోజులకొకసారి పేమెంట్ చేయడం జరుగుతోంది. జనార్ధన్‌రెడ్డిగారు మెట్‌పల్లిలో మూసివేశారా అమ్మివేశారా అని అడిగారు. మెట్‌పల్లి రోజువారీగా నడుస్తుందో లేదో మా గౌరవ సభ్యురాలు జ్యోతక్కగారికి తెలుసు. రోజుకు 2వేల టన్నులు క్రష్ చేస్తున్నది. అక్కడే కేన్ లేకపోయినా, వున్నా కూడా ఇతర ఫ్యాక్టరీల నుండి కొనుగోలు చేసి ట్రాన్స్‌పోర్ట్ చేసి నడపడం జరుగుతోంది. హిందూపూర్‌కు సంబంధించి ఆనాటి మీటింగ్‌కు జనార్ధన్‌రెడ్డిగారి తరఫున జీవన్‌రెడ్డిగారు వచ్చారు. వీరు హిందూపూర్, మిర్యాల గూడ ఫ్యాక్టరీలు రెండు మూసివేసినా ఆనుకుడు మీరు కూడా అంగీకరిస్తేనే మూసివేయడం జరిగింది.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- హరికృష్ణ చెప్పారు. మీరు ఈ విషయంలో ముడుపులు తీసుకొన్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- జనార్ధన్‌రెడ్డి గారికి అలవాటు ప్రతి ప్రశ్నకు ఏదో ఒక గ్గందరగోళం సృష్టించకపోతే ఆయనకు స్థిమితం ఉండదు. ఎంత షుగర్ ఉత్పత్తి అవుతున్నదో దానికి సన్నైన ధర ఇవ్వడం జరుగుతోంది. ఇవ పర్చేజ్ ట్యాక్స్ విషయం అడిగారు. That is a different matter.

Mr. Speaker:- Please let us save the time. It have been here in this House for the last so many years.

## తిరుపతిలోని పాత మార్కెటు

143-

*7585- సర్వశ్రీ చింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు), ఆర్ చంద్రశేఖరరెడ్డి (వనపర్తి), శీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), ఎన్. అంజనేయులు (ఎల్లారెడ్డి), బి.విజయరామారావు, రెడ్డి సత్యనారాయణ, శ్రీమతి వై.సీతాదేవి (ముదినేపల్లి):- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తిరుపతి పట్టణంలో మహాత్మాగాంధీ రోడ్డులో 1961లో నిర్మించిన పాత మార్కెటు ఇప్పుడు నిరుపయోగంగావున్నాదా;

(ఆ) ఆ మార్కెటు నిర్మాణంలో ఉపయోగించిన టేకు,కలప మున్నగు వాటిని టెండర్ల ద్వారా విక్రయించలేదా;

(ఇ) కొన్ని మరమ్మత్తులతో మార్కెటు భవనాన్ని లాభకరంగా ఉపయోగించుటకు ఏదైనా ప్రతిపాదనకోసం ప్రయత్నించగలరా?

మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి (శ్రీ బి.సత్యనారాయణ మూర్తి):- (అ) లేదండి. దానిని పడగొట్టడం జరిగింది.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ వెంకటరామచంద్రారెడ్డి:– అధ్యక్షా, తిరుపతి గాంధీ రోడ్‌లో వున్న మార్కెట్ భవనం 1960 సంవత్సరంలో నిర్మిస్తే, ఏదన్నా భవనం కట్టినపుడు దానిని 50, 60, 70 సంవత్సరాలు ఉంచుతారు. 1961 లో నిర్మించిన ఈ భవనాన్ని వెంటనే పడగొట్టవలసిన అవసరం ఏమిటి? పాత మార్కెట్ స్థలం 2 సంవత్సరాలుగా ఖాళీగా వుంది. ఇది చాలా విలువయిన భూమి. దీనిని దేనికి ఉపయోగించుకుంటున్నారు. అక్కడ ఏదయినా ప్రభుత్వ కార్యాలయం కడుతున్నారా లేక ఇతరులకు ఇస్తున్నారా? కొత్త మార్కెటింగ్ కాంప్లెక్స్‌లో 158 షాపులు కడితే అవి ఖాళీగా వున్నమాట వాస్తవమా? దీనిని శాశ్వతంగా దేనికయినా ఉపయోగిస్తున్నారా?

శ్రీ టి. సత్యనారాయణమూర్తి:– తిరుపతి మునిసిపాలిటీ అభివృద్ధి కోసం ఐ.డి.ఎస్.ఎం.టి. అభివృద్ధి చేయాలనే దృక్పథంతో ప్రాజెక్ట్స్ వచ్చాయి. దీనిని బేస్ చేసుకొని 16–2–93న పాత మార్కెట్‌ను డిమాలిష్ చేసి నూతన భవనం కట్టాలని నిర్ణయం తీసుకొన్నాము. దీనికి ఐడిఎస్ఎంటి గ్రాంట్ ద్వారా 9 షాపులు, 2 హాల్స్ కట్టాలనే ఆలోచన వుంది. ఆ భవన నిర్మాణం అంచనా రు.53.14 లక్షలని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ శీలంశెట్టి వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఈ గాంధీ పార్కు రోడ్‌లోవున్న భవనం ఎప్పుడు పడగొట్టారు. 95 వరకు భవనం ఉంది. దాని తరువాత పడగొట్టామని అంటున్నారు. దీనికి ఉపయోగించిన కలప టేకు కలపేనా? మీ ప్రశ్నలో ఈ టేకు కలపను టెండర్ల ద్వారా విక్రయించారా అంటే లేదని అన్నారు. దీని విలువ ఎంత? ఎవరికి అమ్మారు? ఎంత ఆదాయం వచ్చింది?

శ్రీ టి.సత్యనారాయణమూర్తి:– దీనిని 17–2–93న డిస్‌మాంటిల్ చేయాలని నిర్ణయం తీసుకొన్నాము. బిల్డింగు డిమాలిష్ చేయాలని నిర్ణయించిన తరువాత కొంతమంది కోర్టుకు వెళ్ళి స్టే ఆర్డరు తేవడం వలన 17–7–95న స్టే వెకేట్ అయిన తరువాత పబ్లిక్ ఆక్షన్ ద్వారా టేకు కలప అమ్మారు. మొత్తం అక్కడ వున్న కలప 293.81 సి.ఎఫ్.టి. ఇందులో మార్కెట్ నిర్మాణానికి ఉపయోగించింది 134.84. బహిరంగ వేలం ద్వారా 39.55 సి.ఎఫ్.టి అమ్మగా మిగిలిన 69.55 సి.ఎఫ్.టి. మునిసిపల్ కార్పొరేషన్ ఆధీనంలో వుంది.

## ఆధునిక గ్రంథాలయాలను నెలకొల్పుట

144–

*8023–శ్రీ జె.రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం), శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి:– పాఠశాల విద్య, గ్రంథాలయాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ఎన్ని గ్రంథాలయాలున్నాయి;

(ఆ) రాష్ట్రంలో 3 ఆధునిక గ్రంథాలయాలను నెలకొల్పడంతోపాటుగా, గ్రంథాలయాధికారులకు కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఏ ప్రాంతాలలో వాటిని నెలకొల్పవలసియున్నది; అది ఎప్పుడు రూపు దాలుస్తుంది?

పాఠశాల విద్యాశాఖమంత్రి (శ్రీ డి.వెంకటరమణ):- (అ) రాష్ట్రంలో గ్రంథాలయాల సంఖ్య ఈ క్రింది విధంగా వుంది.

| | | |
|---|---|---|
| (i) | ప్రభుత్వ గ్రంథాలయాలు | 8 |
| (ii) | జిల్లా గ్రంథాలయాల సంస్థల క్రింద వున్న గ్రంథాలయాలు | 2,506 |
| (iii) | ఇతర మేనేజిమెంట్ల క్రింద వున్న గ్రంథాలయాలు | 1,955 |
| | మొత్తం | 4,469 |

(ఆ) కాదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె.రాంభూపాల్‌రెడ్డి:- మీద్వారా మంత్రివర్యులను అడిగేది లైబ్రరీలను మోడరన్నైజేషన్ చేసే ప్రయత్నం ఉందా? కంప్యూటర్స్ ఉపయోగించి పుస్తకాలు ఆర్డర్‌లో పెట్టడానికి ప్రయత్నం చేస్తారా? బుక్స్ తీసుకోడానికి వచ్చేవారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఒక పద్ధతిలో పుస్తకాలు అందచేయడానికి ప్రయత్నం చేస్తారా? హైదరాబాద్ నగరంలో వున్న సెంట్రల్ లైబ్రరీలో వున్న పుస్తకాలు మాయం అయి తిరిగి అవి ఫుట్‌పాత్‌ల మీద అమ్మకానికి దర్శనం ఇవ్వడం జరుగుతోంది. ఈ విధంగా చేసినవారిపై చర్య తీసుకొంటారా? ఈ మధ్య అమెరికన్ లైబ్రరీ మూతపడింది. దానిని తెరిచే ప్రయత్నం చేస్తారా?

శ్రీ దేవినేని వెంకటరమణ:- అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన మోడరన్నైజేషన్, కంప్యూటరైజేషన్ చేయాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది. మొట్టమొదట హైదరాబాద్ నగరంలోని గ్రంథాలయానికి ఇంటర్నెట్ సౌకర్యం కలిగించడానికి రు. 106 లక్షలు కేటాయించి ఆ సౌకర్యం కలిగించాము. ప్రాచీన గ్రంథాలు భద్రపరిచే విషయంలోనూ, పుస్తకాలు ఒక ఆర్డర్‌లో వుంచడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. గతంలో బుక్స్ మిస్ అయిన విషయం గౌరవసభ్యులు సభదృష్టికి తెచ్చారు. దానిపై

10.50 ఉ. కేసులు ఫైల్ చేసి విచారణ వేయడం జరుగుతోంది. వాటిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అయితే అది ఒక్క చోట మాత్రమే జరిగింది. అట్లాగే కంప్యూటర్స్‌ను కూడా అతి త్వరలో ఏర్పాటు చేయడానికి ఒక ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం అని గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి:- ఒక్క హైదరాబాద్ సిటీలోనే కాదు, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని లైబ్రరీల్లోనూ బుక్స్ మాయమవుతున్నాయి. విలువైన పుస్తకాలు మాయమవుతున్నాయి. అట్లాగే గ్రంథాలయ సిబ్బంది పుస్తకాలను బయట అమ్మేస్తున్న విషయం మీ దృష్టికి వచ్చిందా? ఆ విధంగా చేసిన వారిపై ఏమి యాక్షన్ తీసుకున్నారు? తీసుకొంటే చెప్పండి. అట్లాగే ఇప్పుడు కొన్ని గ్రంథాలయాల్ని మూసివేశారు. వాటిని తిరిగి తెరిపిస్తారా?

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి:- అధ్యక్షా, లైబ్రరీల్లో సాహిత్యానికి సంబంధించి నటువంటి పుస్తకాలు ఉండటం లేదు. ఎందుకని? అధ్యక్షా, ఇంకొక విషయం, లైబ్రరీలకు వెళ్ళితే అన్నీ బూజుపట్టి, దుమ్ము పట్టిన పుస్తకాలే ఉంటున్నాయి. పాత పుస్తకాలను మార్చి, కొత్త పుస్తకాలను ఎప్పుడు లైబ్రరీల్లో పొందుపరుస్తారు? సంవత్సరానికి ఒకసారా, రెండు సంవత్సరాలకు ఒకసారా, మూడు సంవత్సరాలకు ఒకసారా? కొత్త పుస్తకాలు పొందుపరచడానికి బడ్జెట్‌లో ఎంత కేటాయిస్తారు? మారుమూల ప్రాంతాల్లో గ్రంథాలయాల్ని నెలకొల్పవలసిన అవసరం ఉంది. ఎందుకంటే మారుమూల ప్రాంతాలకు న్యూస్ పేపర్స్ కూడా వెళ్ళవు. కాబట్టి కనీసం ప్రతి మండల కేంద్రంలో లైబ్రరీలు స్థాపించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

అధ్యక్షా, నా నియోజకవర్గం మేడ్చల్ చాలా వెనకబడిన నియోజకవర్గం. ఆ నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, మల్కాపూర్, మేడిపల్లి మండల కేంద్రాల్లో లైబ్రరీలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా? ఉంటే ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- స్పీకర్ సార్, తమరి ద్వారా గౌ. మంత్రిగారిని కోరుతున్నాను. హైదరాబాద్‌లో చాలా పేరు ప్రతిష్ఠలు కల్గిన రెండు లైబ్రరీలు ఉన్నాయి. ఒకటి చిక్కడపల్లిలోనూ, రెండవది అఫ్జల్‌గంజ్ ఏరియాలోని స్టేట్ సెంట్రల్ లైబ్రరీ. అయితే వీటిలోని బుక్స్ బూజు పట్టి ఉంటున్నాయి. వివిధ ప్రాంతాల్లో లైబ్రరీలను, ఏర్పాటు చేసేందుకు గాను మీకు రిప్రజెంటేషన్స్ ఏమైనా వచ్చాయా? అయితే ఎన్ని వచ్చాయి? నా నియోజకవర్గంలోని హుమాయున్‌నగర్‌లో లైబ్రరీ ఏర్పాటు చేయమంటూ గత ఆరు సంవత్సరాల నుంచి 10, 15 రిప్రజెంటేషన్స్ మంత్రిగారికి, సంబంధిత అధికారులకు ఇవ్వడం జరిగింది. ఎం.ఎల్.ఏలు, ఎం.పి.ల ఫండ్స్ నుండి లైబ్రరీల ఏర్పాటు కొరకు కేటాయించ వచ్చునని స్పెసిఫిక్‌గా ఉంది. కాబట్టి ఎం.ఎల్.ఏ.లు సూచించిన ఏరియాల్లో గ్రంథాలయాల్ని పెట్టాలనే ఆలోచన ఉందా? రెండవది, గ్రంథాలయాలకు కావలసిన ఫెసిలిటీస్-బుక్స్, కంప్యూటర్స్ పెట్టినట్లయితే ఆర్థికంగా

వెనుకబడిన కుటుంబాల వారికి అసరాగా ఉంటాయి. కాబట్టి మేము నియోజకవర్గాల వారీగా ప్రతిపాదనలు పంపించినట్లయితే మీరు వెంటనే లైబ్రరీలు పెట్టే ప్రయత్నం చేస్తారా? మూడవది, మొబైల్ లైబ్రరీలు జంటనగరాల్లో ఎన్ని తిరుగుతున్నాయి? తిరగక పోతే అందుకు చర్యలు ఏమైనా తీసుకొంటున్నారా?

శ్రీ ఎం.కోదండరెడ్డి (ముషీరాబాద్):- నేను స్పెసిఫిక్‌గా రెండు క్వశ్చన్స్ అడుగుతున్నాను. అనేక కాలనీల్లో యువకులు శాఖ గ్రంథాలయాలు కావాలని పిటీషన్స్ పెట్టుకున్నారు వాళ్ళకేమో బిల్డింగ్స్ లేవు. నేను మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను హైదరాబాద్‌లో ఆయా నియోజకవర్గాల్లో కానస్టిట్యూయన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ క్రింద కట్టిన కమ్యూనిటీహాల్స్, రీడింగ్ రూమ్స్ నిరుపయోగంగా ఉన్నాయి. కాబట్టి మున్సిపల్ కార్పొరేషన్‌తో సంబంధం పెట్టుకొని, సంబంధిత మంత్రితో మాట్లాడి శాఖ గ్రంథాలయాల డిమాండ్ ఉన్న దగ్గర నిరుపయోగంగా ఉన్న బోర్డింగ్స్‌ను ఉపయోగించుకొని, శాఖ గ్రంథాలయాలను తెరవడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా?

శ్రీ ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, మండల కేంద్రాల్లోని లైబ్రెరీల్లో, ఇన్‌ఫర్మేషన్ డిపార్టుమెంట్, లైబ్రెరీలు కలిసి ప్రభుత్వం ద్వారా చేపట్టబడుతున్న కార్యక్రమాలకు సంబంధించి, ప్రభుత్వం ప్రింట్ చేసే లిటరేచర్‌ను అందుబాటులో ఉంచుతారా? ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 'తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రాలు'. అనే పేరుతో మండల కేంద్రాల్లో స్టార్ట్ చేయబడ్డాయి. వాటిని విధిగా యుటిలైజ్ చేసుకోవడానికి వాటిని లైబ్రెరీస్‌తో అనుసంధానం చేసే దానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

Sri Asaduddin Owaisi:- Speaker Sir, I would like to ask the Hon'ble Minister what steps the Government would take to upgrade the City Central Library at Afzalgunj. Secondly, there are precious manuscripts text books available there which are systematically being destroyed in the Central Library. Thirdly, Urdu text books are systematically removed there. I would like to know what steps are taken to upgrade the library and to see that all the text books are safe-guarded.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):- అధ్యక్షా, తమరికి కూడా తెలుసు. రాజమండ్రిలోని గౌతమీ ప్రాంతీయ గ్రంథాలయం 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. దాంట్లో విలువైన గ్రంథాలు, దాదాపు 500 తాళపత్ర గ్రంథాలు, మెకంజీ మ్యాన్‌స్క్రిప్ట్స్ ఉన్నాయి. 1979లో రాష్ట్ర ప్రభుత్వం ఈ లైబ్రరీని స్వాధీనం

చేసుకున్నప్పటి నుండి ఈ రోజు వరకు నిర్మాణం కానందువల్ల దాదాపు 70 వేల విలువైన పుస్తకాలన్నీ పాడైపోవడం, మ్యాన్‌స్క్రిప్ట్స్ అన్నీ శిథిలావస్థలో ఉన్న విషయం మంత్రి గారి దృష్టికి వచ్చిందా? అంతేకాకుండా, ఇ.ఓ.నెం.5703/ప్లానింగ్/ఎవిజిఎస్ 96 తేది 4-10-1990 ద్వారా భవనాల నిర్మాణం కోసం 5 లక్షల 25 వేల రూ.లు మంజూరు చేసిన విషయం యథార్థమేనా? అయితే ఇంతవరకు రిలీజ్ కాకపోవడానికి కారణం ఏమిటి? అదే విధంగా ఈ లైబ్రరీకి అనుబంధంగా ఒక మొబైల్ లైబ్రరీ ఉంది. ఆ వాహనం పాడైపోయిన మాట వాస్తవమేనా? దాని క్రింద పని చేసే సిబ్బందికి పని లేనందున, ఆ సిబ్బందిని, రాజమండ్రిలో సిబ్బంది కొరత ఉన్నందున, రాజమండ్రికి పంపే ఏర్పాటు చేస్తారా? మూడవది, జి.ఒ.ఎం.ఎస్.నెంబర్ 104, తేది, 24-1-98 ద్వారా రెండున్నర లక్షలకు అనుమతి ఇచ్చారు. ఈ రోజు వరకు భవన నిర్మాణం కాలేదు. దయచేసి 100 సంవత్సరాల చరిత్ర కలిగి, 100 సంవత్సరాల ఉత్సవాన్ని జరుపుకుంటున్న ఆ గ్రంథాలయానికి ఏ విధంగా మీరు సహాయం అందిస్తారో తెలియ చేయవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, జిల్లా గ్రంథాలయ సంస్థ క్రింద 2506 గ్రంథాలయాలు ఇతర మేనేజ్‌మెంట్స్ క్రింద 1055 గ్రంథాలయాలు ఉన్నట్లుగా లెక్కలు చూపించారు. ఈ గ్రంథాలయాలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సహాయం ఏమిటి? గ్రామ పంచాయితీలు గ్రంథాలయసెస్ క్రింద రుసుం వసూలు చేస్తున్నారు. ఈనాడు గ్రంథాలయాలు చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్న తరుణంలో ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసే దానికి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకొంటుందా?

శ్రీ కె.సుబ్బరాజు:- అధ్యక్షా, రాష్ట్రంలోని గ్రంథాలయాల్లో వార్తాపత్రికలు కొనుగోలుపై నిషేధం ఉన్న మాట వాస్తవమేనా? దినపత్రికల సంఖ్యను కుదిస్తున్న మాట కూడా వాస్తవమేనా? పేద వాళ్ళు కొనుక్కోలేని రిఫరెన్స్ బుక్స్‌ను ప్రధాన నగరాల్లోని లైబ్రరీలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకొంటారా? అలాగే సెస్సుకు సంబంధించినంత
10.10 ఉ. వరకూ బకాయిలున్నాయని చెబుతున్నారు. ఈ డబ్బు చెల్లిస్తున్న పద్ధతుల్లో అక్కడ గ్రంథాలయాలు లేవు. అందువల్ల సెస్సులో 50 శాతం స్థానిక సంస్థలు గ్రంథాలయాలు ఏర్పాటు చేసుకోడానికి ఒప్పుకుంటే, మిగిలిన 50 శాతం ప్రభుత్వం తీసుకునే పద్ధతిలో రాజీ మార్గంలో గ్రంథాలయాలను అభివృద్ధి చేసే అవకాశం వుందా అని తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎన్.నరసింహారెడ్డి:- అధ్యక్షా, జిల్లా కేంద్రాలలో స్త్రీలు, పిల్లల గ్రంథాలయాల కోసం ఏమైనా చర్యలు ప్రభుత్వం వారు తీసుకుంటారా? అదే విధంగా శాస్త్రభవనాల కోసం చర్యలు తీసుకుంటారా? మండల కేంద్రాలలో దినపత్రికలకు డబ్బు లేక తెప్పించుకోలేని పరిస్థితివుంది. అందువల్ల ఆ గ్రంథాలయాలు తలుపులు వేసి తాళాలు వేసి నిరుపయోగంగా వున్నాయి. వాటిని పునరుద్ధరించడానికి అవసరమైన నిధులు యిస్తారా? అలాగే ఉద్యోగులకు జీతభత్యాలు లేక పస్తులుంటున్నారు. జీతాల కోసం కావలసిన గ్రాంట్సు సకాలంలో విడుదల చేస్తారా?

శ్రీ ఎన్.స్వామిదాస్ (తిరువూరు):- అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని అడిగేది, చాలా గ్రంథాలయాలలో లైబ్రేరియన్లు లేరు. చాలా పోస్టులు ఖాళీగా వున్నాయి. మరి ఆ పోస్టులను ఎప్పుడు భర్తీ చేస్తారు? వెంటనే వాటిని భర్తీ చేసే ఆలోచన వుందా? ఎన్ని ఖాళీలు వున్నాయి? కృష్ణా జిల్లాలో ఎన్ని లైబ్రేరియన్ పోస్టులు ఖాళీగా వున్నాయి?

శ్రీ ఆర్.గాంధీ (వేపంజేరి):- అధ్యక్షా, గ్రంథాలయాలు 4,469 ఉన్నాయన్నారు. ప్రతి జిల్లాలో ఎన్ని మండల కేంద్రాలలో లైబ్రేరిస్ వున్నాయి? ఎన్ని మండల కేంద్రాలలో లేవు. లేని మండల కేంద్రాలలో లైబ్రరీస్ పెట్టే ప్రతిపాదన ఏదైనా వుందా? చాలా లైబ్రరీలు రెంటెడ్ బిల్డింగ్సులో వున్నాయి. పెరమనెంటు బిల్డింగ్సు కట్టించే చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా? చిత్తూరు జిల్లా తమిళనాడు బోర్డరులో మండల కేంద్రంలో లైబ్రరీ వుంది. అక్కడ తమిళ మీడియంలో చదువుకున్న చాలా మంది విద్యార్థులు ఉన్నారు. వారికి తమిళ దిన పత్రికలు అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె.బాబాజీరావు (గోపాలపురం):- అధ్యక్షా, నా నియోజకవర్గంలో 5 - 6 లైబ్రరీలు శిథిలావస్థలో వున్నాయి. వాటికి భవననిర్మాణం నిమిత్తం నిధులు యిస్తారా? ఎస్.సి.హాస్టల్సులో ఎక్కువ మంది విద్యార్థులున్నచోట లైబ్రరీలు ఏర్పాటు చేస్తే వారికి అనుకూలంగా వుంటుంది. నాకీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ డి.వెంకటరమణ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రామభూపాల్‌రెడ్డి గారు, జ్యోతి దేవి గారు ప్రాచీన గ్రంథాలు బూజుపడుతున్నాయన్నారు. అది వాస్తవం కాదు. ప్రాచీన గ్రంథాలను తిరిగి క్రొత్త గ్రంథాలుగా చేసే వీలుందా అని అడిగేరు. ప్రాచీన గ్రంథాలను మానుస్క్రిప్టు భద్రపరచినట్లు, ఆ రకంగా భద్రపరచడం జరుగుతుంది. పురాతన గ్రంథాలు పాతవిగా కనబడే పరిస్థితి వుంటుంది. వాస్తవాన్ని అర్థం చేసుకోవాలి. అన్ని గ్రంథాలయాలలోనూ మన రాష్ట్రంలో ప్రింటయ్యే దినపత్రికలు ప్రతిరోజు కొనుగోలు చేయడం జరుగుతోంది. అలాగే నాగేందర్ గారడిగారు, సిటీ గ్రంథాలయాల్లో ఇంటర్నెట్ సౌకర్యం గురించి. స్వాతంత్ర్యం రాకముందున్న గ్రంథాలయ ఉద్యమ స్ఫూర్తిని తెచ్చే విధంగా సెంట్రల్ లైబ్రరీలో ఇంటర్‌నెట్ సౌకర్యాలు కల్పించే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద సిద్ధంగా వుంది. ఫెసిలిటీస్ గురించి ఏమి చేస్తున్నారని అడిగేరు, ఉన్న ఫెసిలిటీస్ మెరుగు పరచి ఉత్తమంగా తీర్చిదిద్ది గ్రంథాలయాలను ఆధునీకీకరించే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద వుంది. అతి త్వరలో ఈ చర్యలు చేపడుతున్నాం. అప్లికేషన్సు గురించి అడిగేరు. కొత్త గ్రంథాలయాల గురించి చాలా అప్లికేషన్సు పెండింగులో వున్నాయి. కొత్త గ్రంథాలయాలకు అప్లయి చేసుకునే పరిస్థితి వుంది. కోదండరెడ్డిగారు అడిగేరు బ్రాంచి గ్రంథాలయాలు కొత్తవి పెట్టుకునే ప్రతిపాదన గురించి. నేను మనవి చేసేది, జన్మభూమి కార్యక్రమంలో తీసుకున్నట్లయితే ముఖ్యమంత్రిగారి అనుమతి తీసుకున్నాం. జన్మభూమి క్రింద ముందుకు వస్తే తప్పనిసరిగా మీకు కావలసిన కొత్త గ్రంథాలయ భవనాల విషయంలో అనుకూలంగా స్పందించడం జరుగుతుంది. ఓవైసీగారడిగేరు, బుక్సు ఆర్డరులో వుండే విధంగా అన్ని గ్రంథాలయాల్లో చర్యలు తీసుకోవాలని కోరారు. సభ్యులు ప్రత్యేకంగా ఫలానా గ్రంథాలయం అని చెబితే తప్పకుండా చర్య తీసుకుంటాము. స్టేట్ వర్కర్సు / ఎంప్లాయీస్ గురించి చంద్రశేఖర్‌రెడ్డి గారడిగేరు. మాజీ ముఖ్యమంత్రి

ఎన్.టి.రామారావుగారు ప్రవేశపెట్టిన తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రంలో మండలంలో వున్న గ్రంథాలయాల అనుసంధాన ప్రతిపాదన గురించి అడిగేరు. ఆధునికీకరించే విషయంలో తప్పనిసరిగా ఈ అంశాన్ని ప్రతిపాదించి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. బుచ్చయ్య చౌదరి గారు గౌతమి గ్రంథాలయం (రాజమండ్రి) 100 సం.ల చరిత్ర గలిగిన గొప్ప గ్రంథాలయం గురించి చెప్పారు. తప్పనిసరిగా దానికి కావలసిన బిల్డింగు, ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కల్పించి 100 సం.ల ఉత్సవం ఘనంగా చేయాలనే ఆలోచన వుంది. బిల్డింగుకు కేటాయించిన రెండున్నర లక్షలే కాక యింకా అవసరమైతే మరిన్ని నిధులు సమకూర్చి ఉత్సవాలు బాగా చేస్తామని మనవి చేస్తున్నాను. గాంధీ గారు అడిగినట్లు తమిళ దినపత్రికలు ఏ ఏరియాలో, ఏ ప్రదేశంలో కావాలో చెబితే అక్కడ తప్పకుండా తెప్పించే ఏర్పాటు చేస్తాము. చినమల్లయ్య గారడిగేరు, రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల నుంచి రూ.32 కోట్లు రావలసి వుంది. మునిసిపాలిటీల నుంచి, పంచాయితీల నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాలకు రూ.32 కోట్లు రావలసివుంది. సుబ్బరాజుగారు పుస్తకాల కొనుగోలుపై ఆంక్షలు వున్నాయా అని అడిగేరు. ఆ మాట వాస్తవం. దీనిని తొలగించి జీ.ఓ. ఒకటి తేవడం జరుగుతుంది. ఆంక్షలు తొలగించి కొత్త పుస్తకాలు కొనుగోలు చేసి గ్రంథాలయాలను ఆధునికీకరించడం జరుగుతుంది. ఎన్.నర్సింహారెడ్డి గారు అడిగినట్లు, జన్మభూమిలో యిన్‌క్లూడ్ చేస్తే కొత్త బిల్డింగ్సుకు అనుమతించడం జరుగుతుంది. పుస్తకాల కొనుగోలు చేయడానికి, న్యూస్‌పేపర్సు కొనడానికి డబ్బు లేదన్నారు. ఇది వాస్తవం కాదు. ఉద్యోగులకు జీతాలు కూడా బకాయిలు లేవు. అందరికీ జీతాలు యిస్తున్నాం. అన్ని లైబ్రరీలు న్యూస్‌పేపర్సు తప్పనిసరిగా కొంటున్నారని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. స్వామిదాస్ గారు లైబ్రేరియన్ పోస్టులు ఖాళీల గురించి అడిగేరు. సంచార గ్రంథాలయాలు మూసి వేయడం వల్ల ఆ స్టాఫ్‌ను బ్రాంచి గ్రంథాలయాలకు, డిస్ట్రిక్ట్ గ్రంథాలయాలకు తీసుకువచ్చి భర్తీ చేయడం జరిగింది. కొత్త పోస్టులను మాత్రం ఫిలప్ చేయడం లేదు. కాని ఉన్న చోట్ల స్టాఫ్‌ను సమకూర్చడం జరుగుతోంది. గోపాలరావు గారడిగేరు, వారడిగిన సమాచారం వారికి సరఫరా చేస్తాను అని మనవి చేస్తున్నాను. మొబైల్ లైబ్రరీస్ గురించి రెండు మూడు రోజుల క్రితం ప్రస్తావనకు వచ్చినపుడు సభకు తెలియజేయడం జరిగింది. మొత్తం 23 మొబైల్ లైబ్రరీస్ ప్రస్తుతం పని చేస్తున్నాయి. హైదరాబాదులో 3 పని చేస్తున్నాయి. వాటికి అవసరమైన రిక్షా, స్కూటర్సు, సైకిల్సు అన్ని డిటెయిల్సు సభ్యులకు తెలియజేయడం జరిగింది.

## రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి

145-

*7423- సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), పి.రామస్వామి (మహారాజ్‌గంజ్), కె.రాంభూపాల్‌రెడ్డి, శ్రీమతి కె.జ్యోతిదేవి:- క్రీడల, యువజనసేవల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఈ సంవత్సరం సార్క్ జిమ్నాస్టిక్స్‌కి ఆంధ్రప్రదేశ్ నుండి భారతజట్టుకు ఎవరూ ఎంపిక కాని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, క్రీడల అభివృద్ధికొరకు తీసుకొంటున్న చర్యలేమి;

(ఇ) ఒలింపిక్ స్థాయి క్రీడాకారులను తయారుచేయుటకు రాష్ట్ర ప్రభుత్వంవద్ద ఏదైనా పథకం గలదా; లేనిచో, ఏదైనా పథకం రూపొందించుటకు ప్రభుత్వం యోచిస్తున్నదా?

---

యువశక్తి, క్రీడలు శాఖమంత్రి (శ్రీ ఎస్.చంద్రమోహన్‌రెడ్డి):- (అ) అవునండి.

(ఆ) అంతర్జాతీయ స్థాయికి జిమ్నాస్టిక్స్‌ను అభివృద్ధి చేయడానికిగాను మెంబర్ ఆఫ్ పార్లమెంటులోకల్ అథారిటీ నిధులతో ప్రత్యేకంగా జిమ్నాస్టిక్స్ హాలును ఆంధ్రప్రదేశ్ క్రీడల సంస్థ నిర్మించింది. జపాన్, యు.ఎస్.ఎ, ఫ్రాన్సుల నుండి అంతర్జాతీయ స్థాయి పరికరాలను కొనుగోలు చేసేందుకు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

(ఇ) అవునండి. ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ సహకారంతో ఒలంపిక్ స్థాయి ఆటలను అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ క్రీడల సంస్థ చురుకుగా కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నది.

10.20 ఉ. శ్రీ డి.నాగేందర్:- దీనిని పోస్ట్‌పోన్ చేయండి.. చాలా ముఖ్యమయిన ప్రశ్న. ఇస్తే అడిగిన వారందరికీ అవకాశం ఇవ్వండి. లేకపోతే పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్:- ఒ.కె. పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

## హైదరాబాదు నగరంలో రక్షిత నీటి సరఫరాపై ఐ.పి.ఎం. పరీక్షలు

146-

*6196- సర్వశ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు, జి.విజయరామారావు (రేపల్లె), వై.శ్రీనివాసులు రెడ్డి (రాపూర్), ఎం.వెంకట సుబ్బయ్య:- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1996, మార్చి - 1997, మార్చి ఆ మధ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ వారు రక్షిత నీరు అనబడేదానిపై పరీక్షలను నిర్వహించి, 688 నమూనాలు సూక్ష్మక్రిములతో కలుషితమైనవిగా కనుగొన్నారా;

(ఆ) పబ్లిక్ ఫ్లాష్ వాటర్ నుండి తీసుకున్న 557 నమూనాలలో 285 నమూనాలు కలుషితమైనవిగా కనుగొనడం జరిగినదా;

(ఇ) 2000 సంవత్సరానికల్లా రాష్ట్రంలోని ప్రజలందరికీ రక్షిత త్రాగునీటి సరఫరా చేయాల్సివున్న దృష్ట్యా రాజధాని నగరంలోని జనాభాను అంటువ్యాధులనుండి రక్షించేందుకు ప్రభుత్వమునకు ఏదైనా ప్రణాళిక కలదా?

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:- (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) అవునండీ.

10.20 ఉ. శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ వారు మునిసిపాలిటీవారు సేకరించిన సాంపుల్స్‌లో 688 సాంపుల్స్ కలిషితమయినట్లు కనుగొన్నారు. ఇందులో పబ్లిక్‌ట్యాపుల నుంచి సేకరించినవి 243 కలుషితం అయినట్లు చెబుతున్నారు. పాతబస్తీలోని జర్కత్‌పురా, నల్లకుంట ప్రాంతాలలో మంచినీటి పైపులు, మురుగునీటి పైపులు ప్రక్కప్రక్కనే వున్నందున అవి కలిసి నీరు కలుషితం అవుతున్నది. 2000 సంవత్సరం నాటికి రాష్ట్రంలోని ప్రజలందరికీ రక్షిత మంచినీటి పథకం అందిస్తామని అంటున్నారు. త్రాగునీటి ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టడానికి ప్రణాళిక ఉందా అంటే వుందని అన్నారు. ఉంటే ఆ ప్రణాళిక వివరాలు తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- సార్, ఇది సిటీ వాటర్‌కు సంబంధించిన సమస్య. దీనిని కూడా పోస్ట్‌పోన్ చేయండి. ఇది చాలా ముఖ్యమయిన ప్రశ్న.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- రేపు పెట్టండి సార్.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్:- లేదు. కానివ్వండి. అయామ్ సారీ. I have no objection but I am not sure that you will get it back.

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, ఈరోజు హైదరాబాద్ నగర మంచినీటి సరఫరాకు సంబంధించి హైదరాబాద్ మెట్రోవాటర్ వారు బాక్టీరియల్ కంటామినేషన్ టెస్ట్‌కై 61 వేల 130 శాంపుల్స్ సేకరించగా 554 సాంపుల్స్‌లో బ్యాక్టీరియల్ కంటామినేషన్

ఉన్నట్లుగానూ, అందులో పబ్లిక్‌ట్యాప్స్ నుండి తీసిన శాంపుల్స్‌లో 380 ఉన్నట్లు తేలింది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, హైదరాబాద్ మెట్రోవాటర్ వర్క్సువారు దీనిని సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం స్యూవేజ్ సిస్టంను మోడరనైజ్ చేస్తున్నాము. పాతనగరానికి మంచినీటి సరఫరా నిమిత్తం ఆర్‌సిసి, ఎసిసి, ఎండిపి పైపులు వేసి లైన్లను స్ట్రెంగ్తెన్ చేశాము. డిస్ట్రిబ్యూషన్ పైపుల నుండి పిక్‌ట్యాప్‌లను తొలగించి వీటిని కూడా ఇంప్రూవ్ చేయడం జరుగుతోంది. మంచినీటి లైన్లు, మురుగునీటి లైన్లు క్రాస్ అయచోట్లను ఐడెంటిఫై చేసి మంచినీరు కలుషితం కాకుండా రెక్టిఫై చేయడం జరుగుతోంది. లీకేజీలను కూడా ఇమ్మీడియట్‌గా రెక్టిఫై చేయడం జరుగుతోంది. కోఆర్డినేషన్ కోసం 30 సెంటర్స్ నుండి 1000 సాంపుల్స్‌ను సేకరించి వాటిని మండీరా ఫిల్టర్ బ్యాక్, ఆసిఫ్ నగర్, కళాసిగూడ, పెద్దాపూర్‌లలో టెస్టులు నిర్వహించి బాక్టీరియల్ కంటామినేషన్ 0.1 వున్నా కూడా తగుచర్యలు తీసుకొని దానిని 0.0 కు తేవడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- పోస్ట్‌పోన్ చేయండి సార్.

మిస్టర్ స్పీకర్:- పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

## గుంటూరు, నెల్లూరు మునిసిపాలిటీలలో చట్టవిరుద్ధ నిర్మాణాల క్రమబద్ధీకరణ

147-

*6815- శ్రీమతి వై. సీతాదేవి, సర్వశ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు, జి. వీరశివా రెడ్డి (కమలాపురం), చింతల రామచంద్రారెడ్డి:- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మునిసిపాలిటీలలో చట్టవిరుద్ధ నిర్మాణాల క్రమబద్ధీకరణకు సంబంధించిన కేసుల విషయంలో నిఘా, అమలు డైరెక్టరేటు జరిపిన దాడులలో, టౌన్ ప్లానింగ్ అధికారులు ఇచ్చిన ఆమోదాల ఫలితంగా కాకినాడ మునిసిపాలిటీ 17 కోట్ల రూపాయల మేరకు కోల్పోయిన విషయం వాస్తవమేనా;

(ఆ) గుంటూరు, నెల్లూరు మునిసిపాలిటీలలో కూడా అట్టి కేసులు వెలుగులోకి వచ్చిన, విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుపై తీసుకున్న చర్య ఏమి?

శ్రీ టి.సత్యనారాయణమూర్తి:– (అ) అవునండీ. కాకినాడ మునిసిపాలిటీలలో మంజూరుచేసిన ప్లానులలో డీవియేషన్ నిర్మాణాలువున్న 96 భవనాలను నిఘా, అమలు విభాగం తనిఖీ చేసింది.

(ఆ) అవునండీ.

(ఇ) అనధికృత నిర్మాణాలను క్రమబద్ధీకరించుకునేందుకు సంబంధిత మునిసిపాలిటీలు నోటీసులు జారీచేసే చర్యను ప్రారంభించాయి. నిఘా, అమలు విభాగం ఇచ్చిన నివేదికప్రకారం తగు విధంగా అవసరమయిన చర్యను ప్రారంభించడమయింది.

శ్రీ టి.రమేష్ రెడ్డి (నెల్లూర్):– అధ్యక్షా, నెల్లూరు మునిసిపాలిటీలో చట్టవిరుద్ధమయిన కేసులు ఏవయినా వెలుగులోకి వచ్చాయా? ఏ ఏ సంవత్సరాలలో వచ్చాయో తెలపాలని కోరుతున్నాను. బాధ్యులయిన సంబంధిత అధికారులను గుర్తించారా? గుర్తించితే వారిమీద ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి.సత్యనారాయణమూర్తి:– గౌరవసభ్యులు రమేష్‌రెడ్డిగారు ఏదయితే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్టు ఇచ్చిన విధంగా నెల్లూరులో 52 అనాధరైజుడు భవనాలు ఉన్నట్లు రిపోర్టు ఇచ్చింది. నూతనంగా పెట్టిన బి.ఆర్.ఎస్ ప్రకారం రు.11.90 లక్షలు కట్టించుకోవడం జరిగింది. వారందరికీ బిల్డింగ్ డీవియేషన్స్‌కు నోటీసు ఇచ్చి రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాము. దీనిని బేస్ చేసుకొని నెల్లూరు రీజనల్ డైరెక్టర్‌ను 10–11–95న నివేదిక పంపాలని కోరాము. 19–9–98న రిపోర్టు వస్తే దానిప్రై ప్రభుత్వం మరికొన్ని క్లారిఫికేషన్లు కోరడం జరిగింది. దానికి సంబంధించిన ఆర్.డి., నెల్లూరు గుంటూర్ల నుండి నివేదిక రాగానే రెండు మాసాలలో బాధ్యులయిన 10.20 అధికారుల మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అక్కడ స్ట్రక్చర్స్ 1994లో ఉ. 15, 1995లో 15, 1996లో 5 వున్నాయి. 1997కు సంబంధించి డిటెయిల్డ్ రిపోర్టు రావాలి. 1994 నుంచి 1997 వరకు – ఈ 3 సంవత్సరాలలోనే ఎక్కువగా జరిగాయి.

*8506- సర్వశ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు), పి. జనార్ధన్‌రెడ్డి, గాదె వెంకటరెడ్డి (పర్చూరు), జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి), ఎం. కోదండరెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ, జి. ముద్దుకృష్ణమనాయుడు, ఎన్. వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు), కె.ఆర్. సురేష్‌రెడ్డి, కె. ప్రకాష్‌రెడ్డి (అలంపూర్), పి. నాగేశ్వరరావు, సిహెచ్. రాజేశ్వర రావు (సిరిసిల్ల), డి. చినమల్లయ్య (ఇందుర్తి), వంకా సత్యనారాయణ (పెనుగొండ), సిహెచ్. విఠల్‌రెడ్డి, బి. పుల్లయ్య (మహబూబ్‌నగర్), ఎమ్. ఆంజనేయులు (పెందుర్తి), జి. మల్లేష్ (ఆసిఫాబాద్), వి. అబ్బయ్య (ఎల్లందు), వి. నారాయణరావు (మునుగోడ్), జి.ఎం.సి.వి. ప్రసాద్ (తాడిపత్రి), కె. రామకృష్ణ:- ఉన్నత విద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1997-98 సంవత్సరంలో ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణలో మండలి అధికారులు రూ. 2 కోట్లకుపైగా దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఇంటర్మీడియెట్ పరీక్షలకు ఖర్చుచేసిన మొత్తంపై సరైన ఆడిట్‌ను జరపని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకుగల కారణములెవ్వి;

(ఈ) నిధుల దుర్వినియోగంలో ప్రమేయమున్న అధికారులపై తీసుకున్న చర్యఏమి?

ఉన్నత విద్యాశాఖమంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి):- (అ) లేదండి.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

డా|| డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారికి అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చారు. ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్స్ కండక్ట్ చెయడానికి ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చవుతుంది? 1994-95 సంవత్సరంలో రూ. 7.00 కోట్లు మాత్రమే ఖర్చయిన విషయం వాస్తవమేనా? 1997-98లో రూ. 16.00 కోట్లు ఖర్చయిన విషయం వాస్తవమేనా? కాన్ఫిడెన్షియాలిటీ అనే పేరు మీద చాలావరకు నిధులు ఆడిట్ కావడం లేదనే మాట కూడా వాస్తవమేనా? 1997-98 సంవత్సరంలో ఇంటర్మీడియట్ బోర్డు వారు 98 చెక్కులు జారిచేస్తే 76 చెక్కులు మాత్రమే ఆడిట్ చేయబడ్డ మాట వాస్తవమేనా? సర్, ముఖ్యమంత్రిగారు వినాలి. ఎందుకంటే ఆయన పదే పదే చెబుతూ వుంటారు; పత్రికలలో వార్తలకు స్పందిస్తామని. 12.10.98 నాటి 'ఈనాడు' పత్రికలో డిటెయిల్డ్‌గా ఇచ్చారు. ఏ విధంగా నిధులను గోల్‌మాల్ చేస్తున్నారో అందులో వ్రాసారు. రూ. 2.00 కోట్ల మేరకు

నిధులు గోల్‌మాల్ అయ్యాయి. ఇంటర్మీడియెట్ బోర్డ్ ఆఫీసునుండి రామ్‌కోటిలో వున్న సి.ఎం.సి. ఆఫీసుకు తిరగడానికి రూ. 50,000 ఖర్చు వ్రాసారు. 2 నెలలకు కారు అద్దెకు తీసుకుంటే దానికి రూ. 50,000/- ఖర్చు వ్రాసారు. 1997-98 లో ఇవన్నీ చూపించి రూ. 16.00 కోట్లు ఖర్చు వ్రాసారు. ఆ పేపర్ క్లిపింగ్స్ మంత్రిగారికి పంపిస్తున్నాను. దయచేసి ప్రభుత్వం స్పందించి విజిలెన్స్ కమీషనర్ ద్వారా విచారణ జరిపిస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, 1998లో జరిగిన ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్‌కు రూ. 12,36,26,896/- అడ్వాన్స్‌గా విడుదల చేయడం జరిగింది. ఆడిట్ జరగలేదు అనే మాట వాస్తవం కాదు. 1996-97 లో ఆడిట్ జరిగింది. 1997-98 సంవత్సరం ఆడిట్ జరుగుతోంది. అది కూడా త్వరలో పూర్తవుతుంది. అంతేకాక, ఇంటర్మీడియట్ బోర్డు సిబ్బంది అంతా ఇన్‌క్లూడింగ్ డ్రైవర్లు 13.3.98 నుండి 50 రోజులపాటు స్ట్రైకులో వున్నారు. సి.ఎం.సి.కు వెళ్ళడానికి గాని, అదర్‌వైజ్‌గా తిరగడానికి కాని, ఎగ్జామినేషన్స్‌కు సంబంధించిన వర్క్స్ పర్పసేకు ఎక్స్‌పెండిచర్ జరిగిన మాట వాస్తవమే కాని మిస్‌యూజ్ జరగలేదు. 1994కు ఇప్పటికి స్టూడెంట్స్ సంఖ్య పెరగడంవల్ల, కాలేజీలు పెరగడంవల్ల అదర్‌వైజ్ ఎక్స్‌పెండిచర్ పెరిగింది. కాన్ఫిడెన్షియల్‌గా క్వశ్చన్ పేపర్స్ 3 సెట్లు తీసుకురావడంవల్ల, వీటన్నిటికీ ఎక్స్‌పెండిచర్ అయిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- సర్, తమద్వారా పత్రికల క్లిపింగ్స్ వారికి పంపిస్తున్నాను. ఈనాడు పేపర్‌తో సహా అన్ని పేపర్లలో క్లియర్‌గా వచ్చింది. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో స్పందించాలి. ఇంత పెద్ద మొత్తం దుర్వినియోగమైంది. రూ. 2.00 కోట్లు గోల్‌మాల్ అయింది. విజిలెన్స్ కమీషనర్‌తో ఎంక్వైరీ చేయించమంటే ఎందుకు ప్రభుత్వం స్పందించదు? ప్రభుత్వం వెంటనే స్పందించాలి. పత్రికా వార్తల క్లిపింగులను పంపిస్తున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- క్లిప్పింగులు నా దగ్గర వున్నాయి. శాసనసభ్యులు పంపించడం జరిగింది. ఈ ఎక్స్‌పెండిచర్ అంతా సిస్టమేటిక్‌గా చేయడం జరిగింది. ఆడిట్ కూడా చేస్తామని అన్నాను. ఆడిట్ రిపోర్ట్ రావలసి ఉంది. ఆడిట్ జరుగుతోంది. ఎక్స్‌పెండిచర్ ఏ విధంగా జరిగింది అనేది గౌరవ సభ్యులకు తెలియచెప్పడం జరిగింది. సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ఎం.వి.ఎస్. ప్రసాద్‌గారితో ఒక ఎంక్వైరీ కూడా ఉంది. వారి రిపోర్టు వచ్చిన తరువాత, అందులో వారి అబ్జర్వేషన్లు ఏ విధంగా ఉంటే, ఆ ప్రకారంగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సి.బి.ఐ. ఎంక్వైరీ కాని, సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ కాని మేము అడగడం లేదు. విజిలెన్స్ కమీషనర్‌తో ఎంక్వైరీ అంటే ప్రభుత్వం ఎందుకు స్పందించడంలేదు?

డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. రూ. 2.00 కోట్లు ఇందులో మిస్‌యూజ్ అయింది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- ఎం.వి.ఎస్. ప్రసాద్‌గారి రిపోర్టును రానివ్వండి, Then we will take necessary action.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు స్పందించాలి.

Mr. Speaker:- This is question hour. I will allow only single supplementary.

(Interruptions)

The enquiry is going on. Let the enquiry be over.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సర్, ప్రైమాఫేసీ వుంటే నాకు అభ్యంతరం లేదు కాని ప్రైమాఫేసీ లేకుండా విజిలెన్స్ ఎంక్వైరీ వేయడం కరెక్టు కాదు. గవర్నమెంట్‌లో ఇన్‌ఫర్మేషన్ ఆమె చూస్తారు. నేను చూడలేదు. ప్రతిభా భారతిగారు ప్రైమాఫేసి ఫీల్ అయితే ఎంక్వైరీ వేయడానికి నాకు అభ్యంతరం లేదు.

(కాంగ్రెస్ సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

Mr. Speaker:- I am sorry! Janardhan Reddy garu. After 10'O clock I cannot give.

(Interruptions)

You have to see the time also. I have to complete the agenda.

(Interruptions)

Yes, as a policy I cannot give. మనం 3 డిమాండ్లు బ్యాక్‌లాగ్‌లో వున్నాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ - ఎం.వి.ఎస్. ప్రసాద్‌గారితో ఎంక్వైరీ వేసామని అన్నారు. ప్రైమాఫేసీ వుండబట్టే కదా వారు ఎంక్వైరీ వేసారు? మేము సి.బి.ఐ. ఎంక్వైరీ కాని వేరే ఎంక్వైరీ కాని అడగడం లేదు. ఇది పేద విద్యార్థులకు సంబంధించింది. రూ. 2.00 కోట్ల మేరకు గోల్‌మాల్ జరిగింది. ఈనాడు, వార్త, ఆంధ్ర భూమి, డెక్కన్ క్రానికల్ పేపర్లలో వచ్చింది. కాబట్టి నేను ముఖ్యమంత్రిగారిని కోరేది, విజిలెన్స్ కమీషనర్‌తో ఎంక్వైరీ వేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను మంత్రిగారితో మార్నింగ్ మాట్లాడుతూ చెప్పాను. ఎం.వి.ఎస్. ప్రసాద్‌గారితో ఎంక్వైరీ వేశారు. వారిని 15 రోజులలో కాని, 30 రోజులలో కాని రిపోర్టు ఇవ్వమంటాము. ఆ రిపోర్టు మీకు కూడా సర్క్యులేట్ చేస్తాము.

అందులో ఏమి వుంటే దానిమీద మనం యాక్షన్ తీసుకుందాము. 30 రోజులలో మీకు ఆ రిపోర్టు పంపిస్తాను.

## చిత్తూరు జిల్లాలో లోపభూయిష్టమైన పంపుసెట్ల కొనుగోలు

149-

*6353- శ్రీ ఎ. సుదర్శన్ (సూర్యాపేట):- పంచాయితీ రాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ సూపరింటెండెంటుచే 1996లో అధిక మొత్తంలో కొనుగోలు చేయబడిన సుమారు 260 సింగిల్ ఫేజ్ పంపుసెట్లు లోపభూయిష్టంగానున్నట్లు కనుగొనబడిన విషయం, నిపుణుల కమిటీచే తనిఖీ చేయబడని విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ పంపుసెట్లకు ఐ.ఎస్.ఐ. మార్కు లేని విషయం, వాటి ఖరీదు పేరొందిన కంపెనీలు తయారుచేసిన వాటికంటే ఎక్కువగానున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఈ విషయంలో విచారణకు ఆదేశించారా?

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి (డా॥ కోడెల శివప్రసాదరావు):- (అ) చిత్తూరు జిల్లాలో 1996 సంవత్సరంలో సేకరించిన 276 సింగిల్ ఫేస్ పంపుసెట్లలో కోయంబత్తూరులోని మెస్సర్సు కె.ఎస్.బి. పంప్సు సరఫరా చేసిన 30 పంపు సెట్లకు సాంకేతికపరమైన లోపాలు ఏర్పడ్డాయి. లోపభూయిష్టంగా ఉన్న 30 పంపుసెట్లకు బదులుగా ఆ సంస్థ కొత్త వాటిని సరఫరా చేసింది. అవి ప్రస్తుతం సక్రమంగానే పని చేస్తున్నాయి. ఈ పంపు సెట్లను తనిఖీ చేయడానికి ఎట్టి నిపుణులసంఘాన్ని నియమించలేదు.

(ఆ) షెడ్యూలులో నిర్దిష్టపరచిన మోడళ్లకు ఐ.ఎస్.ఐ. మార్కులేని సంస్థలు టెండర్లలో పాల్గొన్నాయి. ఇతర మోడళ్ల విషయంలో వారికి ఐ.ఎస్.ఐ. లైసెన్సు ఉంది. అవి అన్ని ప్రసిద్ధి చెందిన తయారీ సంస్థలు. పోటీ ధరలను ఖరారు చేయడమయింది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎ. సుదర్శన్:- అధ్యక్షా, మంత్రిగారు చిత్తూరు జిల్లాలో పంచాయతీరాజ్ ఎస్.ఇ. ద్వారా 276 పంపుసెట్లను కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. కోయంబత్తూర్‌కు చెందిన మెస్సర్స్ కె.ఎస్.బి. సంస్థచే కొన్నటువంటి వాటిలో 30 పంపుసెట్లలో మాత్రమే సాంకేతికపరమైన లోపాలు వున్నాయని చెప్పడం జరిగింది. అసలు కె.ఎస్.బి., కోయంబత్తూరు సంస్థనుండి ఎన్ని పంపుసెట్లు కొనుగోలు చేయడం జరిగింది? షెడ్యూలులో నిర్ణయించబడిన మోడల్‌కు ఐ.ఎస్.ఐ. మార్కు లేదని మంత్రిగారు ఒప్పు

10.40 ఉ.

కుంటున్నారు. ఈ ఐ.ఎస్.ఐ. మార్కులేని వాటిని ఎందుకు టెండర్లలో పిలిచారు? ఐ.ఎస్.ఐ. మార్కుగల సంస్థలు రేటు ఎక్కువగా కోట్‌చేయడం జరిగిందా? ఎంత ఎక్కువకి కోట్ చేశారో చెప్పండి.

డా॥ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, 276 సింగిల్ ఫేజ్ పంపుసెట్లకి గాను కె.ఎస్.బి. కంపెనీ 36 పంపుసెట్లు ఆర్డరు తీసుకొని ఇవ్వడం జరిగింది. జిల్లా స్థాయిలో ఉన్న రిక్వయిర్‌మెంట్‌కి గాను 5 కంపెనీలను పిలిచి వారందరితోనూ నెగోషియేట్ చేసి తక్కువ ధరలకు మాత్రమే ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. సింగిల్ ఫేజ్ పంపుసెట్లన్నింటినీ చిన్న చిన్న జనావాస ప్రాంతాలలో మంచినీటి సరఫరా పథకాలకు బోర్‌వెల్స్‌కి కనెక్టు చేయడం జరిగింది. నాలుగు ఇంచెస్ బోర్‌వెల్స్‌కి కనెక్టు చేయడం జరిగింది. దీనికి కావాల్సిన పంపుసెట్లకు ఏ కంపెనీలకు ఐ.ఎస్.ఐ. మార్క్స్ లేవు. నాన్ ఐ.ఎస్.ఐ. మార్క్స్ ఉన్న ఈ కంపెనీలతో నెగోషియేట్ చేసి ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందని తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న నెం. 8498.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇది ముఖ్యమైన ప్రశ్న. మీరేమో సింగిల్ సప్లమెంటరీ అంటున్నారు.

Mr. Speaker:- It is already 10.40 a.m. Hereafter only single supplementaries.

Dr. N. Janardhan Reddy:- We will give the entire information to the Hon'ble Member.

(Interruption)

Mr. Speaker:- You are entitled to ask only single supplementary.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది ముఖ్యమైన ప్రశ్న. ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది మరొకటిలాగా ఉంది.

డా॥ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్‌గా ఉండి ఒక సిట్టింగ్ జడ్జితో చేస్తూ ఉంటే జనార్ధన్‌రెడ్డి ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేదొకటని అంటున్నారు. ఇదేమిటి?

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు, షేరు రిప్లయి ఇవ్వండి.

## ప్రయివేటు వైద్య కళాశాలల స్థాపన

150-

*8498-(ఐ)- సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, ఎం. ఆంజనేయులు, కె. రామకృష్ణ, వి. నారాయణరావు, ఎం.టి. చౌహాన్ (దేవరకొండ):- వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రైవేటు వైద్య కళాశాలల స్థాపనకు ఉదారంగా ఎస్సెన్షియాలిటీ సర్టిఫికెట్లను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఇంతవరకు వైద్య కళాశాలలను స్థాపించుటకు ముందుకు వచ్చిన సంస్థలేవి; అవి ఆ కళాశాలలను స్థాపించ గోరుతున్న ప్రదేశములేవి;

(ఇ) ఆ సంస్థలకు అనుమతులను మంజూరు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి; అవి ప్రస్తుతం ఏ దశలోనున్నవి?

వైద్య, ఆరోగ్య శాఖమంత్రి (డా॥ ఎన్. జనార్ధన్‌రెడ్డి):– (అ) ప్రయివేటురంగంలో అయిదు వైద్య కళాశాలలను ఈ క్రింది ప్రాంతాలలో ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం 30-4-1998 తేదీగల ఎం.ఎస్.-నెం. 128 జి.ఓ. ద్వారా అనుమతి నిచ్చింది:

1. నిజామాబాదు
2. మహబూబ్‌నగర్
3. బెల్లంపల్లి
4. నెల్లూరు
5. ఏలూరు (పశ్చిమ గోదావరి జిల్లా)

పై ప్రాంతాలలో వైద్య కళాశాలలను నెలకొల్పడానికి ఎసెన్షియాలిటీ సర్టిఫికెట్లను జారీచేసే నిమిత్తం దరఖాస్తులను పరిశీలించి సిఫారసు చేయడానికి జస్టిస్ ఎస్.వి. మారుతి అధ్యక్షతన ఒక కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

(ఆ) పై అయిదు ప్రాంతాలలో వైద్య కళాశాలలను నెలకొల్పడానికి 16 దరఖాస్తులు అందాయి.

| ప్రాంతం పేరు | | అందిన దరఖాస్తుల సంఖ్య |
|---|---|---|
| నెల్లూరు | ... | 06 |
| బెల్లంపల్లి | ... | 05 |
| నిజామాబాదు | ... | 03 |
| మహబూబ్‌నగర్ | ... | 01 |
| ఏలూరు (పశ్చిమ గోదావరి జిల్లా). | ... | 01 |
| మొత్తం : | | 16 |

(ఇ) జస్టిస్ ఎస్·వి· మారుతి కమిటీ సిఫారసులను ఆధారంగా చేసుకొని, పై ఐయిదు ప్రాంతాలలో వైద్య కళాశాలలను ఏర్పాటుచేయడానికి ఈ క్రింది సొసైటీలకు ఎసెన్షియాలిటీ సర్టిఫికెట్లను మంజూరు చేయడమైనది·

| వరుస సంఖ్య | జి·ఓ·ఎంఎస్· నెం· | తేది | ఇ·సి· మంజూరైన దరఖాస్తుదారు పేరు | ఇ·సి· మంజూరైన ప్రాంతం |
|---|---|---|---|---|
| 1· | 581 | 04·12·98 | శ్రీ వెంకటసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ | మహబూబ్‌నగర్ |
| 2· | 111 | 06·03·99 | చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ట్రస్ట్ అసోసియేషన్ సికిందరాబాదు· | నిజామాబాదు |

బెల్లంపల్లి వద్ద వైద్య కళాశాలను ఏర్పాటుచేసే విషయంపై జస్టిస్ ఎస్·వి· మారుతి కమిటీ నివేదికను సమర్పించింది· ఈ నివేదిక పరిశీలనలో ఉంది·

ఏలూరు (పశ్చిమ గోదావరి జిల్లా), నెల్లూరుల వద్ద వైద్య కళాశాలను ఏర్పాటు చేసే విషయంలో జస్టిస్ ఎస్·వి· మారుతి కమిటీ సిఫారసులు ఇంకా అందవలసి వున్నాయి·

అదే విధంగా హైకోర్టు డైరెక్షన్ ప్రకారంగా కామినేని సంస్థ నార్కెట్‌పల్లిలో ఇచ్చిన అప్లికేషన్‌ని కూడా జస్టిస్ మారుతి కమిటీకి పంపించడం జరిగింది· వారి సిఫారసు మేరకు ఎసెన్షియాలిటీ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది·

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఇది ముఖ్యమైన ప్రశ్న· మేము ప్రశ్నించడానికి సిద్ధంగా వున్నాము· సమయం సరిపోదేమో· పోస్ట్‌పోన్ చెసి ఎల్లుండికి పోస్ట్ చేయండి·

**Mr. Speaker:- I am not sure that you will get it back. I cannot postpone like that.**

**డా॥ డి·ఎల్· రవీంద్రారెడ్డి:– అధ్యక్షా· ఇది ముఖ్యమైన ప్రశ్న· మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి·**

**Mr. Speaker:- Every question is important. But we have only five hour's time.**

శ్రీ·పి· జనార్ధన్‌రెడ్డి:– పోస్ట్‌పోన్ క్వశ్చన్స్ అన్నీ ఒక రోజు పోస్ట్ చేయండి·

Mr. Speaker:- I am not sure. O.K. The question is postponed.

డా॥ ఎన్. జనార్దన్‌రెడ్డి:— నిన్న ఒక ప్రశ్న పోస్ట్‌పోన్ చేశారు. ఈ రోజు ఒక ప్రశ్న పోస్ట్‌పోన్ చేశారు. అన్ని ప్రశ్నలు పోస్ట్‌పోన్ చేస్తే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:— మీ సమాధానం మీకు వచ్చింది కదా. కూర్చోండి. మీ బరువు మీరు దించుకొన్నారు. కూర్చోండి. పోస్ట్‌పోన్ ప్రశ్న నెం. 26.

## రాయచోటిలోని ఐ.ఎం.ఎఫ్.ఎల్. దుకాణం రెంటల్సు

26–

*8499–(డి)– సర్వశ్రీ ఎం. నారాయణరెడ్డి (రాయచోటి), టి. ముద్దుకృష్ణమ నాయుడు, ఎస్. వరదరాజులు రెడ్డి, కె. ప్రకాష్‌రెడ్డి, ఎం. శిఖామణి (కోడుమూరు), కె. రాంభూపాల్‌రెడ్డి, వై.ఎస్. వివేకానందరెడ్డి (పులివెందుల), ఆర్. వెంకటరెడ్డి (సుజాతానగర్), గుడిపండి వెంకటరెడ్డి (దుగ్గిరాల), కన్నా లక్ష్మీనారాయణ:– అబ్కారీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1991 జనాభా లెక్కల ప్రకారం రాయచోటి పట్టణ జనాభా 76,000 అను విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ పట్టణ జనాభా 50,000 కన్నా తక్కువని పేర్కొంటూ రాయచోటి ఎం.ఆర్.ఓ. ధృవ పత్రాన్నిచ్చిన విషయం వాస్తవమేనా;

(ఇ) ఎం.ఆర్.ఓ. యిచ్చిన తప్పుడు ధృవపత్రం వలన, ఆరు లక్షల రూపాయలుగా నిర్ధారించిన రాయచోటి ఐ.ఎం.ఎఫ్.ఎల్. దుకాణపు రెంటల్సు మూడు లక్షల రూపాయలకు తగ్గించబడుతున్న విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, ప్రభుత్వానికి వచ్చే రెంటల్స్ తగ్గుదలకు కారకమైన తప్పుడు ధృవపత్రాన్ని జారీచేసినందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యఏమి?

అబ్కారీ శాఖమంత్రి (శ్రీ ఎం. వెంకటేశ్వరరావు):– (అ) లేదండి. 1991 జనాభా లెక్కల ప్రకారం రాయచోటి జనాభా 44,597.

(ఆ) అవునండి.

(ఇ) లేదండి. 1991 జనాభా లెక్కల ప్రకారం రాయచోటి ఐ.ఎల్., ఎఫ్.ఎల్‌ల రిటైలు దుకాణాల లైసెన్సు ఫీజు రూ. 3.00 లక్షల రేటు వంతున మాత్రమే నిర్ణయించడం జరిగింది.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి:– అధ్యక్షా, 1991 జనాభా లెక్కల ప్రకారంగా రాయచోటి మండల జనాభా 76,237 అందు రూరల్ జనాభా 24,308, అర్బన్ పాపులేషన్ 51,931గా ఉంది. 1997–98వ సంవత్సరపు ఎక్సైజ్ ఆక్షన్‌లో నాలుగు షాప్స్ వల్ల 57,10,916 రూపాయల ఆదాయం రావడం జరిగింది. తొలుత ఎక్సైజ్ శాఖవారు 6 లక్షల రూపాయల ప్రకారంగా రెంటల్స్ ఫిక్స్ చేశారు. తరువాత ఎం.ఆర్.ఓ. ఇచ్చిన తప్పుడు సర్టిఫికెట్‌ని ఆధారంగా చేసుకొని దానిని 3 లక్షలుగా చేశారు. 7 షాప్స్‌కి ఈ రోజు 21 లక్షలు మాత్రమే ఫిక్స్ చేయడం జరిగింది. గత సంవత్సరం రూ. 57,10,916 లు వస్తే నేడు 21 లక్షల రూపాయలకు పడిపోయింది. అంటే 36 లక్షల రూపాయల వరకు ప్రభుత్వానికి నష్టం వచ్చింది. ఈ విషయాన్ని గమనించండి.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– 1991 జనాభా లెక్కల ప్రకారంగా రెవిన్యూ గ్రామాలన్నీ బేస్ చేసుకొని లైసెన్స్ ఫీజులు నిర్ణయం చేయడం జరిగింది. రాయచోటి రెవిన్యూ విలేజి జనాభా అన్ని పల్లెలతో కలిపి 44,597. సెన్సెస్ బుక్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ప్రింట్ చేస్తారు. దీంట్లో యాడ్ చేయడానికి వీలు ఉండదు. మీ దగ్గర ఏదైనా ఖచ్చితమైన సమాచారం ఉంటే అది మాకు ఇస్తే ఇటువంటి వారిపై యాక్షన్ తీసుకోడానికి అభ్యంతరం లేదు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి:– మీరిచ్చిన సెన్సెస్ బుక్ ప్రకారంగా 51 లక్షల జనాభా అర్బన్ క్రింద ఉంది.

శ్రీ డి. ముద్దుకృష్ణమనాయుడు:– 1991 సెన్సస్ పుస్తకం పేజీ నెం. 296 లో క్లియర్‌గా ఇచ్చారు. రాయచోటి మండలం మొత్తం జనాభా 76 లక్షల 237 వేలు. అందురూరల్ జనాభా 24,306. అర్బన్ అనే రెవిన్యూ విలేజన్నీ టెక్నికల్‌గా మీరు చెపుతున్నారు. హైదరాబాద్‌ని తీసుకొంటే ఇక్కడ చాలా రెవిన్యూ విలేజీలు ఉన్నాయి. 1997–98లో 4 షాప్స్‌కి 57 లక్షల రూపాయల ఆదాయం వస్తే నేడు 21 లక్షల రూపాయలు 7 షాప్స్‌కి వచ్చింది. ఇది ఎట్లా? ప్రభుత్వం ఏమి చేస్తోంది. ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విషయాలు మేము చెపుతున్నాము. మీరు తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చిన ఎం.ఆర్.ఓ. పై చర్య తీసుకోవాలి. టెక్నికల్‌గా ప్రభుత్వానికి రావాల్సిన సొమ్మును ఎగకొడుతుంటె అటువంటి ఎం.ఆర్.ఓ.ని
10.50 ఉ. సాక్ చెయాల్సినది పోయి ప్రభుత్వం అలసత్వంగా జవాబు చెపితే లాభమేమిటి? యాక్షను తీసుకుని ఎం.ఆర్.ఓను సస్పెండు చేయండి. అలాగే వారినుండి రికవర్ చేయమని చెప్పండి.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఇది స్టేట్ అంతా ఒకటిగానే వుంటుంది. లైసెన్సులు ఫీజు పెట్టేప్పుడు పాపులేషన్‌ను తీసుకుని స్టేట్‌లో వున్న అన్ని విలేజీలకు నార్మ్స్ ఒక్కటే. అలాగే మనం రాయచోటి టౌన్‌కి కూడా రెవిన్యూ విలేజ్‌ను బేస్‌గా తీసుకోవడం జరిగింది. ఇందులో ఎక్కువతక్కువలు వుండవు. పాలసీగా తీసుకోవడం జరిగింది తప్ప రాయచోటికి ఒకటి, ఇంకో దానికి ఒకటిలా తీసుకోవడానికి అవకాశం లేదు. కాబట్టి ఇందులో సెన్సెస్‌లో తేడావుంటే మాత్రం ఎవరిమీదయినా సరే యాక్షను తీసుకోవడానికి

వెనుకాడె ప్రసక్తిలేదు. రాయచోటి టౌన్ along with other revenue villages అని వారు చెపుతున్నారు. నేను రాయచోటి రెవిన్యూ విలేజ్ గురించి మాత్రమే చెపుతున్నాను.

శ్రీ ఎం. నారాయణరెడ్డి:- అధ్యక్షా, మొదట షాప్స్ ఇచ్చినప్పుడు 6 లక్షల రూపాయను ఫిక్స్ చేశారా? తరువాత మూడు లక్షలు చెయవలసిన అవసరం ఎందుకు కలిగింది? దేనివల్ల ముందు 6 లక్షలు ఫిక్స్ చేశారు? ఇప్పుడు ఎందుకు తగ్గించారు? ముందు అర్బన్ క్రింద ట్రీట్ చేసి 6 లక్షలు ఫిక్స్ చేశారా? ఇప్పుడు 3 లక్షలు చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? పంచాయతీ లిమిట్స్‌లోకి ఆ రెవిన్యూ విలేజ్ వస్తుందా? లేక వేరేనా?

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- లైసెన్సు ఫీజు రెవిన్యూ విలేజ్‌లను బేస్ చేసుకుని స్టేట్ అంతా చేశారు. వారు చెప్పినట్లుగా మొదట్లో ఇవ్వడం, తరువాత తగ్గించడం ఎప్పుడూ జరగలేదు. ఆ విలేజ్ పాప్యులేషన్ సెంట్రల్ గవర్నమెంట్ 1991 రికార్డుల ప్రకారం ఇవ్వడం జరిగిందని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం. నారాయణరెడ్డి:- మంత్రిగారు తప్పుడు సమాచారం చెపుతున్నారు. మొదట 6 లక్షల రూపాయలు చొప్పున రెంట్స్ కట్టించుకున్నారు. తరువాత దానిని 3 లక్షల రూపాయలుగా చేశారు. దీనివల్ల ప్రభుత్వానికి 36 లక్షల రూపాయలు నష్టం వస్తుంది.

Sri Gade Venkat Reddy:- This is the document pertaining to Rayachoty Mandal as well as Rayachoty urban population. నా మనవి ఏమిటంటే 51,931, 1991 సెన్సెస్ వారు యిచ్చిన ప్రింటెడ్ ఫిగర్స్ అని తెలియ చేస్తున్నాను. This is not manufactured figure. It is revenue village as a whole. ఎప్పుడయినా సరే యాక్షన్ తీసుకునేప్పుడు, లేకపోతే లైసెన్సులు యిచ్చేప్పుడు రెవిన్యూ విలేజ్‌ను కలుపుకుని చేయడం జరుగుతుంది. అందులో హేంలెట్స్ కూడా వుంటాయి. రెవిన్యూ విలేజ్‌యొక్క జనాభాను లెక్కించేప్పుడు అన్ని హేం లెట్స్‌ను కూడా కలుపుకుని తయారుచేస్తారు. దానిప్రకారం 51 వేలువుంటే, ఆటోమెటిక్‌గా 6 లక్షలు ఫిక్స్ చెయవలసిన అవసరం ఉంది. 50 వేలు మించకపోతే 3 లక్షలు మాత్రమే ఫిక్స్ చేయడం జరుగుతుంది. The certificate issued by the Mandal Revenue Officer is a false one. I am producing the document. If it is true, then what is the action you are going to take against the M.R.O. who has given a false certificate. The second thing is with regard to the amount that is to be collected by fixing up Rs. 3 lakhs instead of Rs. 6 lakhs. the Government is incurring losses to the tune of Rs. 36 lakhs.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, వారు ఏమి చెపుతున్నారంటే, అక్కడ మూడు లక్షలు వసూలు చేస్తున్నారన్నారు. మీరు డిటేల్స్ యివ్వండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, వారు రిటైల్ షాప్స్ దగ్గరనుండి కలెక్టు చేయు దానికి ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పమనండి.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, వెంకటరెడ్డిగారికి చాలా అనుభవం వుంది. ఈ ఎక్సైజు విధానంలో స్టేట్‌లో మనం ఒక విధానం బేస్‌గా తీసుకోవాలి కాబట్టి రెవిన్యూ విలేజ్‌ను బేస్‌గా తీసుకోవడం జరిగింది. ఆ విధంగా చేయడం మూలంగా పోయిన సంవత్సరం వచ్చిన ఆదాయానికి అనేక రెట్లు ఈ సంవత్సరం రావడం జరిగిందని తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

పాలసీ అన్నది ఎక్కడైనా ఒకటిగానే వుంటుంది. ఊరు, ఊరికి మారదు. అక్కడ సెన్సెస్ ప్రకారం తక్కువ వుంది, మీరు ఎక్కువ తీసుకుంటున్నారు అంటున్నారు. ఆ విధంగా అంటూ ఆ షాప్స్ వారు కోర్టుకు వెల్లడం మూలంగా 6 లక్షల నుంచి 3 లక్షలకు తగ్గించడం జరిగింది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుండి అంతరాయం)

నేను ఎవరినీ ఉద్దేశించి ఎవరి కోసమో చేసింది కాదు. ఇది పాలసీ ప్రకారం చేయడం జరిగింది. ఇందులో క్లియర్‌గా ఉంది. కావాలంటే సెన్సెస్ రికార్డు బుక్స్ వారు చూడవచ్చు. 1991 సెన్సెస్‌లో వారన్నట్లుగా వుంటే, వారు చెప్పినట్లుగా యాక్షను తీసుకోవడానికి నాకు అభ్యంతరం లేదు. విలేజ్‌వైజ్ రెవిన్యూ సెన్సెస్ వున్నాయి. వాటి ప్రకారం స్టేట్ అంతా రెవిన్యూ సెన్సెస్ ప్రకారం చేయడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– నేను కూడా ఎక్సైజు మినిస్టరుగా చేశాను. రెవిన్యూ విలేజ్ అంటే డెఫినిషను మాకు తెలుసు. ఒక మాట ఖాయంగా చెప్పవచ్చు. రెవిన్యూ విలేజ్ అంటే హాంలెట్స్‌తో కలిపి అని వుంటుంది. రెవిన్యూ మినిస్టరు దేవేందర్‌గౌడ్‌గారు కూడా తెలుపుతూ ఉన్నారు. కరెక్టేనని. కనుక నేను మనవిచేసేది ఏమంటే ఖచ్చితంగా జనాభాను దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం యిచ్చిన డాక్యుమెంటరీ రిపోర్టు ఆధారంగా అక్కడ 51 వేల 931 జనాభా ఉంది. 50 వేలు దాటితే బ్రాంది షాపుకు 6 లక్షల రూపాయలు ఫిక్స్ చేయవలసిన మాట వాస్తవం. అలా చేయకుండా ఎం.ఆర్.ఓ.తో కుమ్మక్కయి, వారినుండి సర్టిఫికెట్‌ను తీసుకుని జనాభా 50 వేల లోపు వుందని చెప్పి 3 లక్షల రూపాయలు ఫిక్స్ చేశారు. దీని మూలంగా ప్రభుత్వానికి 36 లక్షల రూపాయలు నష్టం వస్తుంది. ఇందుకు కారణమైన, దొంగ సర్టిఫికెట్‌ను యిచ్చిన ఎం.ఆర్.ఓ. మీద వెంటనే యాక్షను తీసుకోవాలి. ఆయనను సస్పెండు చేయాలి. మా రిక్వెస్టు ఏమిటంటే మీరు మా రక్షణకు రావాలి. మేము కాయితాలు తమకు పంపిస్తున్నాను.

(సభాపతికి కాగితాలను అందజేశారు)

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– హామలెట్స్ అన్నీ కూడా రెవిన్యూ విలేజీలలో తీసుకోవడం జరుగుతుంది. ధింట్లో ఏవిధంగా కార్యక్రమాలు జరుగుతాయో అందరికీ తెలుసు. కాబట్టి

10 హేమ్లెట్స్ కలిసి జనాభా లెక్కించబడుతుంది. అక్కడ 44,597 జనాభా ఉంది. రాయపోటి టౌన్‌లో 42,697 వుంది. అనేక పల్లెలలో, ఒక్కొక్క పల్లెలో ఒక్కొక్క విధంగా ఉంటుంది. 294 ఒక పల్లెలో వుంది, మెటిపల్లిలో 299, ఇంకోచోట 38, దుక్కుపల్లిలో 145, కొత్త పల్లిలో 310 అలాగే ఇంకో రెండు చోట 43,370 చొప్పున యిచ్చారు. ఇందులో దాచ వలసింది ఏమీ లేదు. రాయపోటి జనాభాను పరిశీలించడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. 1991 సెన్సెస్ రికార్డు గెజిట్‌లో పబ్లిష్ చేయబడుతున్నదని తెలియచేస్తున్నాను. ఇందులో హైడ్ చేసేదేమీ లేదు. అందులో వున్న పేజ్ నెంబరు కూడా చెపుతాను. మళ్ళీ ఒకసారి వెరిఫై చేయమంటే తప్పకుండా చేస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేము యిచ్చిన కాయితము ఒకటి. మీరు చెప్పినది ఇంకో విధంగా ఉంది. మేము చెప్పింది నిజమని తేలితే సస్పెండు చేయాలి.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- తప్పకుండా మీకు వివరాలు సెన్సెస్ బుక్ చూసి చెపుతాము. మీకు డీటేల్స్ పంపిస్తాము.

## స్వల్ప వ్యవధి ప్రశ్న

నెం. 9038-(టి)- సర్వశ్రీ సిహెచ్ రాజిరెడ్డి, డి. రాజగోపాల్, కట్టా వెంకట నరసయ్య, ఎస్. వెంకట వీరయ్య, కుంజ బొజ్జి, టి. చెంచయ్య:- గౌరవనీయులైన మార్కెటింగు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) వరంగల్లు జిల్లా, జనగాం, వ్యవసాయ మార్కెటు కమిటీ వార్షిక ఆదాయం, ఖర్చుచేసిన మొత్తం మరియు పనివారిగా అయిన మొత్తం వివరాలు తెలియచెస్తారా;

(ఆ) చేపట్టిన పనులను పూర్తిచేయడానికి ముందె పెద్ద మొత్తంలో సొమ్మును డ్రా చేసిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా; ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి;

(ఇ) వ్యవసాయ మార్కెటు కమిటీకోసం భూమిని కొనుగోలు చేయడంలో లక్షల రూపాయలమేరకు అవకతవకలు జరిగిన విషయం వాస్తవమేనా; అయితే, విచారణ జరిపి, నిందితులపై చర్యతీసుకోవడం జరుగుతుందా;

(ఈ) మార్కెటు కమిటీ ఛైర్మను 1997 నుండి నెలకు రూ. 11,000/- ల మొత్తాన్ని అక్రమంగా డ్రా చేసిన విషయం వాస్తవమేనా; చిన్న మార్కెటులో డ్రాచేసిన మొత్తాన్ని తిరిగి రాబట్టడం జరుగుతుందా;

(ఉ) చిన్న మార్కెట్లులో ఆ విధంగా డ్రాచేయడానికి అవకాశం ఇచ్చిన అధికారిపై చర్యతీసుకోవడమవుతుందా?

మార్కెటింగు శాఖమంత్రి (శ్రీ వై. ఎల్లారెడ్డి):- (అ) 1998-99 సంవత్సరానికి 1999, ఫిబ్రవరి వరకు జనగాం, వ్యవసాయ మార్కెటు కమిటీ ఆదాయం రూ. 33.10 లక్షలు. ఈ క్రింది పనులను చేపట్టడమయింది. వాటికెదురుగా చూపిన మొత్తాలను ఖర్చు చేయడమయింది.

| | పని | మంజూరుచేసిన మొత్తం (రూ. లక్షలలో) | ఖర్చుచేసిన మొత్తం రూ. లక్షలలో) |
|---|---|---|---|
| 1. | కాంటీను నిర్మాణంకోసం. | 1.50 | 1.50 |
| 2. | బార్బెడ్ వైరు ఫెన్సింగును వేయడం కోసం. | 0.50 | 0.50 |
| 3. | భూసార పరీక్షా ప్రయోగశాల | 2.00 | 2.00 |
| 4. | భవనాల నిర్వహణ. | 2.00 | -- |
| | | 6.00 | 4.00 |

(ఆ) లేదండీ.

(ఇ) లేదండీ. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం, మరియు అడ్వకేటు జనరలు సలహామేరకు పెంచిన భూమి నష్టపరిహారాన్ని చెల్లించడమయింది.

(ఈ) లేదండీ. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెయిర్‌పర్సన్ 1999, జనవరి నుంచి నెలకు రూ. 1,500/- ల గౌరవ వేతనాన్ని, 1997, ఆగస్టునుండి నెలకు రూ. 9000/- కారు కిరాయి ఛార్జిలను డ్రాచేస్తున్నారు.

(ఉ) ఈ ప్రశ్నకు తావులేదు.

11.00 ఉ. శ్రీ సిహెచ్ రాజిరెడ్డి (జనగామ):- అధ్యక్షా, జనగాం, వ్యవసాయ మార్కెటు కమిటీలో ఇప్పుడు ఉన్న పాలక మండలి వ్యవసాయ కమిటీకి సంబంధం లేకుండా పెద్ద మొత్తంలో ఖర్చుచేసిన వివరాలు కోరినాను. మంత్రిగారు చాలా టెక్నికల్‌గా నాలుగు పనులకు 6 లక్షల రూపాయలకు, 4 లక్షల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు. పనులుజరగకుండా జరిగాయని చెప్పారు. ఆ సమాచారం నా దగ్గర ఉన్నది. వారిప్పైన ఏమి చర్య తీసుకొంటారని అడిగాను. దానికి సమాధానం చెప్పలేదు. 1995లో ఒకసారి పనులకు లింక్ రోడ్డుకు అనుమతి ఇచ్చారు. కాని 1998 వరకు ప్రభుత్వం ఇచ్చింది 22 లక్షల రూపాయలు, 30 లక్షల రూపాయలప్పైన ఖర్చుచేశారు. ఎన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయి దానికి సమాధానం చెప్పలేదు. వ్యవసాయ మార్కెటు కమిటీ కోసం భూమిని కొనుగోలు చేసే విషయంలోఎకరానికి 4 వేల రూపాయలు చొప్పున 1985 నుంచి ఇప్పటివరకు ఎన్ని ఎకరాలు కొన్నారు? దానికి డబ్బు ఎంత ఖర్చుచేశారు? దానికి సంబంధించిన వివరాలు నా దగ్గర ఉన్నాయి. మార్కెటు కమిటీ పరిధి నా నియోజకవర్గంలో 30 కిలో మీటర్లు లేదు. రైతులకు సేవచేస్తామని జనగాం మార్కెటు కమిటీ వారు కారు కిరాయికి అని నెలకు 9 వేల రూపాయల్లు డ్రా చేసుకొనే అవకాశాన్ని ఇచ్చారు. కాని వారికి సొంతకారు ఉన్నది. అది కిరాయిది,

కాదు. జనగాం మార్కెటు కమిటీ వున్నది దానిమీద సెంకు 9 వేల రూపాయల చొప్పున డ్రా చేసుకొంటే రెండు సంవత్సరాలుగా 2.5 లక్షల రూపాయలు డ్రా చేసుకుని తింటున్నట్టుగా ఉన్నది. ఇది ఏ విధంగా రైతులకు సేవచేసే అవకాశం వున్నదో సమాధానం చెప్పాలి. దీనికి సంబంధించిన వివరాలు అన్నీ నా దగ్గర ఉన్నాయి.

శ్రీ వై. ఎల్లారెడ్డి:- అధ్యక్షా, ఈ జనగాం మార్కెటు కమిటీలో పనులు కాకుండానే ఒక్కప్పైసా కూడా పేమెంటు జరగలేదు. నా దగ్గర 4 సంవత్సరాలకు సంబంధించిన వివరాలు ఉన్నాయి. 1995-96 లో పనుల కోసం 7 లక్షల 25 వేల రూపాయలు, లింక్ రోడ్డుకి 13 లక్షల 78 వేల రూపాయలు, మొత్తం 21.3 లక్షల రూపాయలు. 1996-97 లో పనుల కోసం 4.67 లక్షలు, లింక్ రోడ్డుకు 2.95 లక్షలు రూపాయలు 1997-98 లో పనులు ఏమీ చేపట్టలేదు. లింక్ రోడ్డు చేపట్టలేదు. 26.29 లక్షల రూపాయలు ల్యాండ్ కాంపెన్సేషన్ క్రింద పేమెంటు చేయడం జరిగింది. 1998-99 లో 2.58 లక్షలు వర్కుల కోసం ఖర్చు పెట్టాము. మిగతా ల్యాండ్ కాంపెన్సేషన్ ఎమౌంటు 10 లక్షల 29 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. 1985లో మార్కెటు కమిటీకి ల్యాండ్ కావాలని చెప్పి 20.16 ఎకరాలు ఎక్వైర్ చేయడం జరిగింది. అప్పుడు ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసర్ ప్రతి ఎకరానికి 4,250/- రూపాయలు ఫిక్సు చేయడం జరిగింది. కానీ భూమి యజమానులు ఓ.పి. 24/1987లో వాళ్ళు సబార్డినేటు జడ్జి కోర్టులో కేసు పెడితే ప్రతి ఎకరానికి 85 వేల రూపాయలు ఫిక్స్ చేయడం జరిగింది. ఆ తరువాత అగ్రికల్చర్ మార్కెటు కమిటీ అపీల్ నెం. 1514/89 ద్వారా హైకోర్టులో అపీలు చేసుకోవడం జరిగింది. హైకోర్టులో లోయర్ కోర్టు తీర్పును ధృవపరుస్తూ 31.7.96 ప్రతి ఎకరాకు 85 వేల రూపాయలు నిర్ణయించి చేయడం జరిగింది. తరువాత సుప్రీమ్ కోర్టులో అపీలు చేద్దామని మార్కెటు కమిటీ అనుకొంటే స్టాండింగ్ కౌన్సిల్, అడ్వకేటు జనరల్ ఇది ఫిట్ కేసు కాదు కాబట్టి మీరు సుప్రీం కోర్టుకు పోవద్దు, పేమెంటు చేయమని చెప్పారు. కాబట్టి వారికి పేమెంటు చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, మార్కెటు కమిటీ వాళ్ళు ఇచ్చిన వివరాలు అన్నీ మీకు పంపిస్తాను. స్టేటు కమీషనర్ పర్మిషన్ ఇచ్చింది. 24 లక్షల రూపాయలు. ఈ రోజు వరకు 30.35 లక్షల రూపాయలు డ్రా చేశారు. ఎవరి పర్మిషన్‌తో డ్రా చేశారు. మొత్తం పనుల వివరాలు తమరి దగ్గరికి పంపిస్తాను పరిశీలించండి.

Mr. Speaker:- It is not a general question.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, ఇ.ఇ. చెప్పిన వినకుండా పనులుజరగకుండానే డబ్బు దుర్వినియోగం జరిగింది. దీనమీద విచారణ జరిపించి పూర్తిగా ఏ విధంగా రికవరి చేస్తారు అనేది నా ప్రశ్న. ఈ పాయింటును నోటు చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఎకరానికి 85 వేల రూపాయలు చొప్పున హైకోర్టు డిసైడ్ చేసిందని చెప్పారు. 26 లక్షల రూపాయలు పే చేయమని జడ్జిమెంటులో వచ్చిందని చెప్పారు. దాని ప్రకారం ఫిబ్రవరిలో 26 లక్షల రూపాయలు పే చేశారు. తిరిగి డిసెంబరులో 10 లక్షల రూపాయలు పే చేశారు.

హైకోర్టు తీర్పుకు భిన్నంగా 10 లక్షల రూపాయలు ఏ పద్ధతి ప్రకారం పే చేశారు. ఎకరానికి 85 వేల రూపాయల చొప్పున లెక్కవేస్తే 17 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. ఇంటరెస్టుతో కలుపుకొని దానిని 26 లక్షల రూపాయలు చేశారు. మొత్తం 39 లక్షల రూపాయలు ఆ భూమి మీద ఇవ్వడం జరిగింది. దీనిమీద చాలా దుర్వినియోగం జరిగింది. దీంట్లో చాలా చేతులు మారినాయి ఇది నేను ప్రూవ్ చేస్తాను. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో అధ్యక్షులకు గౌరవ వేతనం ప్రకటించారు. కానీ ఈ ముఖ్యమంత్రిగారు ఆనరోరియం క్రింద నెలకు 1500/- రూపాయలు నిర్ణయించారు. సొంత కారు ఉన్నప్పుడు 2.5 లక్షల రూపాయలు డ్రా చేయడానికి అధికారం ఇచ్చారు. ఈ జి.ఓ.ను రద్దు చేస్తారా? లేదా? రైతుల సొమ్మును దోచుకొని తింటున్నారు. మొత్తం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను వైస్ ప్రెసిడెంటు, అధ్యక్షులను చేసి మార్కెటు కమిటీకి వచ్చే సొమ్ము అంతా కార్యకర్తలకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ జి.ఓ.ను రద్దు చేసి మార్కెటు కమిటీలను రక్షించవలసిన అవసరం ఉన్నది. పర్మిషన్ చేపట్టకుండా లింక్ రోడ్లు అన్నిటి మీద విచారణ జరిపించి దోషులపైన చర్య తీసుకోవాలి. డబ్బులు చాలా చేతులు మారినాయి. నేను ప్రూవ్ చేస్తాను. ఈ 3, 4 అంశాల మీద మంత్రిగారిచేత సమాధానం చెప్పించాలి.

శ్రీ వై. ఎర్రారెడ్డి:- అధ్యక్షా, మంజూరు ఇచ్చిన దానికంటె ఒక్క పైసాకూడా ఖర్చు కాలేదు. వడ్డీతో కలుపుకొని 36.58 లక్షల రూపాయలు పేమెంటుచేశాము. హైకోర్టు చెప్పింది కాబట్టి ఆ విధంగా పేమెంటు చేయడం జరిగింది. ఎక్కడైనా నక్సలైట్సు ప్రాంతం ఉంటే అక్కడ మార్కెటు కమిటీ ఛైర్మన్‌లు చెక్‌పోస్టులు పరిశీలించడానికి అదే విధంగా మార్కెటు కమిటీ యొక్క సబ్ యార్డ్సు పరిశీలించడానికి కారు అద్దెకు తీసుకోడానికి నెలకు 9 వేల రూపాయలు అనుమతి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన విధంగా ఛైర్‌పర్సన్‌గారు కారు అద్దెకు తీసుకోడానికి అనుమతి ఇవ్వడం జరిగింది. ఈ జనవరినుంచి ఛైర్ పర్సన్‌కి ఆనరోరియం క్రింద 1500/- రూపాయలు డ్రా చేస్తున్నారు. ఆ ప్రకారంగా 10,500/- రూపాయలు డ్రా చేస్తున్నారు. ఒక్క నయాపైసా కూడా ఎక్కువ డ్రా చేయలేదు.

11.10 ఉ.

శ్రీ డి. రాజగోపాల్:- స్పీకర్ సర్, ఇది చాలా ముఖ్యమైన అంశం. సుమారు రూ. 50 లక్షల అవినీతి ఇందులో ఉంది. సి.ఎం.గారు అవినీతిని కంట్రోల్ చేస్తామని చెబుతున్నారు. మా రిక్వెస్టు ఏమిటంటే జనగాం మార్కెట్ కమిటీలో పనుల సందర్భంలో కానీయండి, భూములు ఎక్వయిర్ చేసే సందర్భంలో కానీయండి రూ. 50 లక్షల వరకు మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ కాని, టి.డి.పి.లో ఉన్నటువంటి వారు కాని అవినీతి చేశారు. మేము ప్రూవ్ చేస్తాము. మీరు వెంటనే ఒక సీనియర్ అధికారి చేత ఎంక్వయిరీ చేపిస్తారా? నెలకు రూ. 9000 వాడుకోవచ్చని మీరు జి.ఓ. ఇచ్చారు. అవినీతి అంతం చేస్తామని సి.ఎం.గారు చెబుతున్నారు. అటువంటప్పుడు ఆ జి.ఓ. ఎందుకు ఇచ్చారు? మార్కెట్ కమిటీ ఛైర్మన్ రూ. 9000 వాడుకోవచ్చని ఎందుకు ఇచ్చారు? మా విజ్ఞప్తి ఏమంటే ఇప్పటికైనా సరే ఆ జి.ఓ.ను రద్దుచేయండి. వాడుకున్న ఎమౌంట్ రికవరీ చేయండి. మీరు ఒప్పుకోకపోతే హౌస్ కమిటీ వేయండి మేము నిరూపిస్తాము,

మావద్ద ఆధారాలు ఉన్నాయి, జీ.ఓ. కాపీస్ మావద్ద ఉన్నాయి. సి.ఎం.గారు దీనిపై రియాక్ట్ కావాలి. సి.ఎం గారు అవినీతి కంట్రోల్ చేస్తామంటున్నారు, రూ. 50 లక్షలు అవినీతి అక్కడ జరిగింది. దానికి అధికార పక్షంవారు బాధ్యత వహించాలని చెబుతున్నాను.

శ్రీ వై. ఎల్లారెడ్డి:- అధ్యక్షా, నయాపైసా కూడా దుర్వినియోగం జరగలేదు. కారు కోసం రూ 1,500 ఇచ్చి హైర్ చేసుకోమని జీ.ఓ. నెం. 811 ఇవ్వటం జరిగింది. ఆ జీ.ఓ. ప్రకారమే ఛైర్‌పర్సన్‌గారు డ్రా చేసుకున్నారు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సర్, జీ.ఓ. 811ను ఆగస్ట్ 1, 1997లో ఇచ్చారు. జనగాం మార్కెట్ కమిటీ పరిధి చాలా చిన్నది, ఎటు పోయినా సుమారు 30 కిలోమీటర్ల వరకు మాత్రమే ఉంటుంది. రోజూ 100 కిలోమీటర్లు తిరిగినా తిరగకపోయినా లెక్కలు వ్రాసుకుని నెలకు రూ 9000 వరకు డ్రా చేసుకోమని అధికారం ఇచ్చేవిధంగా ఈ జీ.ఓ. ఉన్నది ఇది ఎంత దౌర్భాగ్యం అంటే మార్కెట్ కమిటీలు ఆదా చెయ్యాలి, రైతులకు ఏదైనా వసతులు సమకూర్చాలి, ఏదైనా ఛైర్‌పర్సన్ అనేవారు నిరాడంబరంగా పనిచెయ్యాలి గాని మరోరకంగా కాదు. మంత్రిగారు పెద్దలు, ప్రభుత్వం ఏవిధంగా ఈ తప్పుడు జీ.ఓ. ఇచ్చిందో అర్థం కావటం లేదు. అవినీతిని సమర్థించటం మంచిది కాదు. ఏయే అవినీతి కార్యక్రమాలు మార్కెట్ కమిటీల్లో జరుగుతున్నాయో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, ఆ జీ.ఓ.ను రద్దుచేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, 'సి.' ప్రశ్నకు జవాబుగా చెప్పండి, హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం అడ్వకేట్ జనరల్ సలహామేరకు పంచిన భూమికి నష్టపరిహారాన్ని చెల్లించటం అయినది ఏలేరు స్కాములో చూశాము.

మిస్టర్ స్పీకర్.- ఏలేరు స్కాముకు దీనికి సంబంధం ఏమిటి?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- తప్పుంటే ఏమైనా చేయండి. హైకోర్టు ఒకసారి డెసిషన్ ఇచ్చిన తరువాత మళ్లా అడ్వకేట్ జనరల్ సలహా ఎందుకు తీసుకున్నారు? సుప్రీంకోర్టుకు అప్పీలుకు పోవాలిగాని అడ్వకేట్ జనరల్ సలహా ఎందుకు తీసుకున్నారు. ఏలేరు స్కామ్‌లో ఇది క్లియర్‌గా ఉంది క్రింది కోర్టులో 100 చెట్లని ఉంటే హైకోర్టులో 1000 చెట్లని వచ్చింది. ఇది కూడా అదేవిధంగా వచ్చింది. ఎక్కువ కాంపెన్‌సేషన్ ఎందుకు ఇవ్వటం జరిగింది. దీనిమీద మీరు సుప్రీంకోర్టుకు ఎందుకు అప్పీలుకు వెళ్లలేదు. రూ. 9000 చెల్లించే మార్కెట్ కమిటీలు జనగాం కాకుండా మరెన్ని ఉన్నాయి? ఆ కమిటీ ఛైర్మన్‌లకు కూడా కార్లు ఎలౌ చేశారా? లేక రూ. 9000 ఈ ఒక్క దానికే ఇచ్చారా? ఇస్తే ఎందుకు ఆ విధంగా ఇవ్వవలసి వచ్చింది? రైతులపైన పన్నులు వేసి మార్కెట్‌ను డెవలప్‌చేయాలని, రైతులను డెవలప్ చేయాలని ప్రయత్నించాలిగాని మొత్తం డబ్బు ఛైర్మన్‌లకు ధారాదత్తం చేస్తే ఎట్లా?

శ్రీ కె. సుబ్బరాజు:- ఆ మార్కెట్ ఆదాయం కేవలం రూ. 35 లక్షల వరకు మాత్రమే ఉంటుంది. ఇందులో ప్రత్యేకంగా ఒక విషయం స్పష్టంగా కనపడుతోంది. కొంత మంది ఛైర్మన్‌లను కాపాడటం కోసం ప్రభుత్వం ప్రత్యేకమైన జి.ఓ.లను ఇస్తున్నది. ప్రభుత్వానికి ఆదాయం లేదని చెబుతూ ఏ చిన్న సమస్య వచ్చినా ఈరోజు రకరకాలైన పద్ధతిలో ఆంక్షలు విధిస్తున్నారు. అయితే ఈనాడు ఛైర్మన్‌ల కొరకు సుమారు రూ. 9000 నెలకు వినియోగించుకునే పద్ధతిలో ప్రత్యేకంగా జి.ఓ. ఇష్యూ చేశారు. గౌరవ మంత్రి వర్యులు సమాధానంలో చెక్‌పోస్టులు వెరిఫై చేయడం కోసమని చెప్పారు. రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని మార్కెట్ కమిటీలకు ఈ రకమైన పద్ధతులే అవలంబిస్తున్నారా లేక కొన్ని ప్రాంతాలలో మాత్రమే చేస్తున్నారా? సుమారు 39 కిలోమీటర్లు మాత్రమే దాని పరిధి. 2,500 కిలోమీటర్లు కవర్ చేయటం కోసం అని జి.ఓ.లో మెన్షన్ చేయటం జరిగింది. కేవలం అధికార పక్షానికి చెందినవారే ఛైర్మన్లుగా, మెంబర్లుగా కొనసాగే పద్ధతి అక్కడ ఉంది కాబట్టి వారి అవసరాలకొరకు ప్రత్యేకమైన జి.ఓ.లు చేశారు. రైతులు ఉపయోగించుకోవాల్సిన నిధులు ఛైర్మన్లు దుర్వినియోగం చేయటం సరైనదా? దీనిని నివారించటానికి కావలసిన చర్యలు తీసుకోమని కోరుతున్నాను.

డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- మంత్రిగారు సమాధానంలో నక్సలైట్ ప్రాంతాలలో ఉన్న మార్కెట్ కమిటీలకు మాత్రమే ఈ సౌకర్యం కల్పించామని చెప్పారు. జి.ఓ. 811లో అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, జనగాం, వరంగల్ డిస్ట్రిక్ట్ అని స్పెసిఫిక్‌గా ఉంది. వారు సమాధానంలో నక్సలైట్ ప్రాంతాలన్నీ అని చెప్పారు. దయచేసి ఇచ్చిన తప్పుడు జి.ఓ. విత్ డ్రా చెయ్యాలి. ల్యాండ్ ఎక్విజిషన్ క్రింద సుమారు 32 లక్షలు చెల్లించారు. ఏలేరు స్కాంలో జరిగిన విషయం తమకు తెలుసు. ఎందుకు సుప్రీంకోర్టులో డిలే కండొనేషన్ పిటిషన్ వెయకుండా అడ్వకేట్ జనరల్ ఒపీనియన్ ప్రకారం పోయారు? ఇప్పుడైనా సుప్రీం కోర్టులో అప్పీలుకు పోండి. రూ. 50 లక్షల వరకు నిధులు దుర్వినియోగం అయ్యాయి. వారు రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి కాబట్టి ప్రత్యేకంగా ప్రభుత్వం ఈ జి.ఓ. ఇష్యూ ఇచ్చారు. ఆమె తెలుగుదేశం పార్టీలో ముఖ్యమైన వ్యక్తి కాబట్టి రూ. 32 లక్షలు ల్యాండ్ ఎక్విజిషన్ కాంపెన్‌సేషన్ ఆర్డర్ ఇచ్చారు. దయచేసి ఈ రెండు విషయాల మీద విచారణ చేపిస్తారా?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- మన హౌస్‌లో బాధ్యత కలిగిన ఒక శాసనసభ్యుడు తాను ఋజువు చేస్తానని చెబుతూ జనగాం మార్కెట్ కమిటీకి సంబంధించి కొన్ని ఎలిగేషన్స్ పెట్టారు. అధ్యక్షా, వారు ఋజువుకోసం సిద్ధం కావాలి. ఇరెగ్యులర్‌గా జి.ఓ. ఇచ్చారని చెబుతున్నారు, అన్ని ప్రాంతాలలో ఇటువంటి జి.ఓ.లు ఇవ్వలేదు, నక్సలైట్ ప్రాంతాలలోని మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్లకే ఇచ్చామని చెబుతున్నారు. దయచేసి దానిని పరిశీలన చేయ టానికి, ఇర్రెగ్యులర్‌గా ఇస్తే విత్‌డ్రా చేయటానికి ప్రయత్నం చేయాలి. ఆదాయం తక్కువ, ఖర్చు ఎక్కువగా అక్కడ పరిస్థితి తయారైనది. ల్యాండ్ ఎక్విజిషన్ రూ. 34 లక్షలకు చేశామన్నారు. ఇందులో జరిగిన ఇర్రెగ్యులారిటీస్ కరెక్ట్ చెయటానికి సుప్రీంకోర్టుకు పోవటం ద్వారా ప్రయత్నం చేస్తారా? సభ్యుల సేవలను ఉపయోగించుకునే విధంగా అవసర మైతే హౌస్ కమిటీ వెయండి. మీకు ఇష్టం అయిన వారిని సభ్యులుగా వేయండి, ఒక

వారం రోజులలోపల జనగాం వెళ్ళాల్సాము. దానికి సరైన సమాధానం రాబట్టడం కోసం ప్రయత్నం చేయాలి. ఇక్కడ అన్యాయం జరిగిందనేది తెలుస్తోంది. ప్రభుత్వం దయచేసి పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య:- మార్కెట్ వ్యవస్థ అనేది ఎప్పుడో ఏర్పడింది. ఉపాధి కల్పిస్తూ సేవ చేయాల్సిన ఈ మార్కెట్ కమిటీల్లో రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆదాయినిక మించి జీతాలు ఇస్తే ఏమవుతాయి? ఈ పద్ధతి ఎక్కడా లేదు. అలవెన్సుల పేరుతో 2,000 కిలోమీటర్లు సుమారుగా తిరగాలని ఉంది, అది ఎక్కడా కూడా అమలుజరగటం లేదు. ప్రత్యేకంగా జి.ఓ. ఎందుకు ఇచ్చారు? రాష్ట్రంలో మార్కెట్ కమిటీలు రైతులకు సేవ చేయటం కోసం, లింక్ రోడ్ల నిర్మాణం కోసం మొదలైన కార్యక్రమాలకొరకు ఏర్పడ్డాయి. ఈ డబ్బును కార్లలో తిరగటం కోసం, మరొకదాని కోసం ఖర్చు చేయటం ఎంతవరకు సబబు? జి.ఓ. కూడా తమకు పంపిస్తాను. ప్రత్యేకంగా జనగాం కోసం ఇది ఇష్యూ చేశారు. దీనిని రద్దుచేయాలి.

శ్రీ వై. ఎల్లారెడ్డి:- అధ్యక్షా, నేను ముందే స్పష్టంగా చెప్పాను. గౌరవ సభ్యులు కోదండరెడ్డిగారు, జనార్ధన్‌రెడ్డిగారు, రవీంద్రారెడ్డిగారు, నాగేశ్వరరావుగారు, వెంకట వీరయ్యగారు వీరందరూ కూడా ఈ ప్రశ్న వేశారు. ఎక్కడైతే నక్సలైట్స్ ప్రభావం ఎక్కువగా ఉన్నదో అక్కడ మాత్రమే ఇండివిడ్యువల్‌గా ఏ ఛైర్‌పర్సన్ అయితే తమకు ఈ కారు సౌకర్యం కావాలని కోరతారో వారికి మాత్రమే ఇవ్వటం జరిగింది. కేసెస్ అన్ని విధాల స్టడీ చేసిన తరువాత ఇవ్వటం జరుగుతోంది. 6 మార్కెట్ కమిటీల ఛైర్మన్లకు నక్సలైట్ ప్రాంతాలలో ఉన్నవారికి మాత్రమే ఇవ్వటం జరిగింది. ప్రతి ఒక్కసారి ఇండివిడ్యువల్ జి.ఓ. జారీచేయటం జరిగింది.

11.20 ఉ. తరువాత, 36 లక్షలు ఎందుకు పేమెంట్ చేశారని అడిగారు. సుప్రీంకోర్టులో ఎందుకు అప్పీల్ చేయలేదని కూడా అడిగారు. నేను స్పష్టంగా ఇంతకుముందే చెప్పాను. స్టాండింగ్ కౌన్సిల్ సలహా ప్రకారం, అడ్వకేట్ జనరల్ సలహా ప్రకారం ఈ కేసు సుప్రీంకోర్టుకు అప్పీల్ చేయడానికి ఫిట్ కాదని ఆ మేరకు అప్పీల్ చేయలేదు. ఇంటరెస్ట్‌తో సహా పే చేయమని హైకోర్టు ఉత్తర్వులివ్వడం వల్ల రూ. 36.58 లక్షలు పేమెంట్ చేయడం జరిగింది. నిధుల దుర్వినియోగం కాలేదు. అడ్వాన్స్‌గా పేమెంట్ చేయలేదు. గౌరవ సభ్యుల దగ్గర అటువంటి సమాచారమేదైనా ఉంటే తప్పకుండా దానిమీద విచారణ చేయించి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- మేము ప్రూవ్ చేస్తాము సర్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అప్పీల్ చేయలేదు సార్.

మిస్టర్ స్పీకర్:- అడ్వకేట్ జనరల్‌గారి సలహా మేరకు అప్పీల్ చేయలేదని అంటున్నారు కదా.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, హైకోర్టు ఎకరాకు రూ. 85,000/-ల చొప్పున ఇవ్వమని ఉత్తర్వులిచ్చింది. 20 ఎకరాలకు రూ. 17 లక్షలు మాత్రమే అవుతుంది. ఇంటరెస్ట్ లో రూ. 26 లక్షలు పేమెంట్ చేశామని చెబుతున్నారు. మళ్లీ అడ్వకేట్ తో కుమ్మక్కై డిసెంబర్ లో రూ. 10 లక్షలు తీసుకున్నారు. 1989లో కొంత డ్రా అయింది. ఎంతో డబ్బు పోతుందని, ఎంక్వయిరీ చేయించమంటే అంతా సాఫీగా ఉందని చెబుతున్నారు. మా మార్కెట్ కమిటీలో 9 లక్షల రూపాయలను వారి కార్యకర్తలకు దోచిపెట్టడానికి ఖర్చు పెట్టారు. మీకు నిజాయితీ ఉంటే నిస్పార్థంగా పనిచేయమంటున్నాము. ఆ జి.ఓ.ను ఒకసారి చదివి వినిపిస్తాను. సర్- డెయిలీ వంద కిలోమీటర్ల చొప్పున 25 రోజులు కంటిన్యూగా వాడుకొని 2500 కిలోమీటర్లు తిరగమంటూ ఆ కారుకు ఈ డబ్బు పే చేయమన్నారు. రోజూ వంద కిలోమీటర్లు తిరగడానికి ఆ మార్కెట్ పక్కన లేకపోతే ఎక్కడ తిరిగి వస్తారు. ఎక్కడ మీటింగ్ పెట్టారో వెరిఫై చేయడానికి ఒక కమిటీని వేయమనండి. ఆ కారు కిరాయి కారు కాదు. సొంత కారు. ఆమె పేరటి కూడా కాదు రవిపేరలో. రైతుల సొమ్మును వారి కార్యకర్తలకు దోచిపెట్టడానికి ఈ విధంగా ఇచ్చారు. ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి కార్యకర్తలు ఈ డబ్బు దోచిపెట్టడానికి మాత్రమే ఈ విధంగా జి.ఓ. ఇచ్చారు. మీకు నిజాయితీ ఉంటే దయచేసి ఈ జి.ఓ.ను క్యాన్సిల్ చేయండి. దీనిపైన విచారణ చేయించండి. మీ నిజాయితీ అప్పుడు తెలుస్తుంది.

శ్రీ వై. ఎల్లారెడ్డి:- అధ్యక్షా, ఆమె ఒక మహిళా ఛైర్ పర్సన్ అని చెప్పి ఆమెకు నక్సలైట్ థ్రెట్ ఉందని ప్రత్యేకంగా ప్రత్యేక పరిస్థితులలో ఆమెకు కారు ప్రొవైడ్ చేయడం జరిగింది. హైర్ ప్రాతిపదికన ఆ కార్ ప్రొవైడ్ చేశాము. భూమి కాంపెన్సేషన్ విషయంలో ఏమీ అవకతవకలు జరగలేదు. హైకోర్టు ఆదేశాలమేరకు పేమెంట్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు ఇందులో ఏదైనా అవకతవకలు జరిగాయని ఆధారాలు ఇస్తే ఒక సీనియర్ ఆఫీసర్ తో ఎంక్వయిరీ చేయించి తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- మేము రుజువు చేస్తాం సార్.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- ఆ జి.ఓ.ను ఉపసంహరించుకోవాలి.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఒక చిన్న సబ్ మిషన్ సర్. There are two aspects in this regard. One is, regarding Land Acquisition matter. Another is 1.8.1997లో హైర్ ఛార్జెస్ క్రింద రూ. 9,000/- లు తీసుకోవాలనిన్నీ, 2500 కిలోమీటర్లు తిరగాలనిన్నీ, అది కూడా 2500 కిలోమీటర్లలోపే ఉండాలనే జి.ఓ. ఇష్యూ చేయడం జరిగింది. భారతదేశంలో ఇటువంటి జి.ఓ. ఇచ్చిన ప్రభుత్వం ఉండదు. నేను మనవిచేసేదేమంటే it is a misuse of power. It is a misappropriation of money. Why did the Government not take action to supersede that Committee or remove the Committee? Even though the Advocate General gives advice, the Government has got the

power to overrule that advice and go in appeal to the Supreme Court. But the Government did not take any action, in that regard. ఈ రెండు యాస్పెక్ట్సుకు సరియైన సమాధానం చెప్పాలి. సూపర్‌సీడ్ చేయ వానికి షోకాజ్ నోటీసు ఇవ్వండి. దానిని ఇమ్మీడియట్‌గా క్యాన్సిల్ చేయమని మనవిచేస్తున్నాను.

శ్రీ జె. ఎల్లారెడ్డి:- అధ్యక్షా, తప్పుచేసిన వారిని మా ప్రభుత్వం ఎక్కడ కూడా విడిచిపెట్టదు.

(అంతరాయం)

చిత్తశుద్ధితో చెబుతున్నాను. అక్కడ నక్సలైట్ ప్రభావం ఉంది కాబట్టి ఆ ఛైర్‌పర్సన్ సమర్థవంతంగా పనిచేయడానికి ఈ కారును ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు కేవలం ఆరు మార్కెట్ కమిటీ ఛైర్మన్లకు మాత్రమే ఈ సౌకర్యం కల్పించడం జరిగింది. ఈమె మొట్ట మొదటి మహిళా ఛైర్‌పర్సన్ కాబట్టి ఆమె సమర్థవంతంగా మార్కెట్ కమిటీని డెవలప్ చేయడానికి ఈ కారును ప్రొవైడ్ చేయడం జరిగింది కాని ఇతరత్రా ఏ ఉద్దేశ్యం లేదు. రాజకీయాల గురించి దీనిపైన మేము ఆలోచించలేదు. కేవలం మార్కెట్ కమిటీని డెవలప్ చేయడానికి నక్సలైట్ ప్రభావమున్న ప్రాంతాలలో ఆరుగురికి ఇవ్వడం జరిగింది. ఎవరైనా నక్సలైట్ ప్రభావిత ప్రాంతాలలో ఉన్నటువంటి వారికి కన్సిడర్ చేస్తాము. మిగతా విషయాలు అంటే ల్యాండ్ కాంపెన్సేషన్ విషయంలో క్లియర్‌గా చెప్పాను. రెండుసార్లు చెప్పాను. హైకోర్టు ఆర్డర్సును మనం అమలుచేయాలి. అంతేకాక స్టాండింగ్ కౌన్సిల్ మరియు అడ్వకేట్ జనరల్ ఇద్దరూ సలహా ఇచ్చారు. సుప్రీంకోర్టుకు అప్పీల్ చేయడానికి ఈ కేసు ఫిట్ కాదని చెప్పారు. కోర్టు ఆర్డర్ ప్రకారం విత్ ఇంటరెస్ట్ పే చేశాము. కాబట్టి ఇందులో ఏమీ లేదు. కావాలంటే మేము సీనియర్ ఆఫీసర్ చేత ఎంక్వయిరీ చేయించడానికి సిద్ధంగా ఉన్నాము. వాటిపైన తగిన చర్యలు తీసుకుంటాము.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రేమలతారెడ్డిగారు ఒక సోషల్ వర్కర్. ఆమెను మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా వేయడం జరిగింది. మార్కెట్ కమిటీ ఛైర్మన్ అయిన తరువాత సి.పి.ఐ. పార్టీకి ఆమెతో విభేదాలు వచ్చాయి. ఎమ్మెల్యే శ్రీ రాజిరెడ్డి అందరూ ఆమెను వ్యతిరేకిస్తే ఆమెతోపాటు అందరూ తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.

(అంతరాయం)

అధ్యక్షా, నాకు చెప్పుకోడానికి అవకాశమివ్వండి. ఆయన నా గురించి మాట్లాడారు.

(అంతరాయం)

ఈ ఎమ్మెల్యేగారే ఆమె మీద అవినీతి ఆరోపణలు చేశారు. ఆమె మార్కెట్ కమిటీని డెవలప్ చేసింది.

(అంతరాయం)

ఇదే ఎమ్మెల్యే మీద వారి పార్టీ వారే వ్యతిరేకించారు....

(అంతరాయం)

ఇదంతా కక్ష కట్టి చేస్తున్న ఆరోపణలు....

(అంతరాయం)

11.30 ఉ. శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- వర్ధన్నపేటలో జన్మభూమి కార్యక్రమంలో ఎన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం అయ్యాయో నేను రుజువు చేస్తాను సార్. నేను మార్కెట్‌యార్డు గురించి మాట్లాడుతుంటే, వారు రాజకీయాల గురించి మాట్లాడు తున్నారు. దయాకర్‌రావుగారి నిజాయితీ ఏమిటో నేను నిరూపిస్తాను....

(అంతరాయం)

శ్రీ కె. దయాకర్‌రావు:- సార్, ఆమె మార్కెట్‌యార్డు కమిటీ ఛైర్మన్‌గా ఉంటూ చాలావరకు డెవలప్ చేశారు. జిల్లాలో మంచిపేరు కూడా తెచ్చుకున్నారు. నక్సలైట్లకు ఆమెపై టార్గెట్ ఉంది. వారి యిళ్లను పేల్చేశారు. ఆస్తులను ధ్వంసం చేశారు. మొత్తం వ్యవసాయాన్ని పాడుచేశారు. చాలాసార్లు ఆమెను నక్సలైట్లు బెదిరించారు. ఆమెకు థ్రెట్ ఉందనే ఉద్దేశ్యంతో సి.ఎం.గారిని, మినిస్టర్‌గారిని రిక్వెస్ట్ చేసుకొని రిప్లేస్‌మెంట్ చేసుకున్న తరువాత, అదేవిధంగా మార్కెట్ అభివృద్ధి కోసం కారును యిచ్చారు వ్యక్తిగత కక్షలతో, రాజకీయాలకోసం దీన్ని రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసం? మీకు అంతగా అవసరమనుకుంటే, ఒక సీనియర్ ఆఫీసర్‌ను వేసి ఎంక్వైరీ చేస్తే వాస్తవాలు ఏమిటో తెలుతాయి.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- సార్, నేను జనగాం మార్కెట్ యార్డులో రైతుల సొమ్మును తింటున్నారు, సంబంధిత జి.ఓ. రద్దు చేయండి అని మాట్లాడుతుంటే, మా పార్టీలో ఉన్నవారు రాజీనామా చేసి వాళ్ల పార్టీలో చేరారని చెబుతున్నారు. నిజానికి వాళ్ల పార్టీకి చెందిన సర్పంచ్‌లు రాజీనామాచేసి మా పార్టీలో చేరారు. మీరు కమిటీ వేయండి. అన్ని విషయాలు నిరూపిస్తాను.

(అంతరాయం)

జన్మభూమి కార్యక్రమంలో అధికారులను బెదిరించి, ట్రాన్స్‌ఫర్ చేస్తామని బెదిరించి కొన్ని కోట్ల రూపాయలను దుర్వినియోగం చేశారు. వర్ధన్నపేటలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో జరిగిన పనులపై ఒక కమీషన్ వేయండి. అక్కడ జరిగిన అవకతవకలన్నింటినీ ప్రూవ్ చేస్తాను. అని ప్రూవ్ కాకపోతే నేను ఈ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తాను.

Mr. Speaker:- I don't permit other than the listed questions. You cannot speak whatever you want.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- అధికారులను ట్రాన్స్‌ఫర్ చేస్తామని బెదిరించి ఎం అమౌంట్ ఎక్సెస్ కోట్ చేయమని అడిగారో నేను ప్రూవ్ చేస్తాను. దయచేసి మీరు యిచ్చి జి.ఓ.ను రద్దు చేయండి, ఈ జి.ఓ.ను నేను అంగీకరించను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సార్, యిక్కడ రెండు విషయాలున్నాయి. మినిస్టర్‌గారు చాలా క్లియర్‌గా సమాధానం చెప్పారు, ఒక మహిళను మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా తీసుకున్నాం, ఆ విధంగా తీసుకున్న సందర్భాలు చాలా తక్కువగా ఉన్నాయి. రాష్ట్రంలో మహిళలను మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లుగా ఎక్కువ సంఖ్యలో తీసుకోలేకపోయాం. ఇద్దరినో, ముగ్గురినో ఆ విధంగా ఛైర్మన్‌లుగా వేశాం. ఈరోజు వారంతా వెహికిల్ గురించి అడుగుతున్నారు, ప్రభుత్వ పాలసీ ఏమంటే, వెహికల్స్ కొనకూడదనే నిర్ణయం తీసుకున్నాం. ఇంతకుముందైతే మార్కెట్ యార్డ్‌లో ప్రతి ఒక్కరు గవర్నమెంట్ వెహికలను తీసుకోవడం జరిగింది. ఒక వెహికిల్ ఒక కిలోమీటర్ రన్ చేస్తే రూ. 12 లు ఖర్చు అవుతుంది, కాబట్టి కాంట్రాక్ట్ క్రింద తీసుకోమని కొంతమంది ఛైర్మన్లకు చెప్పాం, ఇందులో తప్పు లేదనుకుంటాను, అది కూడా తప్పనుకుంటే నేను ఏమీ చెప్పలేను, ఇంతకంటే తక్కువ ఖర్చు అయ్యే విధానం ఏదైనా ఉంటే చెప్పండి, దాని ప్రకారం చర్యలు తీసుకుంటాను.

ల్యాండ్స్ విషయం గురించి చెప్పారు, రూ. 36.58 లక్షలకు మొత్తం ఎన్‌హాన్స్ చేసి యిచ్చారు, కోర్టు విషయాలు ప్రతిరోజు నాదగ్గరకు వస్తున్నాయి, సుప్రీం కోర్టుదాకా పోతున్నారు, కాంపెన్సేషన్ పే చేయమంటున్నారు, మళ్లీ కావాలంటే ఫైల్‌ను వెరిఫై చేస్తాను, అందులో ఏమయినా అవకతవకలుంటే తప్పకుండా చర్యలు తీసుకుంటాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- నా నియోజకవర్గం గురించి పట్టించుకోవలసిన బాధ్యత నాకు ఉంది, రైతు సంఘ ఉద్యమాలను నడిపించాను.

మిస్టర్ స్పీకర్:- ఉద్యమాలను చేయడానికి కాదు ఈ అసెంబ్లీ ఉన్నది. I am sorry. You have already taken one hour. What is your point. Tell me finally.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- జనగాం మార్కెట్ యార్డ్‌ను రక్షించే విషయంలో ఒక రైతు సంఘ నాయకునిగా బాధ్యత నాపైన ఉంది, చాలా కాలంగా రైతులకు అన్యాయం జరుగకుండా, వారి ప్రయోజనాలను రక్షించిన వ్యక్తిని, నేను అన్ని విషయాలను ప్రూవ్ చేస్తాను, ఈ మార్కెట్ యార్డ్‌లో, వారి స్వార్థం కోసం, వారి కార్యకర్తలను కాపాడడం కోసం, రోజంతా తిప్పికొడితే 35 కి.మీ. లేని దానిని వంద కిలోమీటర్లుగా చూపించి, కావాలని వారి కార్యకర్తలు డబ్బులు సంపాదించడంకోసం యిచ్చినటువంటి జి.ఓ.ను యిమ్మీడియేట్‌గా రద్దు చేయమని చెప్పండి. రైతుల సొమ్మును రక్షించమని డిమాండు చేస్తున్నాను. తమరి అనుమతితో ఒక విషయం మాట్లాడుతున్నాను, లింక్‌రోడ్ల పనులు కాకుండా అవకతవకలు జరిగిన చోట్ల పెద్ద మొత్తంలో డబ్బులు డ్రా చేశారు, హైకోర్టునుంచి ఏమైనా వచ్చి ఉంటే నాముందు క్లారిఫై చేయండి, నాకున్న ఆధారాలు నాకున్నాయి, ఒక ఎకరానికి రూ. 85 వేలు నష్టపరిహారం క్రింద చూపించి, రూ. 35 లక్షలను ఏవిధంగా ఖర్చు చేశారన్న విషయంపై నాకు డౌట్ ఉన్నది, ఎంక్వైరీ చేసి దాన్ని నిరూపించాలని కోరుతున్నాను, ఎంక్వైరీ వేయడానికి వారికి వచ్చిన భయం ఏమి? దయచేసి ఈ జి.ఓ.ను రద్దు చేయండి ప్రజా సొమ్మును మింగకుండా కాపాడండి, జనగాం మార్కెట్

( * )

యార్డ్ కమిటీని రక్షించండి. ఆ విధంగా వేయకుంటే బాగుండదు. విచారణ కమిటీని వేయండి. మీరు యిచ్చిన జి.ఓ.ను రద్దుచేసి రైతులను కాపాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు నాకు యిన్ఫర్మేషన్ యిచ్చారు. చెకప్ చేస్తాను. ఫైలును తెప్పించుకొని పర్సనల్‌గా వెరిఫై చేస్తాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- జరిగిన అవకతవకలపై కమిటీ వేయండి. ఆ జి.ఓ. 3ను రద్దు చేయండని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రాజిరెడ్డిగారూ, మీరు చెప్పవలసిన గ్రీవెన్సెస్ అన్నీ చెప్పారు. వాటిపై తప్పకుండా యాక్షన్ తీసుకుంటాను.

## ప్రకటన

## శ్రీ పి. మహేందర్‌రెడ్డి అరెస్టు మరియు విడుదల గురించి

Mr. Speaker:- I am to announce to the Hosue that I have received a communication from Metropolitan Sessions Judge, Hyderabad and Assistant Commissioner of Police, Saifabad Division, Hyderabad informing that Sri P. Mahender Reddy, M.L.A., Tandur surrendered on 8.3.1999 to the Metropolitan Sesions Judge, Hyderabad in case No. 110/97 and he was remanded to judicial custody and was kept in Central Prison, Musheerabad. He was later released on bail on the same day.

## సభా కార్యక్రమము

Sri Asaduddin Owaisi:- Speaker Sir, during the 304 Debate yesterday on Fake Currency Notes the Chief Minister while replying said one particular thing. He has gone on record saying that various political parties were involved. He has also mentioned that one person by same Syed Hyder belogns to M.I.M. party.

Mr. Speaker:- You seek only clarification.

Sri Asaduddin Owaisi:- He has gone on record and said that Syed Hyder belongs to M.I.M. party, resident of Mehdipatnam. As far as we are concerned, he has no connection whatsoever with our party. The Chief Minister is a responsible person. How can he make a sweeping remark? He is not a commoner. I request the Chief Minister to take back his words.

Mr. Speaker:- It is under enquiry.

Sri Asaduddin Owaisi:- The Chief Minister is casting as aspersions on our party. Let him withdraw his words. The said Hyder has no connection with us. Just because he is a Muslim, the Chief Minister cannot say like that. It is wrong. We are not even signatory to the 304. The Chief Minister's statement has come in all the newspapers. I request the Chief Minister to take back his words.

Mr. Speaker:- You have also gone on record. It is OK.

11.40 ఉ. Sri P. Ashok Gajapathi Raju:- Chief Minister said that he was a sympathiser. Syed Hyder, Son of Syed Rafuddin, aged 30 years H.No. 10-2-474, Asifnagar, Mehdipatnam, Hyderabad and Occupation - Business, owner of gift and novelties shop, Abids, Hyderabad. The local enquiries made revealed that he is a sympathiser of M.I.M. party. Am I to go to a dictionary to see the meaning of sympathiser?

Mr. Speaker:- Not necessary.

Sri Asauddin Owaisi:- It is wrong to say that he is a sympathiser of our Party. Lal John Basha is also involved. How can he say that? It should be taken out from the record.

Mr. Speaker:- You went on record. It is okay.

(Sri Asaduddin Owaisi and Sri Md. Mumtaz Khan entered the well of the House)

Sri Asaduddin Owaisi:- What proof they have got? How can he say that ie sympathiser of M.I.M.? Let him prove to the House.

Mr. Speaker:- Already enquiry is going on.

Sri Asaduddin Owaisi:- He is not sympathiser of our Party. We have no connection with him. Let them prove so that the whole House will come to know about it.

Mr. Speaker:- It will be done by the investigating agency. You have been given permision to clarify. You have spoken.

Sri Asaduddin Owaisi:- Let them say what proof they have got? How can he attribute motives to us? He is a responsible person. He is the Chief Minister of Andhra Pradesh. Let him say what proof he has got? How can he go on record to say that he is sympathiser of M.I.M.? We have no connection with him.

మిస్టర్ స్పీకర్:- క్లారిఫై చేశారు కదా; ఇంకా ఏమి కావాలి?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- దొంగలను పట్టుకోండి అంటే, మాటిమాటికి కాంగ్రెసు వారు వున్నారు; కమ్యూనిస్టువారు వున్నారు; బి.జె.పి. వారు ఉన్నారు అనడం - ఆ వాదన బాగాలేదు. ఇటువంటి వ్యవహారాలను సమర్థిస్తుందా అనే అభిప్రాయంతో ఉన్నాం. ఇన్‌సర్మేషన్ లేకుండా సింపథైజర్ అనడం ఎంతవరకు సమంజసం? మీరు అర్థంచేసుకోవాలి.

Mr. Speaker:- Today, we do not have any Zero Hour.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇది మంచి పద్ధతి కాదు అధ్యక్షా.

Mr. Speaker:- I am not allowing anything. If you want to stall the Proceedings you stall. You cannot get any answer from the Government. I am sorry. I have given opportunity to clarify.

Sri Asaduddin Owaisi:- Let them clear things. Let them prove.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఎ. సురేందర్‌రెడ్డిగారు కె.ఇ. ప్రభాకర్‌గారి పార్టనర్‌గా వున్నారు....

(అంతరాయం)

Mr. Speaker:- Same subject we will take up today.

Sri Asaduddin Owaisi:- On what ground he said that he is our sympathiser? Let him prove. How can he make a sweeping allegation?

Mr. Speaker:- This is not correct. I am sorry. You cannot waste the time of the House on one issue every day. We have got a number of issues. We cannot spend time only on one issue.

Sri Asaduddin Owaisi:- We have no connection.

Mr. Speaker:- Mr. Owaisi, please resume your seat. Okay. You have clarified. What more you want?

Sri Asaduddin Owaisi:- We have no connection with him.

Mr. Speaker:- Under the rules you have got right to give personal explanation. You have submitted. I am sorry. Please resume your seat. Is it the only issue today? I do not permit anyone. I am sorry. How can you stand like that?

Sri Asaduddin Owaisi:- We are not sympathiser of him. Why have you not arrested him?

Mr. Speaker:- That is why, you have been given permission to clarify. I am sorry. I am not allowing.

Sri Asaduddin Owaisi:- The Hon'ble Chief Minister would not have stated like that.

Mr. Speaker:- I am once again requesting you to take your seat. I am requesting you to take your seats. Please take your seats. I am requesting you to take your seats. This is not correct. Everyday you cannot discuss only one thing. If you do not discuss Agriculture Demand I will close the House. Today I have to complete the Agriculture Demand.

(Interruptions)

You are 294 Members. I am only one peson. Mr. Owaisi, please take your seat.

Sri Asaduddin Owaisi:- The Hon'ble Chief Minister has to take back his word. He is a responsible person. How can he make such a sweeping remark against us?

Mr. Speaker:- Today there is no Zero Hour. At 12° Clock I will take up Agriculture Demand.

Sri Asaduddin Owaisi:- We are in no way concerned with it. How can he say such words? We request you to protect us.

Mr. Speaker:- Go back to your seats.

Sri M. Kodanda Reddy:- Sir....

Mr. Speaker:- Mr. Kodanda Reddy, if this is a common thing I cannot conduct the House. Let us go to the next issue. At 12° Clock I will take up Agriculture Demand.

Sri Asaduddin Owaisi:- You call the Chief Minister. We have not participated in the discussion under 304 yesterday.

Mr. Speaker:- I am sorry. Do not stall the Proceedings.

Sri Asaduddin Owaisi:- If proof is there let him prove.

Mr. Speaker:- I will take up Agriculture Demand at 12° Clock. Mr. Owaisi, do not prolong the issue.

Sri Asaduddin Owaisi:- We are not prolonging. Let the whole House be shown the evidence. Let him prove it.

Mr. Speaker:- You also went on record. It will be proved in the C.B.I. enquiry.

Sri Asaduddin Owaisi:- He is a responsible person. Without any concrete proof he should not have told like that. He is not our Party sympathiser.

Mr. Speaker:- Please resume your seat. You have clarified your position and your party position. Resume your seat. Enquiry is going on.

Sri Asaduddin Owaisi:- What kind of sympathiser is he? This is wrong. He is a responsible person. He is the Chief Minister of Andhra Pradesh. How could he say this?

11.50 ఉ. Mr. Speaker:- You have clarified your position. What more do you want to say?

Sri Asaduddin Owaisi:- Those words must be taken back. We have no connection with that person.

Mr. Speaker:- I have to take action. How can we finish the business? I am sorry. This is not correct.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- వారి పార్టీకి అవమానం జరిగిందని భావిస్తున్నప్పుడు వారికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- అందుచేతనే పర్మిషన్ ఇచ్చానమ్మా. ఆయన క్లారిఫై చేశారు. ఇంకా ఏమిటి? ఆయన ఎవరో వచ్చి చెప్పాలంటె ఇటీజ్ నాట్ కరెక్ట్. నిన్న మీరూ ఉన్నారు. మీ పార్టీ గురించి మీరు చెప్పారు. ఆయన నిన్న లేరు. ఇవ్వాళ పర్మిషన్ ఇచ్చాను. ఆల్‌రెడి మినిస్టర్‌గారు క్లారిఫై చేశారు. ఆయన కూడా బాగా మాట్లాడారు.

Sri Asaduddin Owaisi:- He has gone on record and said that he is a sympathiser of our party.

Mr. Speaker:- I am sorry. I do not permit. He spoke well.

Sri Asaduddin Owaisi:- Let the Hon'ble Chief Minister be called here. We have no connection whatsoever with that person.

Mr. Speaker:- Mr. Owaisi, you are rightly given opportunity and you have rightly said. Please resume your seat.

Sri Asaduddin Owaisi:- What is the meaning of sympathiser? We have no connection whatsoever with that person. Let the entire House know about it.

Mr. Speaker:- Please do not reopen the issue. Please resume your seat. You have clarified your position. You went on record. It will come in the Press tomorrow.

Sri Asaduddin Owaisi:- He is a responsible person. How can he pass remarks against us?

Mr. Speaker:- Whether he is a sympathiser or not it will be proved in the enquiry. You have clarified your position.

I am convening an informal meeting of the B.A.C. and I will discuss with the Floor Leaders. I have to complete the Demands and see that all the demands are passed by this House. Please cooperate with the Chair.

Sri Asaduddin Owaisi:- Let the Hon'ble Chief Minister be called here. We do not know this person. How can any Tom, Dicky and Hary can become our sympathiser?

Mr. Speaker:- You have been given opportunity to clarify your position.

Sri Asaduddin Owaisi:- What proof have they got?

Mr. Speaker:- I request you personally to resume your seat.

Sri Asaduddin Owaisi:- What is this, Sir? Because of their power can they make any remark? It is wrong. Because of their brute majority should they do like this?

Mr. Speaker:- You said so many things which are not good.

Sri Asaduddin Owaisi:- What I have said?

Mr. Speaker:- Shall I show my record? It is not correct. Please resume your seat.

Sri P. Ashok Gajapathi Raju:- Submission, Sir. I have already mentioned that if you want I will read out the dictionry meaning.

Mr. Speaker:- Not necessary. Dictionary is not required.

Sri Asaduddin Owaisi:- I pity his ignorance. I try to educate him.

Mr. Speaker:- Try to solve the issue.

Sri Asaduddin Owaisi:- I can teach him with the help of dictionary.

Mr. Speaker:- You need not refer to dictionary or anything. Please resume your seat. You co-operate with the Chair to take up other business.

Sri Asaduddin Owaisi.- Let the hon'ble Chief Minister be called.

Mr. Speaker:- I do not call any Minister or Chief Minister. Whenever any business is there he will come. I do not call any Member even.

(Interruptions)

How can I compel? I cannot compel as per rules. What is this? You cannot provoke. I am sorry to say that we do now pass bills, demands or anything. We take T.A. and D.A. and go home. That is our duty. We have to take up certain business. Otherwise, people will laugh at us. Mr. Owaisi, please cooperate. I appeal to you to cooperate.

Sri Asaduddin Owaisi:- Let the Hon'ble Chief Minister be called here.

Mr. Speaker:- Then, I have to call the Minister for Legislative Affairs to move resolution.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, if there is a dispute they can leave the matter to you and you will check up and it is the parliamentary practice. If he still insists on this I have to move resolution.

Mr. Speaker:- Mr. Owaisi, I gave you opportunity and you spoke.

Sri Asaduddin Owaisi:- Let the Hon'ble Chief Minister be called.

Mr. Speaker:- I am sorry. It is not my job. My job is to permit you to speak and I have permitted you. I protected

your right by giving opportunity to you. I cannot do all sorts of things. Please take your seats.

Sri P. Ashok Gajapathi Raju:- I want to appeal to the Hon'ble Member to take his seat and allow the House to transact its business.

Mr. Speaker:- I request the Floor Leaders to give advice.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- ఆయన కాదు అన్న తరువాత ఇంకా ఏముంది?

మిస్టర్ స్పీకర్:- ఎంక్వయిరీ అవుతోంది. ఉన్నారని వేరన్నారు. లేరని వారన్నారు. ఓ.కె. వాటీజ్ యువర్ అడ్వయిజ్.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the local enquiry reveals this thing. అంతే కదా అన్నది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారికి దూరదృష్టి లేదు. సర్ నేను మీద్వారా మనవిచేసేది ఏమంటే....

(అంతరాయం)

Mr. Speaker:- What is your advice to run the House? మీరిలా మాట్లాడితే మీ అడ్వయిజ్ అవసరం లేదు. ఐ నో మై పవర్స్. Is this the correct way? I respect Floor Leaders. You have to give advice to run the House, but you are provoking.

12.00 మ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ప్రొవోక్ చేసేది కాదు సర్. ముఖ్యమంత్రిగారే ప్రొవోక్ చేస్తున్నారు.

Mr. Speaker:- I have never permitted. I have never seen such a type of House in the past. Whenever requested, Floor Leaders are expected to give some advice to run the House.

(Interruptions)

It is very bad. You cannot provoke the Chair. I don't want your advice also please. I know my power. It is not the correct way.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- సర్. మీకు బాధ కలిగించినందుకు విచారిస్తున్నాను.

Mr. Speaker:- I respect the Floor Leaders to give advice to run the House. Then you are provoking. O.K., let us sit like this. It is not the way to run the House. We are spending lakhs of rupees on the Business of the House. Whenever I am in trouble, I will ask the Floor Leaders to advice.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- బాధకలిగి అనకూడని పెద్ద మాట కూడ అన్నారు. ఇటు వంటి హౌస్ చూడలేదన్నారు. అది దురదృష్టకరం. అన్‌ఫార్చునేట్లీ ఒక ప్రత్యేక పరిస్థితిలో నిన్న ఈ పార్టీల ఇన్వాల్వ్‌మెంట్ ఇదంతా దొర్లింది. రికార్డులు స్ట్రెయిటెన్ చేయడానికి మీరు పర్మిషన్ ఇచ్చారు. మీద్వారా మేము ఒవైసీగారిని కోరుతున్నాము. ఎంక్వయిరీ కూడా అవసరం లేదు. వారు చెప్పినప్పుడు ఎమ్.ఐ.ఎమ్.కు సంబంధించి ఎవరూ లేరని అన్నారు. ఒకవేళ ఉంటే ప్రూవ్ చేయడానికి గవర్నమెంట్‌కి అవకాశం ఉంది. వారు రికార్డులు స్ట్రెయిటెన్ చేశారు. నేను మీద్వారా వారిని కోరుతున్నాను. ఈ హౌస్ ప్రొసీడింగ్స్ నడవడం కోసం since he has clarified his position that M.I.M. is not involved in it - వారిని వారి సీట్లలో కూర్చోమని కోరు తున్నాను. ఇటువంటి కామెంట్స్ భవిష్యత్తులో చేసేముందు ఇన్వాల్వ్‌మెంట్ ఉన్నదా, లేదా అని గవర్నమెంట్ రెస్పాన్సిబుల్‌గా ఉండాలని కోరుతున్నాను. హౌస్‌ను కొనసాగించడానికి తోడ్పడమని ఒవైసీగారిని కోరుతున్నాను. Let us proceed further. This is my advice.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఒవైసీగారు ఎమ్.ఐ.ఎమ్. సానుభూతి పరులున్నారని ముఖ్యమంత్రిగారు చెప్పిన దానికి వారు ఈరోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు జీరో అవర్‌లో వారు చెప్పడానికి అవకాశం ఉంది. వారికి మీరు స్పెషల్ మెన్షన్ ఇస్తే వారు రెయిజ్ చేయడం జరిగింది. నేను వారికి మనవి చేసేది ఏమంటే జీరో అవర్‌లో కూడ అవకాశం ఉంది. దానిలో వారు మాట్లాడవచ్చు. అయినా ముఖ్యమంత్రిగారు ఈ విధంగా ప్రవర్తించడం కూడ మంచి పద్ధతి కాదు. ఎందుకంటే సర్ ఇప్పుడు ఎంక్వయిరీ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ కాని, బి.జె.పి. కాని, ఎమ్.ఐ.ఎమ్. కాని, ఎమ్.బి.టి. కాని ఎవరు ఉన్నారో ఎంక్వయిరీలో తెలుస్తుంది. ఆయన ఎన్నో పేర్లు చెప్పారు. ముఖ్యమంత్రిగారికి మైకు ఇచ్చారు. వారు మాట్లాడుతూ పోయారు. మాకు మైకు ఇవ్వలేదు. ఒవైసీ గారిని రిక్వెస్టు చేస్తున్నాను. కూర్చోమని, సభను నడవనివ్వమని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు సభా కార్యక్రమాలు సాగవలసిన అవసరం ఉంది. అదే సందర్భంలో నేరస్థుడిని నేరస్థుడిగానే చూస్తే సరిపోతుంది. ఏ పార్టీ వారైనా ఉండవచ్చు. ఎవరైనా కాని నేరస్థుడిని శిక్షిస్తే సరిపోతుంది. ముస్లిం కనుక మజ్లీస్ కావచ్చని అట్రిబ్యూట్ చేసుకుని లేనిపోని సమస్యలు సృష్టించుకుని సభా సమయం చెడగొట్టుకోనక్కర్లేదు. ఇది పాలక పక్షానికి, వారికి కూడ మంచిదికాదు. దయచేసి ఒవైసీగారిని కోరుతున్నాను. సభ జరగనివ్వండి. ఏదయినా ఉంటే మీరు ఖండించారు. ఖండించిన తరువాత కూడ అదే స్టాండ్‌మీద నిలబడితే వారు రుజువు చేసుకోవలసిన అవసరం ఉంటుంది. అందుకే వారికి విజ్ఞత ఉంటే దానిని కూడ ఖండిస్తే మంచిది. అటువంటప్పుడు ఏ సమస్యారాదని మనవి చేస్తూ సభను కొనసాగనివ్వాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, జీరో అవర్ వచ్చేసరికి సమయం అంతా ఏ రకంగా కాలాయాపన జరుగుతున్నదో మనం చూస్తున్నాము. వారం రోజుల నుంచి అగ్రికల్చర్ డిమాండ్‌మీద మాట్లాడదామంటే సమయం రావడంలేదు. నిన్న ముఖ్యమంత్రి గారు చేసిన ప్రకటనమీద ఎమ్.ఐ.ఎమ్. సభ్యులు లేనందున వారికి అవకాశం ఇచ్చారు. దాని విషయంలో అశోక్‌గజపతి రాజుగారు ప్రభుత్వం తరఫున వివరణ ఇచ్చారు. వారిచ్చిన సమాధానానికి తృప్తి చెందకపోతే మళ్లీ వారెప్పుడైనా ఇంకో రూపంగా రావచ్చు. 304 నోటీస్ ఇవ్వవచ్చు. దయచేసి సభను సాఫీగా కొనసాగనివ్వాలని ఒవైసీ వారు ఈ విధంగా మొండిపట్టు పట్టడం మంచిది కాదని, వారు కూర్చోవాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- అధ్యక్షా, నిన్న జరిగిన దొంగ నోట్ల గురించిన విషయంలో చాలా డీటెయిల్డ్‌గా అన్ని అపోజిషన్ పార్టీలు ప్రొటెస్ట్ చేశాయి. ముఖ్యమంత్రిగారు రిప్లయ్ ఇచ్చారు. అన్ని పార్టీల పేర్లు తీసుకున్నారు. ఎమ్.ఐ.ఎమ్. సభ్యుడు అప్పుడు లేరు. ఇవ్వాళ పర్సనల్ క్లారిఫికేషన్‌కోసం అడిగారు. తమరు పర్మిషన్ ఇచ్చారు. కాని పోలీస్‌ది రొటీన్ వర్క్ ఉంది. ఏది వచ్చినా ఎమ్.ఐ.ఎమ్. అని వ్రాస్తారు. ఎమ్.ఐ.ఎమ్. సభ్యులు రెడ్డీ చెప్పారు. All Muslims do not

belong to M.I.M. More than 70% of Muslims do not belong to M.I.M. దానిని గురించి పర్సనల్‌గా చెప్పడానికి క్లారిఫికేషన్‌కోసం ఇచ్చారు. ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెప్పారు. ఏ ముస్లిం అయినా ఏ పార్టీకి సంబంధం ఉన్నా లేకపోయినా దానిని గురించి భయం ఎందుకు? మళ్ళీ హౌస్ లెన్క్ష్ చేయడానికి అవకాశం ఉంది. ఎంక్వయిరీలో వస్తుంది. వారికి బిజినెస్ నడవనివ్వాలని మీద్వారా అపీల్ చేస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, నిన్న జరిగిన దొంగనోట్ల వ్యవహారంలో పార్టీల ఇన్వాల్వ్‌మెంట్ గురించి చర్చ రావడం జరిగింది. అయితే ముఖ్యమంత్రిగారు మాత్రం ఇతర పార్టీలను కోట్ చేయకుండా చెప్పి ఉంటే బాగుండేది. హుందా తనంగా ఉండేది. హోం మినిస్టర్‌గారు చెప్పారు. నిన్న ఒవైసీగారు లేరు. వారి పార్టీ గురించి ప్రస్తావన వచ్చినప్పుడు వారికి బాధ కలగడం సహజం. ఈరోజు మీరు వారికి చెప్పు కోవడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే వారికి మేము రిక్వెస్టు చేస్తున్నాము. మేమంతా వారికి సపోర్టు చేస్తున్నాము. నిజంగా బాధ కలిగే విషయమే. ప్రభుత్వం ఎంక్వయిరీ చేయించి కరక్టు రిపోర్టు తెప్పించాలని కోరుతున్నాను. ఒవైసీగారు సభా సమయాన్ని కాపాడాలని వారు కూర్చోవాలని కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, there is little scope for misunderstanding. nobody is accused of being a member of any party. Yesterday, the debate took place. Unfortunately, it did take political colour. I am not going into the responsibilities of that. It should not have happened; it has happened. The Hon'ble Chief Minister, while listing out certain people, has said that Syed Hyder was a M.I.M. sympathiser. He did not say that he was a member of that party, as alleged by my good friend. The local enquiries revealed that he is a sympathiser. This is what is the exact word used. We have said nothing more or nothing less. We do not want to offend any political party. I will read out the dictionary meaning. As a understand it....

(Interruptions)

If you want that also, I will do. This House has to run, Sir. In Parliamentary practices, whenever there is an impassse like this, where a member contests the contention of a Minister, the matter is left to the Speaker. This is a normal accepted practice, known not only to me but all the Parliamentarians who believe in Parliamentary democracy. It is a well-known thing. I can read out the relevant practices also. Sir, I request you to kindly take cognizance of it. Through you I appeal to the Hon'ble Member to resume his seat and behave like a Parliamentarian.

(Sri Asaduddin Owaisi and Sri Mumtaz Ahmed Khan resumed their seats)

Sri Asaduddin Owaisi:- Sir, I once again re-iterate that Syed Hyder is not even a sympathiser of our party. Sir, through you I request the Hon'ble Minister for Finance or the Hon'ble Chief Minister, whoever he is, not to use such words. Sir, I also request the Finance Minister to go through the dictionary to know what is the meaning of a responsible person and statesman. He has shown his recklessness here.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, if he does not know the meaning of the word 'Sympathiser', let him refer dictionary.

Mr. Speaker:- O.K., I will supply two dictionaries to both of you to refer.

At least at 12.30 p.m. we will take up Demands. Please co-operate. Otherwise, I have to cancel Zero Hour. At 12.30 p.m. I will take up Demands.

జీరో అవర్

12.10 మ. శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, దొంగనోట్ల కేసులో రామకృష్ణ గౌడ్ అనే వ్యక్తి ప్రధమ ముద్దాయి అని పోలీసులు, ప్రభుత్వం అంగీకరిస్తోంది అధ్యక్షా.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఆయన దొంగిపోయాడని అంటున్నారు. అరెస్టు అని అంటున్నారు. దీనిలో ముద్దాయి యితడే అని పత్రికలు ఘోషిస్తున్నాయి. I am not going into the details of the offence. I am dealing with the manner and method of arrest or surrender. I am not dealing with what we have discussed yesterday.

మిస్టర్ స్పీకర్:- నిన్న 304 నియమము క్రింద రెయిజ్ చేశారు కదా. మరలా రెయిజ్ చేయడం ఏమిటి?

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

Today important issues are there. Demands are there.

Sri Gade Venkat Reddy:- Sir, I will speak about the manner and method of arrest or surrender.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రామకృష్ణగౌడ్ పేరెత్తగానే అంతమంది లేస్తారెందుకు?

Mr. Speaker:- Demands are there. Members are interested to discuss the demands.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, రామకృష్ణగౌడ్ అరెస్టు అయినాడా లేక సరెండర్ అయినాడా would like to read the statement of Sri J.V. Ramulu, D.I.G. ఆయన స్టేట్‌మెంట్‌లో 'రామకృష్ణ గౌడ్ లొంగిపోవాలని అనుకుంటున్నట్లుగా ఒక వ్యక్తి సమాచారం అందించాడు. అతను త్రివేండ్రం నుండి ఐయలుదేరి సాయంత్రం ఏరోప్లేన్ దిగివస్తున్నాడు అని అందిన సమాచారంపై రామకృష్ణగౌడ్‌ను గుర్తించేందుకు మెదక్ జిల్లాలోని సిద్ధిపేట డి.యస్.పి.ని ఏరోప్లేన్ దగ్గరకు వెళ్ళి గుర్తించి, సకల మర్యాదలతో తీసుకురండి', అని చెప్పినట్లుగా వుంది. డి.ఐ.జి. గారి స్టేట్మెంట్ యిదీ. ఇది ఎంతవరకు న్యాయబద్ధంగా వుంది? క్రిమినల్ అనుకున్న తరువాత దొంగనోట్ల కేసులో ప్రధాన నిందితుడిని ఏవిధంగా సత్కరించారో, పేపర్లలో మీరే చూడండి. ఈనాడు, వార్త, డెక్కన్ క్రానికల్ అన్ని పేపర్లలోనూ వచ్చింది. అన్ని పేపర్లు సకల మర్యాదలతో, ఎంతో వుత్సాహంతో, టి.వి. యింటర్వ్యూ కూడా ఏర్పాటు చేసినట్లు వ్రాశాయి. ఆయన నేను నిర్దోషిని, నాకు సంబంధంలేదు అని చెప్పే శక్తి సామర్థ్యాలుకల వ్యక్తి. దాన్ని సమర్థించే సామర్థ్యం ఆ పోలీసు డిపార్ట్‌మెంట్‌కి, ఈ ప్రభుత్వానికి వుంది. ఏ విధంగా ఈ ప్రభుత్వం అతన్ని సేఫ్‌గార్డ్ చేయడానికి ప్రయత్నిస్తోందో, సపోర్టు చేయడానికి ప్రయత్నిస్తోందో తమ దృష్టికి తీసుకువస్తున్నాను. రామకృష్ణగౌడ్ విషయంలో రెండు సంగతులు మాట్లాడడం మంచిది. ఆయన టెంపోలో సిద్దిపేట నుండి హైదరాబాదు వరకు జనాలను తెచ్చేవారు. తెలుగుదేశం పార్టీలో చేరాక ఆయన రెండుసార్లు కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులయ్యారు.

మిస్టర్ స్పీకర్:- నిన్న డిస్కస్ చేసి, ఈ రోజు మరలా మొదటికి వస్తారు ఏమిటి?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అతని క్యారెక్టర్ చెబుతున్నాను.

Mr. Speaker:- Who do you bother about one criminal? Why do you bother about one man?

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:- పోలీసు డిపార్ట్‌మెంట్ వారే బాదర్ అవుతున్నారు.

Mr. Speaker:- Why do you bother about one person?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇది నేషనల్ యిస్యూ.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- టి.వి. యింటర్వ్యూ కూడా జరిపించారు.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఎగ్రికల్చర్ డిమాండ్ వుంది. ఇలా గొడవ చేస్తే ఎలా? I am sorry. We have got State's issues to be discussed. ఎగ్రికల్చర్ డిమాండ్ కంటే గొడవే ముఖ్యమంటే చెప్పలేను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- తమరంటే గౌరవం వుంది.

మిస్టర్ స్పీకర్:- అజెండా జరగడం కంటే గొడవే ముఖ్యమనుకుంటే ఐ యాం సారీ. What I said is yesterday you discussed. Zero Hour is for three minutes. you can raise if you want today also. I cannot help. If you feel that is important, you discuss. Nageswara Rao Garu, you are a responsible opposition leader. Agriculture demands are there.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఒక్క నిముషం.

మిస్టర్ స్పీకర్:- ఒ.కె.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- పత్రికల్లో చూస్తే పెళ్ళి అప్పియరెన్స్ కనబడుతోంది.

Sri Asaduddin Owaisi:- He (Ramakrishna Gowd) is laughing.

Mr. Speaker:- Agriculture Demands are there. If you say Ramakrishna Gowd issue is more important than agriculture demands, O.K. you carry on.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా,

(ఇంటరప్షన్స్)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అధ్యక్షా, హౌస్ కొనసాగాలనే ఉద్దేశ్యంతోనే సలహాలు యిస్తున్నాము. టైమ్ వేస్ట్ చేయలేదు. తమకు బాధ కలుగుతే విచారం వ్యక్తం చేస్తాను సర్.

మిస్టర్ స్పీకర్:- నాకు బాధ లేదు. This is Zero Hour. At 2° Clock, I will adjourn the House and go.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- ఈ హౌస్‌లో నిన్న ఒక క్రిమినల్‌ను గురించి డిస్కస్ చేశాము. ఆయన కస్టడీలో వుండగా టి.వి. ఏర్పాటు చేసి యింటర్వ్యూ యిప్పించారు. హౌస్‌యొక్క డిగ్నిటీని కాపాడవలసిన బాధ్యత మనందరిమీద వుంది. ప్రభుత్వాన్ని తమరు మందలించాలి. ఇంతవరకూ కోఆపరేట్ చేశాము. అటువంటి క్రిమినల్‌కు అవకాశం యివ్వ వద్దని, ప్రభుత్వాన్ని మందలించాలని నేను భావిస్తున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- జీరో అవర్ గైడ్‌లైన్స్ గురించి తమరు ఒక బులెటిన్ యిచ్చారు. Any member can raise some issue. It is not to be supported by another member. ఇది ఏమిటండీ. జీరో అవర్‌లో ఈ ఒక్క యిష్యూనేనా, యింకా యిష్యూస్ వున్నాయా? వాటి ఈట్ దిస్ సర్? తమ రూలింగ్స్‌పైన, పార్లమెంటరీ ప్రొసీజర్స్ పైన గౌరవం లేకుండా, వీరికి యిష్టం వచ్చిన రీతిలో వారు నడుస్తే ఎలా బాస్? తమరు కావాలంటే రూల్స్ చదువుతాను.

శ్రీ ఎన్. రాఘువరెడ్డి:- ఒక నేరస్థుడిని నేరస్థుడిగా చూడకుండా పత్రికల్లో, టి.వి.ల్లో యింటర్వ్యూలు యిప్పించి, అతన్ని అనుకొని నిలబడవలసిన అవసరంలేదు. నేరస్థుడు దొరుకుతే లోపల వేస్తే పంచాయతీనే లేదు. అలా కాకుండా లేనిపోని ప్రాధాన్యత యిచ్చి కొని తెచ్చుకున్నట్లు మీ వ్యవహారం వుంది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- వారిని కించపరచాలని కాదు. యూస్పర్షన్స్ పాస్ చేయాలని కాదు. ఇతను గతంలో చేసిన కార్యక్రమాలను గురించి ప్రభుత్వానికి తెలుస్తే మంచిదని చెబుతున్నాను. తమరు అనుమతిస్తే చెబుతాను. అనుమతించకపోతే ఏమీ లేదు. ఒకసారి జ్ఞాపకంతెచ్చుకోండి. కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్‌గా వున్నప్పుడు ఆగ్రో యిండస్ట్రీస్ నుండి ఎరువులు కొని లక్షా 14 వేల రూపాయలు కట్టే ప్రశ్నే లేకుండా వున్నాడు. తరువాత పంచాయతీలో పర్సన్ యిన్‌ఛార్జ్‌గా వేశారు. లక్షా 40 వేల రూపాయలవరకు రోజ్‌గార్ ఫండ్స్, బలహీనవర్గాలకు, పేదలకు ఖర్చు చేయవలసినవి ఖర్చు చేయకుండా దుర్వినియోగం చేశాడు. అటువంటి మనిషి విషయంలో డియస్‌పి ఏమో 'అరెస్టు' అంటాడు. రాముడు గారేమో 'సరండర్' అంటారు. డి.ఐ.జీ. గారేమో సరెండర్ కాబోతున్నట్లు ఫోను వచ్చిందని అంటారు. సరండర్ కాబోతున్నారని ఫోన్ చేసింది ఎవరు? ఇందులో తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకుని హస్తం వున్నట్లు అన్ని పత్రికలు వ్రాశాయి. ఇది పొలిటిక్ నేరం అని మనవి చేస్తున్నాను. రామకృష్ణగౌడ్ విషయం 31వ తేదీనాడు వెలుగులోకి వచ్చింది. రెండవ తేదీనాడు కేసు రిజిస్టర్ చేశారు. తరువాత జీరో అవర్‌లో రెయిజ్ చేశాము. వారు త్రివేండ్రం, చెన్నయ్ వెళ్ళారు. 7వ తేదీనాడు ఒక విందు కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. క్రిమినల్స్‌ను, దేశద్రోహులను క్షమించరాదని ముఖ్యమంత్రి చెప్పారు. కానీ పోలీసు డిపార్ట్‌మెంట్ అతనికి సత్కారం చేసింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా,

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మాధవరెడ్డిగారూ, కూర్చోండి. నేను మాట్లాడిన తరువాత చెప్పండి. నన్ను కంప్లీట్ చేయనీయండి. సాధారణ స్థాయిలో వుండి, బింపో నడుపుకునే వ్యక్తి.......

Mr. Speaker:- I fail to understand how long will you take. Zero Hour metnion is for three minutes. You cannot prolong it and discuss. Please conclude.

Sri Gade Venkat Reddy:- Sir, I will submit. It is known to everyone. It is known to every member how things are going on, how the Government is acting and how the police is acting. It is our duty to bring to the notice of the public. For that only I take up this issue in Zero Hour. Otherwise, I would not have taken it up. అందువల్ల మనవిచేస్తున్నాను. ఈ విధంగా
12.20 మ. తెలుగుదేశంపార్టీ ప్రముఖులయొక్క సూచన మేరకు ఆయన లొంగిపోయాడు. అరెస్టు, సరెండర్ అని రెండు మాటలు చెబుతున్నారు. అక్కడ నుండి దొంగను తెచ్చి పట్టించి, నా దగ్గర కూర్చోపెట్టు. కాఫీ యిచ్చి, టీ యిచ్చి మర్యాదగా మాట్లాడతాము. బ్లాంకెట్ వేస్తాము అని చెప్పే ఈ పోలీసు డిపార్ట్‌మెంట్‌ను ఏమనుకోవాలి? విజ్ఞతగల మంత్రులు, ముఖ్యమంత్రి వున్నారు. నీతినిజాయితీ గురించి మాట్లాడే ముఖ్య మంత్రి, ప్రజలకు మార్గదర్శి అయిన ముఖ్యమంత్రి, అడ్మినిస్ట్రేషన్ బ్రహ్మాండంగా వుండాలని చెప్పే ముఖ్యమంత్రి ఈనాడు నిందితుడిని పోలీసు డిపార్ట్‌మెంట్ చేత ఏవిధంగా కూర్చోపెట్టించాడు? నిన్న విఠల్‌రెడ్డిగారు కూడా చెప్పారు. దానికి మంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చారు, చాలా సంతోషం. రామకృష్ణ గౌడ్‌ను కాపాడడానికి ప్రభుత్వం సర్వవిధాలా ప్రయత్నించింది. ముఖ్యమంత్రి మొదలుకొని మంత్రులు మొదలుకొని అందరూ షీల్డ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి 'షేమ్, షేమ్' అంటూ కేకలు)

దీనికి సంబంధించి ఒక విషయం మనవి చేస్తున్నాను. సి.బి.ఐ. ఎంక్వయిరీ వేశామన్నారు అధ్యక్షా. యిన్వెస్టిగేషన్‌కు సంబంధించి రికార్డెడ్ స్టేట్‌మెంట్స్ తయారు చేసి, ఎవరెవరి యిన్వాల్వ్‌మెంట్ వుందనేది స్టేట్‌మెంట్స్ తయారుచేసి దాన్ని ఆధారంగా చేసుకొని సి.బి.ఐ. ఎంక్వయిరీ జరగాలని చెప్పడం మంచి పద్ధతికాదు. అధ్యక్షా, నేను మనవి చేస్తున్నాను. కటకటాల మధ్య వుండవలసిన రామకృష్ణగౌడ్ ఈనాడు వి.ఐ.పి. దగ్గర కూర్చొని నవ్వుతున్నాడు. నిజంగా సిగ్గుచేటు. అధ్యక్షా, తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. నిన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ....

(మైక్ తీసివేయడం జరిగింది)

అధ్యక్షా, లాస్ట్ సెంటెన్స్ సర్. ఇది చాలా ప్రధానమైనది. దొంగనోట్ల కేసుకు సంబంధించి కఠిన చర్యలు తీసుకోకుండా, కాంగ్రెస్ వారికి సంబంధం వుంది. ఫలానా రోజు వారు అలా చేశారు, ఆ కుంభకోణం చేశారు, ఈ కుంభకోణం చేశారు అని చెప్పే పద్ధతి, మేము మాట్లాడుతూ వుంటే మధ్యలో లేచి చెప్పే పద్ధతి, సబ్జెక్ట్‌ను డైవర్ట్ చేసే పద్ధతి మంచిది కాదు. ఈ పార్టీ వ్యక్తులు, ఆ పార్టీ వ్యక్తులు అని చెప్పే పద్ధతి కూడా మంచి పద్ధతి కాదు. ఇంద్రకరణ్‌రెడ్డి తమ్ముడు తెలుగుదేశం పార్టీ నాయకుడుగా వుండి...

(తిరిగి మైక్ తీసివేయడం జరిగింది)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా.....

శ్రీ గాదె వెంకటరెడ్డి:- నన్ను కంప్లీట్ చేయనీయండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఈ విషయం మీద చాలా వివరంగా చర్చించాము సర్. ప్రభుత్వం చిత్తశుద్ధితో సి.బి.ఐ. ఎంక్వయిరీ కూడా వేసింది. రామకృష్ణగౌడ్ నిందితుడని మేము చెప్పాము. అదేవిధంగా పోలీసువారు స్టేట్‌మెంట్ యిచ్చారు. నిన్న శాసనసభలో దొంగనోట్ల కేసులో రామకృష్ణగౌడ్‌కు సంబంధం వుందని చెప్పాము. నిన్నటివరకు అరెస్టు చేయలేదు, సరండర్ చేయలేదు అని అన్నారు. ఈరోజు సరండర్ కాగానే వేరే రకంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం? నిన్న ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకుంది. సి.బి.ఐ.కి కేసు అప్పగించాము. నిందితుడిని అరెస్టు చేస్తామని చెప్పాము. అన్ని చర్యలు తీసుకున్నాము. ఇది సెన్సేషనల్ కేసు. రివార్డు కూడా ప్రకటించాము. ఈరోజు మరలా లేవనెత్తి ఏదో మాట్లాడడం మంచిది కాదు. నిన్న ప్రెస్ వారు వచ్చి అడిగితే చెప్పి వుండవచ్చు. అన్నిటికీ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు వీరు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఎవరికి తెలియదండీ?

(ఇంటరప్షన్స్)

ఎప్పుడైనా కేసు సి.బి.ఐ.కి యిచ్చారా? హర్షద్ మెహతా, చంద్రస్వామి లాంటి వారి ఎంగిలి మెతుకులు తిన్నారు. మీరు అవినీతిపరులు. చిత్తశుద్ధి లేదు. మాకు చిత్తశుద్ధి వుంది కాబట్టి......

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- బండి పుల్లయ్యగారూ, మాట్లాడండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- చాలా విషయాల్లో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. నీతి నిజాయితీలతో ముందుకు పోతున్నాము. వాస్తవాలు బయటకు రావాలని, దోషులను బయటపెట్టాలని కేసును సి.బి.ఐ.కి యిచ్చాము. రివార్డు ప్రకటించాము. టి.వి.లో నవ్వుతూ మాట్లాడాడని అంటున్నారు. నేను సమర్థించడం లేదు. సెన్సేషనల్ కేసు కాబట్టి టి.వి. ప్రెస్ కవర్ చేసి వుండవచ్చు. దాన్ని గోరంతలు కొండంతలు చేస్తున్నారు వీళ్లు. మేము ఎవరినీ వెనకేసుకు రావలసిన అవసరం లేదు. అవినీతిపరుల ఎంగిలి మెతుకులు తినేది మీరు. దేశంలో మీ నాయకులు, మీ వారు ఎంగిలిమెతుకులు తిన్నారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- బండి పుల్లయ్య O.K., you stand like that. I don't take up business. I don't mind. You don't want any other business. You are forgetting about 7 crore people.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఏమి బిజినెస్ సర్? వారికి సభంటే గౌరవం వుందా?

Mr. Speaker:- You are talking about one criminal always. It is very bad. Venkat Reddy Garu, you are a senior member.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా,

(మైక్ తీసివేయడం జరిగింది)

అధ్యక్షా, మైకు యివ్వండి.

Mr. Speaker:- This is not good. You speak somehing and others speak somehing. What is it? It is not a discussion.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఇంద్రకరణ్‌రెడ్డి అనే ఎక్స్ ఎం.పి. పేరు తెచ్చారు. ఆయన తెలుగుదేశం పార్టీలో వుండి తరువాత కాంగ్రెస్‌లోకి వచ్చారు. ఇంద్రకరణ్‌రెడ్డి తమ్ముడు....

Mr. Speaker:- Yesterday you spoke. Yesterday you have taken four hours. The House has taken four hours.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇంద్రకరణ్‌రెడ్డి తమ్ముడు కర్నూలులో తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకునితో సారాయి సంబంధాలు కలిగివున్నాడు. అక్కడే ఇల్లు కట్టుకుని పక్క, పక్కన వుంటున్నారు.

(మైక్ తీసివేయడం జరిగింది)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, తమరు రూలింగ్ యిచ్చారు. రూలింగ్‌కి వ్యతిరేకంగా మాట్లాడడంలో ఏమైనా అర్థం వుందా?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- రామకృష్ణ గౌడ్‌ను బాగా ఆదరించి, మర్యాద చేశారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- బండి పుల్లయ్య, బండి పుల్లయ్య, బండి పుల్లయ్య.....

శ్రీ బండి పుల్లయ్య:- అధ్యక్షా,

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నాకు వెంకటరెడ్డి గారంటే గౌరవం వు( జనార్ధన్‌రెడ్డిగారు చంద్రశేఖర్‌రావు పేరు, దేవేందర్‌గౌడ్ పేరు లేవనెత్తారు. వాస్త( తెలిసి నోరుమూసుకున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము నోరుమూసుకోలేదు. నువ్వు నోరు మూసు కున్నావు.

(ఇంటరప్షన్స్)

12.30 మ. శ్రీ ఎ. మాధవరెడ్డి:- అది ఏ పరిస్థితులో జరిగిందో తెలుసుకోవాలి. కేసు సెన్‌సేషనల్ కాబట్టి ప్రెస్ వాళ్ళు వచ్చినట్టున్నారు. కోతికి కొబ్బరికాయ దొరికి నట్టుగా ఉంది సార్....

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

అది ఏ పరిస్థితులో జరిగిందో తెలుసుకోవాలి. తొందర ఎందుకు? ప్రతి దానిని గోరంతలు కొండంతలుగా చేసి, రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే నిన్న వివరంగా చర్చించాం, ముఖ్యమంత్రిగారు సి.బి.ఐ. ఎంక్వయిరీకి ఒప్పుకున్నారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- (వార్త దినపత్రికను చూపిస్తూ) ఈ ఫోటో చూశారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- చూశామండీ. ఆ విధంగా ఎందుకు ఫోటోలు తీయవలసి వచ్చింది, ఎందుకు వచ్చిందో చూడాలి కదా. ఇది సెన్‌సేషనల్ కేసు కాబట్టి ప్రెస్ వాళ్ళు వచ్చి ఉంటారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, గాదె వెంకటరెడ్డిగారు జీరో అవర్‌లో మాట్లాడుతూ ఒక క్రిమినల్‌ను డి.ఐ.జి. ప్రక్కన కూర్చోబెట్టుకొని, నవ్వుకొంటూ, ఫోటోలు ఎందుకు దిగవలసి వచ్చిందని అడిగారు. మేము కాదు, ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడ దానిని ఖండించడం జరిగింది. దేవేందర్‌గౌడ్, మాధవరెడ్డిల రాజీనామాలను మీ ముందు పెట్టమని నిన్న అడిగితే, అశోక్‌గజపతిరాజుగారు నన్ను కూడ రాజీనామ చేయమని చెప్పారు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను - ఇందులో ముఖ్యమంత్రికి, మంత్రులకు సంబంధాలున్నాయి. అందుకే అతన్ని గౌరవించడం జరిగిందని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. కావున మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ఆ అధికారులను వెంటనే డిస్‌మిస్ చేయాలి. ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ఇప్పుడు కూడ డిమాండ్ చేస్తున్నాం......... సార్, మైక్ కట్ అయింది. ఒక్క నిమిషం ఇవ్వండి.....

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, తమరు నవంబర్ 15వ తేదీన ఒక రూలింగ్ ఇచ్చారు. జీరో అవర్‌ను పర్సనల్ ఛార్జెస్ చేసుకోవడానికి వేదికగా కన్వర్ట్ చేస్తే, అటు జీరో అవర్‌కు న్యాయం జరగదు, ఇటు దేనికీ న్యాయం కాదు. అధ్యక్షా, తమరి ద్వారా అడుగుతున్నాను— those who are claiming to be the leaders of national political parties. Is it our intention to run the House? Is it our intention to get a reply? Is their intention to

throw the House into pandemonium, so that the Government of the day will not be able to be accountable to the people, in which case we are working against the Constitution? What is our intention?

Sri Asaduddin Owaisi:- We want accountability.

Sri P. Ashok Gajapathi Raju:- If you want accountability, my only submission to the Chair is that this is not the way for the Hon'ble Members to behave. This is definitely not a responsible way of behaving. If the Zero Hour is meant to make a mention of problem of urgent public important as envisaged by the member and if this is not attended, the lives of the people will be affected. My only appeal through you to Sri P. Janardhan Reddy is to behave like a responsible leader of a responsible party. That is all my submission to you, Sir.

(Interruptions from the members belonging to Congress)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- రాష్ట్రాన్ని ఒక ప్రక్క దోచుకొంటూంటే, రెస్పాన్సిబిలిటీ ఏమిటండీ?

Mr. Speaker:- I am sorry. I don't permit anyone. If you want to talk like that, you talk. I don't give mike even to Ministers.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, హోమ్ మినిస్టర్ అన్న దానికి చెప్పనీయండి. ఆయన నోరు మూసుకో అన్నారు. నాకు మైక్ ఇవ్వండి. "నోళ్ళు మూసుకున్నారు" అన్నారు.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, హోమ్ మినిస్టర్‌గారు ఎవరిని నోరు మూయమని అనలేదు. తమరు రికార్డు చూడండి.

Mr. Speaker:- (To the Home Minister) In your speech, you have talked about "నోరు మూసుకున్నారు". Please withdraw that word.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నోరు మూసుకో అనలేదు సార్.

Mr. Speaker:- Yes, I heard with my own ears. It is on record.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- విత్‌డ్రా చేసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- బండి పుల్లయ్య......

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, గాదె వెంకటరెడ్డిగారిని కంప్లీట్ చేయనీయండి...

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుండి అభ్యంతరం)

Mr. Speaker:- No, I don't allow. I am not allowing. Why do you argue with me? Unless you come to the agenda listed for today, I don't allow anyone. Matters under rule 304 are postponed to tomorrow. Only under rule 74. Zero Hour is closed.

(Continued Interruptions)

I don't allow unless you come to the agenda. Venkat Reddy Garu, please co-operate with the Chair.

శ్రీ కె. సుబ్బరాజు:- జీరో అవర్ క్లోజ్ చేస్తే, మాకు ఎలాండీ?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, నన్ను కంప్లీట్ చేయనీయండి....

Mr. Speaker:- Please co-operate with the Chair.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ట్రెష్ లేదని చెప్పి, మాకు ఎగనామం పెడితే ఎట్లా సార్?

Mr. Speaker:- I am sorry. I don't permit. I request you to yield to the Chair.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, వెంకటరెడ్డిగారిని కంప్లీట్ చేయనీయండి.

Mr. Speaker:- I have given ample time. No, I don't allow.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- దయచేసి, ఒక్క సెకండ్ ఇవ్వండి సార్.....

Mr. Speaker:- No, I don't allow.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఒక్క సెకండ్ సార్....

Mr. Speaker:- I can't reopen the issue again. Now I take up Demands on agriculture.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రీ ఓపెన్ కాదు సార్, ఆల్‌రెడీ ఓపెన్ అయింది.

Mr. Speaker:- Now I take up agriculture demand. I am postponing all the rest of the agenda.

(శ్రీ గాదె వెంకటరెడ్డి నుండి అంతరాయం)

ıkat Reddy garu, this is not correct. What is your point? is is not correct at all.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మా జీరో అవర్ ఎక్కడకు పోతున్నది సార్?

మిస్టర్ స్పీకర్:- అన్నీ కావాలంటే ఇక్కడ టైమ్‌లేదు. జీరో అవర్‌ను ఇక్కడి నుండి (ట్రెజరీ బెంచీల వైపు చూపిస్తూ) స్టార్ట్ చేస్తాను మీరు ఒప్పుకోండి. మీరు ఒప్పుకోరు.

Sri Gade Venkat Reddy:- Sir, our final demand is only one. Take action against the concerned police officers who have given top-most priority and red-carpet welcome and respect to the criminals. మేము చెప్పినా రాజీనామ చేయకుండా ఇదేమి ప్రభుత్వ బాధ్యత? వారు కూడా రెస్పాన్సిబిలిటీతో వ్యవహరించాలి. ముఖ్యమంత్రిగారిని, కన్సర్న్డ్ మినిస్టర్‌గారిని దీని ఎడల రాజీనామ చేస్తే బాగుంటుందనే అభిప్రాయం జనరల్‌గా ఉంది. అందువల్ల We are also demanding for their resignation. This is only the point which we would like to make. I also request the Hon'ble Minister for Home not to react very much and not to use such statements and words hereafter, but to give proper reply.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ఎవరిమీద ఫేవరిటిజం చూపించడంలేదు. నిజామాబాద్ జిల్లా ఎస్.పి. కూడ రామకృష్ణగౌడ్‌ను నిందితుడిగా చూపించారు. నిన్న స్టేట్‌మెంట్ ఇచ్చాను. ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్‌లో కూడ క్లియర్‌గా ఉంది. రామకృష్ణ గౌడ్‌ను తప్పించడానికి ప్రయత్నాలు చేయవలసిన అవసరం లేదు. అతన్ని పార్టీ నుండి సస్పెండ్ చేశాం. సి.బి.ఐ. ఎంక్వయిరీకి కూడ ఒప్పుకున్నాం. అతన్ని పట్టుకొంటే రెండు లక్షల రూపాయలు ఇస్తామని కూడ ప్రకటించాం.

12.40 మ.

(శ్రీ టి. జీవన్‌రెడ్డి ఒక దినపత్రికను ఎత్తి చూపిస్తూ గట్టిగా మాట్లాడటానికి ప్రయత్నించారు.)

Mr. Speaker:- What is this Jeevan Reddy? How many times do you show it?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఆ దినపత్రికలో ఫోటోను చూసి మేము సంతోషిస్తామా సార్?

(శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు కూడా వార్తా పత్రికలోని ఫోటోను ఎత్తి చూపారు.)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రామకృష్ణగౌడను అరెస్టు చేయలేదని నిన్న అన్నారు. ఈరోజు అరెస్టు చేస్తే యిదేమిటి సార్? అరెస్టు చేశాం, రివార్డు ప్రకటించాం.

Mr. Speaker:- (addressing Sri Gade Venkat Reddy) Is it the way to conduct the business? You complete your reply.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నిన్న డిటెయిల్డు డిస్కషను జరిగింది. అతడిని పార్టీనుంచి సస్పెండు చేశాము. రామకృష్ణగౌడును అరెస్టు చేయలేదని నిన్న అన్నారు. అరెస్టు చేసి డి.ఐ.జి. దగ్గరకు తీసుకువెళ్ళి సి.బి.సి.ఐ.డి కి హేండోవర్ చేసే టైములో ఫోటో తీశారు. ఆ ఫోటో చూసి మేము సంతోషించడంలేదు. జరిగినదానికి నిందితుల మీద చర్య తీసుకుంటామని చెప్పాము.

శ్రీ బండి పుల్లయ్య:- అధ్యక్షా, శ్రీరాంసాగర్ కెనాల్సుకి సంబంధించిన విషయం యిది. వరంగల్ జిల్లా కేసముద్రం మండలం కోమటిపల్లి డి.పి.ఎం. 48 కెనాల్ బ్రీచ్ అయ్యింది. డిసెంబరు 18వ తేదీన బ్రీచ్ అయింది. దీనివలన దాదాపు 200 ఎకరాలలో రైతుల పంటకు నష్టం కలిగింది. పంట నష్టమే కాకుండా పశువులు, గొర్రెల నష్టం, సమీప ప్రాంతాలలో యిసుక మేటవేసి 200 ఎకరాల పంట నష్టం వాటిల్లింది. మంత్రులు దీనిని అత్యుత్సాహంతో ప్రారంభించడం జరిగింది. కనీసం ఫీజిబిలిటీ సర్టిఫికెట్ లేకుండా అదే విధంగా ఎస్కేప్ వాటర్ వాల్వ్ (ప్లానులో ఉన్నదాని) నిర్మాణానికి పూనుకోకుండా దానిని పక్కన పెట్టి, లైనింగ్ కెనాల్ పూర్తి కాకుండా అత్యుత్సాహంతో వాటర్‌ను వదలడం జరిగింది. దీని మూలంగా రైతులు నష్టపోవడం జరిగింది. దానికి బాధ్యులను చేసి కొంతమంది ఉద్యోగులను సస్పెండు చేయడం జరిగింది. ఇది మంత్రుల మూలంగా జరిగిందనేది అక్కడి ఉద్యోగులందరూ నిర్ధారణకు రావడం జరిగింది. ఇప్పుడు ప్రకృతి వైపరీత్యంవల్ల నష్టం కలిగిందని, ఆ నిబంధన వర్తించేలా బియ్యం యిచ్చి, ఎకరానికి రూ.250 చొప్పున యిచ్చి చేతులు దులుపుకుందామని అనుకుంటున్నారు. ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, మంత్రులు కావాలని చేశారు. అందుచేత ఖచ్చితంగా నష్టపరిహారంగా 25 వేలో, 30 వేలో ఎకరం ఒక్కంటికి యిచ్చి, ఆ కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- గౌరవ సభ్యులు బండి పుల్లయ్యగారు చెప్పింది నోట్ చేసుకున్నాను, మేజర్ ఇరిగేషన్ మంత్రిగారి దృష్టికి తెస్తాను. అవసరం అనుకుంటే ఎలా జరిగిందో వెరిఫై చేయమంటాం.

శ్రీ డి. రాజగోపాల్:- స్పీకర్‌సార్, నేను ప్రస్తావించేది రెవెన్యూ మినిస్టరుగారికి సంబంధించింది. పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం డివిజను విస్సాకోడేరు గ్రామంలో రెవెన్యూ పోరంబోకు భూమిలో ఎన్నో సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకుని వుంటున్నారు. నిన్న ఆర్డీఓ నర్సాపురం, పాలకోడేరు పోలీసుల సమక్షంలో ఈ 100 గుడిసెలను అన్యాయంగా తొలగించివేశారు. భీభత్సం చేశారు. లాఠీఛార్జి చేశారు. మన రాష్ట్రంలో యిర్రెగ్యులర్ కనెక్షన్సుని రెగ్యులర్ చేశారు. పట్టణాలలో, నగరాలలో చేశారు. కాని రెవెన్యూ పోరంబోకు అయి వుండి, 100 మంది ఎన్నో ఏళ్ల నుంచి ఉన్నవాటిని రెవెన్యూ అధికారులు అక్రమంగా భూస్వాముల కొమ్ముకాసి కూలగొట్టారు. ఈ భూమిని సర్వే చేయకుండా, యిళ్ల స్థలాలకు కూడా అడ్డు లేకపోయినప్పటికీ విస్సాకోడేరు గ్రామంలో

ఆర్డీఓ ఎమ్మార్వోల సమక్షంలో గుడిసెలను కూలగొట్టి అన్యాయం చేశారు. మంత్రిగారిని కోరేది, యిమీడియెట్‌గా జిల్లా కలెక్టరుగారిని పంపించండి. అది ఎవరికీ అడ్డులేని రెవెన్యూ పోరంబోకు. కలెక్టరుగారికి రిప్రజెంటు చేశాము. జిల్లా కలెక్టరుగారిని గాని, జె.సి. గారిని గాని ఫోను చేసి పంపించి ఆ 100 గుడిసె వాసులకు తిరిగి నివాసం ఏర్పాటు చేసుకోడానికి అవకాశం యివ్వాలని, ఏదైనా అభ్యంతరం వుంటే యిమీడియెట్‌గా ఆల్టర్నేటివ్ స్థైటు యిచ్చి అప్పుడు వాటిని తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- నోట్ చేసుకున్నాను అధ్యక్షా. ఆ పర్టిక్యులర్ సర్వే నెంబరు యివ్వమనండి, జిల్లా కలెక్టరుతో మాట్లాడి సరి చేస్తాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, యిది విద్యుత్‌శాఖ మంత్రిగారికి సంబంధించింది. మంత్రిగారు ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా కరెంటు, నీరు యిస్తామని చెప్పారు. ఒక ఉదంతం చెబుతాను. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం వెంకటపేట గ్రామంలో సబ్ స్టేషను నిర్మాణం చేయాలని తేది. 22.2.97న స్థలాన్ని రిజిస్ట్రేషను చేసి ఎలక్ట్రిసిటీ బోర్డుకు యివ్వడం జరిగింది. ఈ రోజు వరకూ సబ్ స్టేషను నిర్మాణం మాత్రం జరగలేదు. అక్కడ ఉన్న గ్రామ ప్రజలు ఎస్.టి.లు, తండాలు. వారు కోరేది, సబ్ స్టేషను ఏర్పాటు చేస్తే, చింతపల్లి మండలంలో వున్న 125 గ్రామాల ప్రజలందరూ శ్రమ దానం చేసి గుంతలు, నిర్మాణం పనులు చేయడానికి సిద్ధంగా వున్నారు. ఈ సబ్ స్టేషను రూము ఫినిషింగు చేయడానికి విరాళాలు సేకరించారు రైతులు. ప్రభుత్వం ముందుకు వస్తే 15 రోజులలో పూర్తి చేయడానికి సిద్ధంగా వున్నారు. రూ.60 వేల వరకూ వసూలు చేశారు. అది యివ్వడానికి సిద్ధంగా వున్నారు. సొంత డబ్బు అయినా సరే శ్రమదానం చేసి సబ్ స్టేషను రూముకుగాని, గుంతలు తవ్వడంకొరకుగాని సిద్ధంగా వున్నామని వారు చెబుతున్నప్పటికీ ప్రభుత్వం మరి ఎందుకు కళ్ళు తెవడంలేదో అర్థం కావడం లేదు. రెండు
12.50 సంవత్సరాల క్రితం ఇచ్చిన స్థలం విషయంలో అక్కడ ప్రజలు ప్రతిరోజూ
మ. నిరాహార దీక్షలు కొనసాగించారు. అప్పుడు అక్కడగల ఎస్.ఇ. హామీ ఇచ్చారు. మార్చి, 3వ తేదీ శుక్రవారం నాడు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరాహారదీక్ష చేస్తే కలెక్టర్ హామీ ఇచ్చారు. ఎస్.ఇ., సి.ఇ.లు హామీ ఇచ్చారు. బోర్డ్ ఛైర్మన్ ఆదేశాలు రావడంలో డిలే అవుతోంది. 8వ తేదీన ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. అడిగే నాధుడులేడు. రైతులు కొందరు నష్టం వచ్చి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

(గౌ: ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సబ్‌స్టేషన్ నిర్మించకపోతే ఆత్మహత్యలు చేసుకుంటామని ఆమరణ నిరాహారదీక్షలకు పూను కుంటున్నారు. ప్రభుత్వం వెంటనే పని చేపట్టాలి అని కోరుతున్నాను. వెంటనే పని ప్రారంభిస్తామని చెబితే తప్ప విరమించుకోరు. ఎలక్ట్రిసిటీ బోర్డు ఛైర్మన్‌ను కోరుతూ విజ్ఞాపన పత్రాలు ఇచ్చారు. వారు ఇచ్చిన మెమొరాండంను మీకు పంపుతున్నాను. అక్కడి

ఎం.పి., జిల్లా ఎం.ఎల్.ఎ.లు, కేంద్రంలో గల పట్టణాభివృద్ధి శాఖమంత్రి బండారు దత్తాత్రేయగారు ఛైర్మన్‌కు వ్రాసిన విజ్ఞాపన పత్రాలను కూడా లెక్క చెయ్యకపోవడం విచారకరం. వెంటనే ఈ సబ్‌స్టేషన్‌ను నిర్మించాలి.

(విజ్ఞాపన పత్రాలను గౌ. ఉప సభాపతికి అందజేసారు)

శ్రీ కె. రామచంద్రరాజు:- వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. అవసరం అయితే నేను స్వయంగా వెళ్ళి చూస్తాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, ఉర్దూ మీద చాలా ప్రేమ చూపిస్తున్నారు ఈ ప్రభుత్వం వారు. 8 జిల్లాలలో సెకెండ్ లాంగ్వేజీ చేశారు. కానీ టీచర్స్ అపాయింట్‌మెంట్ లేదు. ఉర్దూ వార్తా పత్రికలు ఉన్నాయి. స్మాల్, మీడియం పేపర్స్, పీరియాడికల్స్ ఉన్నాయి. వీటిలో స్టాఫ్‌కు బస్‌పాస్‌లు లేవు. కార్డ్స్ లేవు. హౌస్ సైట్స్ లేవు. పత్రికలకు అడ్వర్టయిజ్‌మెంట్స్ రావడంలేదు. వేరే తెలుగు పత్రికలకు - ఈనాడు, వార్తవంటి వాటికి ఇస్తున్నట్లుగా, ఉర్దూ పత్రికలకు అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇవ్వడం లేదు. వేరే తెలుగు పత్రికలకు ఎన్ని ఇస్తున్నారు, ఉర్దూకు ఎన్ని ఇస్తున్నారు? స్మాల్ అండ్ మీడియం పత్రికల ఎడిటర్స్‌తో వెంటనే మీటింగ్ పెట్టి వారి గ్రీవెన్సెస్‌ను విని, తిరిగి ఈ హౌస్‌లో వాటిపై హామీ ఇస్తారా?

శ్రీ టి. సీతారాం:- ప్రభుత్వ దృష్టికి వచ్చింది. అక్రిడిషన్ కమిటీ ఉంది. దానిలో ఉర్దూ పేపర్స్ రిప్రజెంటేటివ్స్ కూడా ఉంటారు. ఆ రిపోర్ట్స్ తెప్పించి చూస్తాను. వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. చర్య తీసుకుంటాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చెప్పారు కదా?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- కమిటీ అన్యాయం చేస్తోంది. దాని గురించే మా బాధ. మీ అధ్యక్షతన మీటింగ్ పెట్టండి.

శ్రీ టి. సీతారాం:- పిలుస్తాను.

Sri Asaduddin Owaisi:- Sir, numerous times I have represented to the Government that the A.P. State Wakf Board should be given administrative grant so that the Wakf Board can give pension to the retired employees of the Wakf Board. In fact a question was raised in this session but the Hon'ble Minister for Minorities did not agree.

I would like to quote one Government Memo bearing No.410/W1-A1-/99-2, dated 15-02-99 issued by the Minorities Welfare Department wherein the Government has given permission to the Wakf Board to grant funds to the President and the Members of the District Wakf Committees to hire vehicle for twenty days in a month in order to enable them to go around in the district and have a look at the wakf properties. First of all, the post of President, District Wakf Committee is a honouraryy post. No powers were delegated to the President. Secondly, there are no rules governing the District Wakf Committees. Further, all the appointees viz., the President and the Members are all from the ruling party.

Sir, approximately, on each district every month the burden is going to be Rs.20,000.00. There are twenty two districts and for which the Wakf Board will incur Rs.4.40 lakhs per month for hiring a vehicle to be given to the District Wakf Presidents. So annually the Wakf Board will have to incur an expenditure of Rs.52.80 lakhs. There are nearly 230 Wakf Board employees and this amount can be given to them as a pension. They have worked day in and day out to safeguard the wakf properties. Why is this Government giving benefit to the President and the Committee Members? I request the Government to withdraw this Government Memo and this amount which is going to be spent on District Wakf Presidents should be allocated to the employees of Wakf Board for the pension scheme.

డా. ఎస్.ఎ. ఖలీల్ భాషా:- అధ్యక్షా, వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. యాక్షన్ తీసుకుంటాను.

శ్రీ అసదుద్దీన్ ఒవైసీ:- ఇమీడియెట్‌గా విత్‌డ్రా చేసుకోవాలి.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ఇది గవర్నమెంట్ డబ్బు.
شری ایم۔اے۔غفور:۔ منسٹر صاحب کو بعد میں جواب دینے کیلئے بولیئے۔
شری اسدالدین اویسی:۔ ڈسٹرکٹ وقف کمیٹی کے اراکین اور پریسیڈنٹ کو کار کرایہ پر
لے کر ڈسٹرکٹ کا دورہ کرنیکی اجازت دی گئی ہے۔ اس میں کئی لاکھ روپئے خرچ ہوجائیں گے۔

శ్రీ ఎస్.ఎ. ఖలీల్ భాషా:- వారికి కావలసిన సమాచారం ఇస్తాను. నోట్ చేసుకున్నాను. యాక్షన్ తీసుకుంటాము. పిలిచి మాట్లాడుతాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

1.00 మ. | శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- సర్, ఇది కె.టి.పి.ఎస్. ప్రాజెక్టు ఫిఫ్త్ సెక్షన్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ వారు ప్రభుత్వానికి తెలియ

జేసుకునే సమస్య. ప్రాజెక్ట్ నిర్మాణంలో వున్నపుడు అక్కడ వున్న కార్మికులను ప్రాజెక్ట్ పూర్తయిన తరువాత అక్కడే వారి ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కాని నిర్దేశిత కాలంలో కార్మికులు ప్రాజెక్ట్ పని పూర్తి చేసినప్పటికీ కూడా ఇంతవరకు రెగ్యులరైజేషన్ చేయకపోగా అదే స్థానంలో వేరే వర్కర్లను తీసుకొచ్చి పాత ప్లాంట్‌లో వేస్తున్నారు? బి.పి.ఎం.ఎస్. 36, 37 ప్రకారం ఆ వర్కర్లను అక్కడే పర్మనెంట్ చేయాలి. అలా చేయకుండా 308 మందిని తీసుకొచ్చి ఫిఫ్త్ స్టేజ్‌లో వర్క్ చేయిస్తున్నారు. ఎంప్లాయిమెంట్ ద్వారా వేరే వారిని పిలిపించి పర్మనెంట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దీనిమీద గతంలో, 7.3.98న ఎ.సి.ఎల్.గారి సమక్షంలో ఒక ఒప్పందం జరిగింది. ఆ ఒప్పందం ప్రకారం ఆ కార్మికులు ఎక్కడైతే పని పూర్తి చేసారో, అదే స్టేజ్‌లో పర్మనెంట్ చేయిస్తామని చెప్పడం జరిగింది. వీరు హైకోర్టుకు వెళితే కోర్టుకూడా వర్కర్లనే సపోర్ట్ చేస్తూ తీర్పునివ్వడం జరిగింది. దానిని ప్రక్కన పెట్టి వీరు పని పూర్తి చేసిన స్టేజ్‌లో వేరే కార్మికులను తీసుకొచ్చి వేయడం జరుగుతోంది. దీని మీద నోటీసు కూడా ఇవ్వడం జరిగింది.

17.3.1999 నుండి ఫిఫ్త్ స్టేజ్ గేటు దగ్గర కార్మికులు ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు. దీనికి రూల్ లేదా అంటే వుంది. ఎ.పి.ఎస్.ఇ.బి. క్రింద వున్న ముద్దనూరు పవర్ ప్రాజెక్ట్‌లో 900 మందిని ఏ రూల్స్ లేకుండా, ఎంప్లాయ్‌మెంట్ లేకుండా వీరిని పర్మనెంట్ చేయడం జరిగింది. ఆవిధంగా వీరిని కూడా పర్మనెంట్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే కార్మికులందరూ కూడా ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుని వారు ప్రాణాలను విడిచిపెట్టడం ఖాయం. దీనికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన కె.టి.పి.ఎస్. వర్కర్ల సమస్యను నోట్ చేసుకోవడం జరిగింది. రెగ్యులరైజేషన్ విషయం వచ్చినపుడు అది ఎ.పి.ఎస్.ఇ.బి. వారు చేసేటటువంటిది. వేజ్ ప్రొటెక్షన్ అనేటటువంటిది మా పరిధిలోకి వస్తుంది. అయినప్పటికీ కూడా వారు చేసే ఆందోళనను తెలుసుకుని తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జె.బాబాజీరావు (గోపాలపురం):- అధ్యక్షా, ఇది అగ్రికల్చర్ మినిస్టర్‌గారికి సంబంధించిన సమస్య. నా నియోజకవర్గంలో 5, 6 మండలాలలో, మెట్ట ప్రాంతాలలో పొగాకును పండిస్తున్నారు. ప్రస్తుతం ఈ పంటకు గిట్టుబాటు ధర చాలా అధ్వాన్నంగా వుంది. పోయిన సంవత్సరం బ్రౌన్ స్పాట్స్‌వల్ల పొగాకు రైతులకు నష్టం జరిగింది. ఈ సంవత్సరం పంట బాగున్నప్పటికీ గిట్టుబాటు ధర లభించడంలేదు. ఇప్పుడు పురుగు మందులు, ఎరువులు రేట్లు పెరిగిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం స్పందించి పొగాకు రైతులకు గిట్టుబాటు ధరను ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. అయితే గతంలో బ్రౌన్స్ స్పాట్స్ ద్వారా నష్టపోయిన రైతాంగానికి హెక్టారుకు రూ.1250/- చొ॥న ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం అది కూడా అమలు చేయవలసిన అవసరం వున్నది. గత సంవత్సరం ఒక కిలోకు యావరేజ్ రేటు రూ.85/- చొ॥న ఇస్తే, ఈ

సంవత్సరం రూ. 65/- చొ॥న ఇస్తున్నారు. అందువల్ల, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చూడాలని కోరుకుంటున్నాను.

డా॥ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- సర్, గౌరవనీయులైన బాబాజీరావుగారు పొగాకు రైతుల గిట్టుబాటు ధర గురించి ప్రస్తావించారు. దానిని సంబంధిత మంత్రిగారికి చెప్పి చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి ఎ.వి.లక్ష్మీదేవమ్మ (తంబళ్ళపల్లె):- అధ్యక్షా, ఇది హోం మినిస్టర్ గారికి సంబంధించిన విషయం. నా నియోజకవర్గంలోని పెద్ద తిప్ప సముద్రం మండలంలో 17.1.99వ తేదీ అర్ధరాత్రి ఎలిమెంటరీ స్కూల్‌లో సుబ్రహ్మణ్యం, మల్లికార్జున్ అనే ఇద్దరు అన్నదమ్ములను హత్య చేయడం జరిగింది. సుబ్రహ్మణ్యం అక్కడ స్కూల్‌లో టెంపరరీగా వాచ్‌మెన్‌గా వుండేవాడు. ఆ ఇద్దరినీ చంపి, అక్కడ వున్న టి.వి.ను తీసుకు పోవడం జరిగింది. ఈ సంఘటన జరిగి దాదాపు 2 నెలలు అయింది. ఇంతవరకు అక్కడ వున్న పోలీసు డిపార్ట్‌మెంట్‌వారు ఈ కేసు గురించి ఎటువంటి అరా తీయలేదు. ఆ ఇద్దరి అన్నదమ్ముల తండ్రి పోలీసుస్టేషన్‌కు వెళ్ళి పదే పదే అడిగినప్పటికీ పోలీసువారు ఏ మాత్రం అరా తీయడం జరగలేదు. అక్కడ ప్రజలు భయభ్రాంతులు అవుతున్నారు. మార్చి 3వ తేదీన మలకల చెరువు మండలంలో నాగలక్ష్మమ్మ అనే వైశ్య మహిళ ఇంటిలోపలికి పట్టపగలు 3.00 గంటలకు వెళ్ళి ఆమెను చంపి, ఇంటిని దోచుకోవడం జరిగింది. ఆ విషయంలో కూడా పోలీసులు ఇంతవరకు ఎంక్వైరీ చేయలేదు. అది పేద ప్రజలు వుండే తాలూకా. బయట పనులకు వెళ్ళినపుడు దొంగతనాలు చేసి మనుషులను చంపడం జరుగుతోంది.

పోలీసు డిపార్ట్‌మెంట్‌పట్ల ప్రజలలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరు ఈ వ్యక్తులను చంపారో, దొంగతనం చేసారో 10, 15 రోజులలోగా ఎంక్వైరీ చేయించాలని హోం మంత్రిగారిని నేను కోరుతున్నాను. ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. ఏ సమయంలో ఏమవుతుందోనని ప్రజలు ఆందోళనతో వున్నారు. పోలీసు డిపార్ట్‌మెంట్ మీద ప్రజలకు నమ్మకం పోయింది. కాబట్టి ఈ కేసు మీద వెంటనే చర్య తీసుకోవాలి. 2 నెలలలో 3 మర్డర్లు జరిగాయి. ఇంత ఘోరంగా చంపినా కూడా పోలీసు డిపార్ట్‌మెంట్ ఇంతవరకూ కూడా హంతకులను ఐడెంటిఫై చేయలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు 2 విషయాలు చెప్పారు. నేను ఎంక్వైరీ చేయించి చర్య తీసుకుని, ఏ చర్య తీసుకున్నామో వారికి ఇన్‌ఫార్మ్ చేస్తాము.

(శ్రీమతి వై. సీతాదేవిచే అంతరాయం)

పోలీసువారు అన్ని చర్యలూ తీసుకుని అరెస్టు చేసిన తరువాత గౌరవ సభ్యులు పేపర్లలో చూసి మాట్లాడుతున్నారు.

శ్రీ వై. శ్రీనివాసరావు (గురజాల):- అధ్యక్షా, ఇది మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌గారికి సంబంధించిన విషయం. గురజాల నియోజకవర్గ పరిధిలో దాచేపల్లి మండలంలోని జంగల గ్రామంలో సుమారుగా 5,000 మందికిపైగా జనాభా వున్నారు. ఆ గ్రామంలో గత 10 ఏళ్లకుపైగా మలేరియా వ్యాధి వుందని గ్రామస్థులు చెబుతున్నారు. వారి లెక్కల ప్రకారం బోదకాలు వ్యాధి గత 10 ఏళ్లకు పైగా 500 మందికి వున్నదని చెబుతున్నారు. వారు ఆ వ్యాధి బారినపడి తీవ్రంగా ఇబ్బందులు పడే ప్రమాదం వుంది. అక్కడ ప్రాచీన వైభావాలకు చిహ్నంగా వున్న 101 బావులు 101 ధర్మసత్రాలూ వున్నాయి. బావులలో వున్న మురికి నీరు దోమలకు నిలయంగా మారింది. ఆ కారణంగా వారు మలేరియా వ్యాధి బారిన పడుతున్నారని వారు చెబుతున్నారు. గ్రామంలో త్రాగునీటి సమస్య వున్నందువల్ల గ్రామస్థులు ఆ నీటిని త్రాగి ఇబ్బందులు పడుతున్నారు. వైద్య సిబ్బంది

1.10 ఎన్నడూ గ్రామాన్ని సందర్శించి రక్తపరీక్షలు చేసి మందులు ఇచ్చిన పాపాన
మ. పోలేదు. మంత్రిగార్కి పేపర్ కటింగ్స్ పంపిస్తాను. ఈ మొత్తం వ్యవహారాన్ని పరిశీలించి ప్రజలను కాపాడాల్సినదిగా కోరుతున్నాను.

(పేపర్లను గౌ. ఉపసభాపతి ద్వారా వైద్య, ఆరోగ్య మంత్రికి అందజేసారు)

డా॥ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాను. వెంటనే అధికారులను పంపించి చర్యలు తీసుకొంటాను.

శ్రీ ఎం. మల్లేశం (మేడారం):- అధ్యక్షా, నేను చెప్పబోయే అంశం రెవిన్యూ శాఖ మంత్రికి సంబంధించింది. రామగుండం మండలంలో 30 గ్రామాలు ఉన్నాయి. రామగుండం రూరల్ ఏరియాలో నాలుగు లక్షల జనాభా ఉంది. అంటే నియోజకవర్గం కంటే ఎక్కువ జనాభా అర్బన్ ఏరియాలో ఉంది. అక్కడ రూరల్‌కి, అర్బన్‌కి కలిపి ఒకే ఎం.ఆర్.ఓ. ఉన్నారు. ముఖ్యమంత్రిగారు మొన్నీ మధ్యన వచ్చి 10 వేల పట్టాలు ఇవ్వమని ఆదేశించారు. దీంట్లో అవకతవకలు జరుగుతున్నాయి. పాఠశాలల విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకోవాలంటే ఇబ్బందులకు గురౌతున్నారు. ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు. అక్కడ ఒక ఎం.ఆర్.ఓ.కి బదులు ఇద్దరు ఎం.ఆర్.ఓ.లను నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

డా॥ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- సభ్యులు చెప్పిన విషయాన్ని నేను నోట్ చేసుకొన్నాను. సంబంధిత శాఖ మంత్రికి పంపిస్తాను.

## అర్జీల సమర్పణ

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, మహిళా మరియు స్త్రీ అభివృద్ధి సంస్థలో బాల్‌వాడీ టీచర్లుగా క్రాఫ్ట్ టీచర్లు, ఆర్గనైజర్లుగా 10, 15 సంవత్సరాల నుండి పని చేస్తున్న వారికి ప్రమోషన్స్ ఇవ్వడంలేదు. ఐ.సి.డి.ఎస్.లో అంగన్‌వాడీ కార్యకర్తలుగా పనిచేసే వారికి వెంటనే ప్రమోషన్స్ ఇస్తున్నారు. కరీంనగర్ నుండి మహిళా టీచర్లు వచ్చి అప్లికేషన్ ఇచ్చారు. తమరు దయచేసి దీనిని పరిశీలించి వారికి తగు న్యాయం చేయాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ని గౌ. ఉపసభాపతికి సమర్పించారు)

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, విజయవాడ బాబాజీపేటకి సంబంధించిన వడ్లమూడి నాగలక్ష్మి అనే ఆవిడ తన భర్త శ్రీ మాలకొండయ్యని 8వ తేదీ సాయంత్రం కొంతమంది కార్లో వచ్చి అందరూ చూస్తుండగానే కిడ్నాప్ చేసి తీసుకొని వెళ్ళారనీ, ఇప్పటికీ అతని జాడ తెలియలేదనీ ఆమె ఆందోళన చెందుతూ ఒక పిటీషను ఫ్యాక్స్ ద్వారా నాకు పంపించింది. ఈ పిటీషన్‌ని నేను మీకు పంపిస్తున్నాను వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ని గౌ. ఉపసభాపతికి సమర్పించారు)

శ్రీ ఎన్.నర్సింహారెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రములో వృత్తి ఉపాధ్యాయులు దాదాపు 15 వందల మంది ఉన్నారు. వీరికి కనీస వేతనాలు లేవు. వీరు అవస్థలు పడుతున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని అసెంబ్లీలో మేము కోరితే ప్రభుత్వం ఒప్పుకొంది. వీరి కోర్కెలకు సంబంధించిన పిటీషను మీకు పంపిస్తున్నాను. దయచేసి పరిశీలించి చర్యలు గైకొనండి.

(పిటీషన్‌ని గౌ. ఉపసభాపతికి సమర్పించారు)

శ్రీ జె. రంగారెడ్డి:- అధ్యక్షా, మిర్యాలగూడాలోని కె.ఎన్.ఎం. డిగ్రీ కళాశాలని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు, విద్యార్థులు అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ముఖ్యమంత్రిగారు షెల్ప్ క్లియరెన్సు సందర్భంగా మిర్యాలగూడా వచ్చినప్పుడు ప్రామిస్ కూడా చేశారు. అయినప్పటికీ ఇంతవరకు హ్యాండోవర్ చేసుకోలేదు. ప్రభుత్వం వెంటనే హ్యాండోవర్ చేసుకోవాలని వారు పిటీషన్ ఇచ్చారు. పిటీషన్‌ని పంపిస్తున్నాను. మీరు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(పిటీషన్‌ని గౌ. ఉపసభాపతికి సమర్పించారు)

ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంకల విషయము

అనంతపురంలోని ప్రభుత్వ జూనియరు కళాశాలలో జూనియరు లెక్చరర్ల సర్వీసు రిజిష్టర్లు కనబడకుండా పోవడానికి సంబంధించి

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, అనంతపురంలో ప్రభుత్వ బాలికల జూనియరు కళాశాలలేగాక, మరొరెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు కూడా వున్నాయి. తమ కళాశాలలో ఒక జూనియరు లెక్చరరుకు సంబంధించిన సర్వీసు రిజిష్టరు నుండి 8 పుటలు (4 షీట్లు) కనబడకుండా పోయినట్లు తనదృష్టికి వచ్చిందని అనంతపురం, పాత పట్టణంలోగల ప్రభుత్వ జూనియరు కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు. సర్వీసు

రిజిష్టర్లను ఒక సీనియరు అసిస్టెంటు కస్టడీలో భద్రపరచడమయినదని ఆయన తెలియ జేశారు. 31-8-1998 తేదీవరకు శ్రీమతి పద్మావతి సీనియరు అసిస్టెంటుగా పనిచేశారు. ఆమె తన సీటుపని బాధ్యతలను ఒక జూనియరు అసిస్టెంటు – టైపిస్టుకు అప్పగించారు. 4-2-1999 తేదీన ఒక కొత్త సీనియరు అసిస్టెంటును పోస్టుచేసేవరకు, సదరు జూనియరు అసిస్టెంటు–టైపిస్టు పనిచేశారు. తెలుగు జూనియరు లెక్చరరు శ్రీ ఎస్. నారాయణకు సరెండరు లీవు జీతాన్ని మంజూరు చేయడంకోసం ఫిబ్రవరి 15వ తేదీ మధ్యలో ఎస్.ఆర్.ను తనిఖీ చేసినపుడు లీవు బ్యాలెన్సు, తదితర సమాచారంగల 8ర పుటలను సర్వీసు రిజిస్టరు నుండి ఎవరో చించివేసినట్లు గమనించడమయినది. ఈ విషయాన్ని సీనియరు అసిస్టెంటు కళాశాల ప్రిన్సిపాలుకు తెలియజేశారు. సరెండరు లీవు జీతాన్ని లెక్చరరుకు చెల్లించడం జరిగింది. శ్రీ నారాయణ ఎస్.ఆర్.ను తిరిగి తయారు చేయడానికి ఎస్.ఆర్. జిరాక్సు ప్రతిని సేకరించవలసిందిగా సీనియరు అసిస్టెంటును ఆదేశించినట్లు ప్రిన్సిపాలు తెలియజేశారు. సర్వీసు రిజిస్టరును తిరిగి తయారు చేయడానికి శ్రీ ఎస్. నారాయణ నిరాకరించారని ప్రిన్సిపాల్ తెలియజేశారు. కడపలోని ఉన్నత విద్యాశాఖ ప్రాంతీయ జాయింటు డైరెక్టరు ఆదేశాలపై కళాశాలలోని అన్ని సర్వీసు రిజిస్టర్లను పూర్తిగా తనిఖీ చేయడమయిందని, అన్ని ఇతర ఎస్.ఆర్.లు సక్రమంగానే వున్నాయని ఆయన తెలియ జేశారు.

ఈ సంఘటనపై ప్రభుత్వం వెంటనే విచారణకు ఉత్తరువు చేస్తుంది. అందుకు బాధ్యులైన దోషులను శిక్షించడమవుతుంది.

శ్రీ కె. జయరాం (సింగనమల):– అధ్యక్షా, జరిగిన దానికి మంత్రిగారు చెప్పిన సమాధానానికి సంబంధంలేదు. శ్రీ ఎస్. నారాయణగారి ఎస్.ఆర్. మూడు వాల్యూమ్స్‌లో ఉంది. అందు ఒకటవ వాల్యూమ్‌లో 13, 14 పేజీలను తీసేశారు. రెండవ వాల్యూమ్‌లో 23, 24 పేజీలను తీసేశారు. మూడవ వాల్యూమ్‌లో 9, 10, 11, 12 పేజీలను తీసేశారు. ఆ విధంగా 8 పేజీలు తీసేశారు. ఇది ఏదో పొరపాటుగా జరిగిన విషయం కాదు. ఆ కళాశాల ప్రిన్సిపాల్‌కి సిబ్బందికీ రెండు మూడు సంవత్సరాల నుండి పడడంలేదు. ఆయన ఎక్కువ ఫీజు వసూలు చేసి తక్కువ సొమ్మును గవర్నమెంట్‌కి క్రెడిట్ చేశారు. దీని విషయమై లెక్చరర్లు ప్రొటెస్టు చేస్తే ఆ రోజు నుండి ప్రిన్సిపాల్ వీరిపై కక్ష పెట్టుకొని హెరాస్ చేస్తున్నారు. మీర్‌జాన్ అనే లెక్చరర్ రంజాన్ పండుగ ఉపవాస రోజుల్లో జన్మభూమి కార్యక్రమంకి హాజరు కాకుండా ఉండేదుకు కలెక్టర్ నుండి పర్మిషన్ తీసుకొన్నప్పటికీ, ప్రిన్సిపాల్ ఆయనను (మీర్‌జాన్) ఎగ్జమ్ప్ట్ చేయలేదు. ఈ విషయమై ప్రిన్సిపాల్‌కి ఆయనకి పోట్లాట జరిగితే ఎస్. నారాయణ మిగతా వారు సర్దుబాటుకి వెళ్లితే ప్రిన్సిపాల్ వారిని చెప్పుతో కొడతాను ఎవరు మధ్యలో వచ్చినా అని అనడం జరిగిందట.

విషయము : అనంతపురంలోని ప్రభుత్వ జూనియరు కళాశాలలో జూనియరు లెక్చరర్ల సర్వీసు రిజిష్టర్లు కనబడకుండా పోవడానికి సంబంధించి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ కె. జయరాం:- సిబ్బందిని ఆ విధంగా ఒక ప్రిన్సిపాల్ అంటే అది కళాశాల అనిపిస్తుందా? దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను. అదే కాలేజీలో కమిస్ట్రీ లెక్చరర్ శ్రీ కిష్టప్ప అనే ఆయనకి హార్ట్ ఆపరేషన్ చేయించుకోమని డాక్టర్లు చెపితే ఆయన సిలబస్ తొందరగా కంప్లీట్ చేయాలని ల్యాబ్‌ని ఓపెన్ చేయమని అటెండర్‌ని అడిగితే ఆ అటెండరు రాలేదు. కిష్టప్ప ప్రిన్సిపాల్‌కి చెపితే ఆయన అటెండరుపై చర్య తీసుకోకుండా వీరిద్దరి మధ్య కొట్లాట పెట్టాడు. ఈ విషయం పోలీసులవరకు వెళ్లింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు క్లారిఫికేషన్ అడగండి. 304 క్రింద మాట్లాడినట్లు మాట్లాడితే ఎట్లా?

శ్రీ కె. జయరాం:- మొన్నమధ్య పేపర్‌లో వచ్చింది. తెలుగులో ఎస్. నారాయణ పాఠం చెపితే ఆ సబ్జక్టులో 11 శాతం మార్కులు వచ్చాయని చెప్పారు. ఆక్చువల్‌గా 65 నుంచి 87 శాతం తెలుగు సబ్జక్టులో వచ్చాయి. హిస్టరీలో 40 నుంచి 70 శాతం వరకు వస్తే ప్రిన్సిపాల్ 11 శాతమే వచ్చాయని తెలియజేశారు. నిల్ మార్కులు వచ్చిన సబ్జక్టు వారి గురించి ఈయన ఏమీ అనడంలేదు. ప్రిన్సిపాల్ ఒక్క క్లాస్ కూడా తీసుకోకుండా తన ఛేంబర్‌లోనే కూర్చొని ఉంటున్నాడు. ఆ కాలేజీలో రెండు గ్రూప్స్ ఉన్నాయి. ఇద్దరు లెక్చరర్లు ప్రిన్సిపాల్‌కి సపోర్టు చేస్తున్నారు. 9 మంది లెక్చరర్లు అగెనెస్టుగా ఉన్నారు. ఈ 9 మందినీ రోజు ఏదో ఒక విధంగా మానసికంగా ఆందోళనకు ఆయన గురి చేస్తున్నారు. ప్రిన్సిపాల్‌పై కంప్లయింట్ ఇస్తే ఆయన స్టేట్ లెవల్లో ఏదో ఒక విధంగా మేనేజ్ చేసుకొంటున్నారు. ఈయన సామాన్యుడు కాడు. కాలేజీ ప్రభుత్వ రూల్స్ ప్రకారంగా జరగడంలేదు. ఆయన ఇష్టానుసారంగా కాలేజీని నడిపిస్తున్నాడు. అందుకని నిష్పక్షపాతియైన అధికారిచే యింక్వయిరీ చేయించండి. సంబంధిత పేపర్స్ అన్నీ మీకు నేను పంపిస్తున్నాను. వెంటనే అన్ని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

1.20 మ. శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. గవర్నమెంటు జూనియర్ కాలేజీ భవనాన్ని ఎలాంటి అనుమతి లేకుండా ఉపయోగించడం, ఒక లెక్చరర్ ఎస్.ఆర్.లోని పేజీలను చించివేయడం, ఇతర లెక్చరర్లను వేధించడం, అనేక విధాలుగా విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేయడం, ఇష్టం వచ్చినట్లుగా ఫీజులు కట్టించుకోవడం చేస్తున్నారని అనంతపురం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్‌మీద అనేక ఫిర్యాదులు వున్నాయి. ఈ విషయమై కాల్ అటెన్షన్ క్రింద మేము ప్రస్తావనకు తెస్తే,

మంత్రిగారు ప్రభుత్వం ఈ విషయమై ఆలోచిస్తుందని, విచారణ చేస్తుందని చెప్పడం సరి అయినదికాదు. అలాంటి ప్రిన్సిపాల్‌మీద వెంటనే చర్య తీసుకోవాలి. ఖచ్చితమైన చర్యలు చేపట్టేలా, ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతున్నాము. ప్రయోజనకరమైన యాక్షను తీసుకోవాలి. విచారణ నిమిత్తం ఆదేశాలు జారీ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ప్రతిభా భారతి, కె.:- ప్రిన్సిపాల్‌మీద వుంటే, గౌరవ సభ్యులు ఇన్ఫర్మేషను ఏదైతే చెప్పారో అది మాకు యిచ్చినట్లయితే తప్పనిసరిగా ప్రిన్సిపాల్‌ను శిక్షించడం జరుగుతుంది. వారిమీద ఎంక్వయిరీ జరపాలని గౌరవ సభ్యులు జయరాంగారు, రామకృష్ణగారు చెప్పారు. నేను కూడా మొన్న 7వ తారీఖున అనంతపురం వెళ్ళాను. అక్కడ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్‌పైన లెక్చరర్స్ నాకు రిప్రజెంటేషన్ యిచ్చారు. కడప ఆర్.జె.డి.తో ఎంక్వయిరీ చేయిస్తాను. ఆయనను అక్కడే వుంచడం విషయమై అనుమానాలు వుంటే, ఆతనిని అక్కడ నుంచి షిఫ్ట్ చేయించి, ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత యాక్షను తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రామకృష్ణ:- మంత్రిణిగారు విచారణకు ఆదేశిస్తాము అన్నారు. సంతోషం. మా దగ్గరవున్న సంబంధిత డీటేల్స్ అన్నీ వారికి పంపిస్తాను. ఆయనను అక్కడే వుంచకుండా, బదిలీ చేయాలి. ఆ తరువాత విచారణకు ఆదేశాలు యివ్వాలి. అందుకు మంత్రిగారు ఆమోదించాలని కోరుతున్నాము.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- వారి దగ్గర ఇన్ఫర్మేషనును నాకు పంపించండి. దానిపైన తప్పకుండా కడప ఆర్.జె.డి.గారితో ఎంక్వయిరీ చేయించి, యాక్షను తీసుకోవడం జరుగుతుందని, ఎంతటి వారినైనా వదిలేదిలేదని, ఆయనను బదిలీ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాల్ అటెన్షన్ రెండు పోస్టుపోను చేయడం జరిగింది. సి.పి.ఎం. పార్టీ వారు డిమాండ్స్‌ను గూర్చి మాట్లాడండి.

### 1999-2000 సం॥నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థన – ఆరవరోజు వ్యవసాయం మరియు తదితర అభ్యర్థనలపై చర్చ (కొనసాగింపు)

శ్రీ సి.హెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, వారం రోజుల తరువాత అయినా అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. వ్యవసాయం, పశు సంవర్థక శాఖ, మత్స్యశాఖ, అటవీ శాఖ మొదలైన వాటిమీద మాట్లాడమన్నారు. ఈ విషయాలపై తమ దృష్టికి కొన్ని విషయాలను తెస్తాను.

మన రాష్ట్రం, మన దేశం వ్యవసాయక ప్రాధాన్యతగలవిగా అంటున్నారు· ఇక్కడి ప్రజలందరూ కూడా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు· ఈ విషయమై మన రాష్ట్రానికి గొప్ప పేరు వుంది· ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణ అని పిలుస్తారు· అలాంటి మన రాష్ట్రంలో ఈనాడు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు· స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు గడచి, స్వర్ణోత్సవాలను జరుపుకుంటున్నాము· అయితే ఇన్నాళ్ళ కాంగ్రెసు వారిపాలన కానీయండి, ఇప్పుడు వచ్చిన తెలుగుదేశం పార్టీవారు కానీ ఒక ప్రణాళిక ప్రకారం పోకపోవడం మూలంగా ఇలాంటి దుర్భర, దౌర్భాగ్య స్థితి ఏర్పడిందని తమ దృష్టికి తెస్తున్నాను· మన రాష్ట్రం ఇంతగా వెనుకబడి పోవడానికి వ్యవసాయ సంక్షోభము స్పష్టమైన కారణం అని తెలుస్తున్నది· వ్యవసాయాభివృద్ధిపట్ల పాలకులకు పట్టుదల లేకపోవడమే ఇందుకు కారణం, నాడు 1991లో కాంగ్రెసు ప్రభుత్వంలోనూ, నేడు టి·డి·పి· పాలనలోనూ పూర్తిగా సామ్రాజ్యవాదం అన్నది, రాష్ట్ర ప్రయోజనాలమీద, వ్యవసాయ ప్రయోజనాలమీద కాకుండా ప్రపంచబ్యాంకు నుండి అప్పులు తెచ్చుకోవడంకోసం వినియోగించబడుతున్నది అన్న విషయాన్ని మనం ఒప్పుకోకతప్పదు· నిజానికి బిచ్చం తెచ్చుకోవడానికి తిరగడంతో సరిపోతోంది· ఎక్కడా ప్రజల సమస్యలకు సంబంధించి, వ్యవసాయానికి సంబంధించి చర్చకు రావడంలేదు· వ్యవసాయంలో మనం ఎందుకు వెనుక బడుతున్నాం అన్న ఆలోచన ఎవరికీ లేదు· వ్యవసాయం గూర్చి ప్రచారం సాగిస్తున్నారు తప్ప ప్రయోజనకరమైన పనులు చేపట్టబడడంలేదు· అసలు బేస్ లేకుండా షో పుటప్ మాత్రం, పైపై కార్యక్రమాల ద్వారా, ప్రచారంద్వారా చేస్తున్నారు· బేసికల్‌గా మార్పులు తెచ్చేందుకుగాను ఎలాంటి చట్టాలు, సవరణలు తేవడంలేదు· ఈ విషయాలను మనమంతా గమనించాలి·

ఈరోజు ఈ ప్రభుత్వం విజన్ 2020 అని కార్పొరేట్ వ్యవసాయాన్ని మన దేశంలో, మన రాష్ట్రంలో అభివృద్ధి చేయాలంటున్నారు· అమెరికాలో కార్పొరేట్ వ్యవసాయంగా బాగా అభివృద్ధిని సాధించిందని మంత్రిగారు అంటున్నారు· అక్కడ 40 శాతం మంది మాత్రమే ఈ వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు· మన ఆంధ్రప్రదేశ్‌లో భూమిని నమ్ముకుని జీవించే వారు నూటికి 80, 90 శాతం ప్రజలున్నారు· వీరంతా వ్యవసాయ కార్మికులుగా, రైతులుగా జీవనం సాగిస్తున్నారు· అమెరికాతో మన రాష్ట్రాన్ని పోల్చడం సరికాదు·

విజన్ 2020 గూర్చి ప్రచారం సాగించడం జరుగుతోంది· అయితే ఈ కార్పొరేట్ వ్యవసాయరంగం అభివృద్ధిని గూర్చి ప్రభుత్వం ఒక ఎక్స్‌పరిమెంట్ చేయడం జరిగింది· ఆ ఎక్స్‌పర్‌మెంట్ మన ముఖ్యమంత్రిగారి నియోజకవర్గం కుప్పంలో చేశారు· ఈ విషయమై పత్రికలలో వార్తలు కూడా వచ్చాయి· మన రాష్ట్రంలో ఇది ఫేల్ అయిందని కూడా పత్రికలలో వ్రాయబడింది· దీనిని కూడా మనం పరిశీలించాల్సి వుంది·

వ్యవసాయరంగంలో మనం వెనుకబడి పోయాము అనడానికి మచ్చుకు ఒక ఉదాహరణ, 10 ఏళ్ల క్రితం మన రాష్ట్రంలో, దేశంలో 32 శాతం రైతులు వుండే వారు. నేడు 27 శాతానికి పడిపోయిన పరిస్థితి ఏర్పడింది. అలాగే అప్పుడు వ్యవసాయ కూలీలు 34 శాతం వుంటే, ఇప్పుడు అది 40 శాతానికి పెరిగింది. దీనిని బట్టి వ్యవసాయరంగంలో ఎంత వెనుకబడి పోతున్నామో మనకు తెలుస్తున్నది. అందువల్ల వ్యవసాయరంగంలో మనం ఎందుకు వెనుకబడుతున్నామన్న దానిగూర్చి కొన్ని ముఖ్యమైన, కీలకమైన అంశాలను గూర్చి ఆలోచించాలి. వ్యవసాయాభివృద్ధికోసం ప్రణాళికను ఏర్పాటు చేసుకుని, బేసికల్ పాయింట్స్‌ను గుర్తించి మారుతున్న పరిస్థితులకనుగుణంగా పంటల దిగుబడి వుండేట్లుగాను, బడ్జెటులో ఎక్కువ నిధులను కేటాయించడం గూర్చి చర్చించవలసి వుంది. అలా చర్చచేయడం జరిగిందాని నేను అడుగుతున్నాను? అలాగే వ్యవసాయరంగానికి సంబంధించి, దోహదకారకులైన వ్యవసాయ చట్టాలను మార్పు చేయడంద్వారాను, ఆ చట్టాలను సవరించడంద్వారాను, అవసరమైన విధంగా రైతాంగానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను ఏర్పాట్లు మీరు చేశారాని అడుగుతున్నారు? మీరు వ్యవసాయాభివృద్ధి నిమిత్తం ఏవిధంగా, ఏ రకమైన ఆలోచన చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయాభివృద్ధికి అవసరమైన మార్పులు తేవడం, పెట్టుబడులను ఏర్పాటు చేయడం, ప్రచారం సాగించడం, అలాగే వ్యవసాయరంగం నిమిత్తం బడ్జెటులో నిర్ణయించబడిన నిధులను ఎప్పటికప్పుడు, ఎవరికి వారు, ఎక్కడికక్కడ సవ్యంగా ఉపయోగిస్తున్నారాని నేను ప్రశ్నిస్తున్నాను. బడ్జెటులో కేటాయించబడిన నిధులు కోట్లాది రూపాయలు సక్రమంగా వినియోగిస్తున్నారా అని నేను ప్రశ్నిస్తున్నాను.

1-30 మ. 4,5 సంవత్సరాల చరిత్ర చూసినా పెరుగుదల ఎందులోను కనిపించడంలేదు. ఇన్ని కోట్ల రూపాయలు ఏమైపోతున్నాయో మీరు ఎప్పుడైనా పరిశీలించారా? ఎప్పుడైనా స్పెసిఫిక్‌గా చర్చకు కేటాయించారా? ఈ బడ్జెటు ప్రతి సంవత్సరం పెట్టాలి కాబట్టి పోయినసారి ఇంత కేటాయించాము ఇప్పుడు ఇంత కేటాయించామని చెప్పి లేదా ఎక్కువ తక్కువ పేరుతోటి రొటీన్‌గా ఆమోదం పొందడంకోసం చూస్తున్నాము తప్ప మరొకటికాదు. దీనిమీద స్పెసిఫిక్‌గా ప్రత్యేకంగా రాడికల్ మార్పు తీసుకొచ్చి ప్రత్యామ్నాయ విధానాలు పెట్టి .నేను చేసిన కృషి ఫలితంగా ఇంత భూమి సాగులోకి వచ్చింది, ఆహార ధాన్యాల దిగుబడులు పెరిగాయని చెప్పేటటువంటి పద్ధతి ఉన్నదా' అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము. ఇది ఎందుకు జరగడంలేదు అని మంత్రిగారు ఆలోచించవలసిన అవసరం ఉన్నది. అభివృద్ధి జరగాలంటే భూసంస్కరణ అమలు జరపడమే ప్రధానమైన కీలకమైన సమస్య అని చెప్పి మనవిచేస్తున్నాను. భూ సంస్కరణలు ఎక్కడ అమలు జరిపారో, భూమి సాగులోకి వచ్చిందో అక్కడ మాత్రమే డెవలప్ అయింది; తప్ప అది లేనటువంటి చోట్ల అన్నీ దెబ్బతినిపోయే పద్ధతిలో ఈ రాష్ట్రంలో అవలంబిస్తున్నారు. కాబట్టి భూసంస్కరణలు అమలు జరపకపోతే ఈ రాష్ట్రంలో మార్పురాదు. ఈ సమస్యను గుర్తించవలసిన అవసరం

ఉన్నది. ఈ రాష్ట్రంలో కొంత భూమి పంచిన మాట నిజమే నేను కాదనడంలేదు. కాని పంచిన భూములు అన్నీ కాగితాలు మీదనే ఉన్నాయి తప్ప దున్నే వాని చేతుల్లోకి పోయినటువంటి పరిస్థితి ఎక్కడ కనబడడంలేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇప్పుడు ముఖ్యంగా విజన్ 2020లో చెప్పినట్లుగా ఈ భూములు అన్నిటిని కార్పొరేటు సంస్థలకు పెద్ద పెద్ద కంపెనీలకు యుద్ధ ప్రాతిపదికన ఇచ్చివేసి వాటిని అమలు చేయడానికి చాలా తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. బిజినెస్ స్కూలు పెట్టడం కోసం అక్కడ ఉన్నటువంటి దళిత రైతులను, చిన్న రైతులను వెంటనే ఖాళీ చేయించారు. బిజినెస్ స్కూలు పెట్టడంకోసం యుద్ధ ప్రాతిపదికన పనిచేసుకొంటూ పోతున్న వేళ్ళ ఆలోచన ఏ దిక్కు పోతున్నదో ఒక చిన్న ఉదాహరణ మాత్రమే మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. తెలంగాణా ఏరియాలో ప్లాంటేషన్, కోస్తా తీర ప్రాంతంలో రొయ్యలు అన్నిటిని పెద్దపెద్ద కంపెనీలకు ఇచ్చేటటువంటి పరిస్థితి చూసినట్లయితే ఈ రోజు వ్యవసాయరంగంమీద ఏ దిక్కుకు పోతున్నారో మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది. కష్టపడి పనిచేసే వాడిచేతుల్లో భూమిలేదు. భూమి సాగుచేయనటువంటి వ్యక్తుల చేతుల్లో వేలాది ఎకరాల భూమి ఉన్నది. ఫలితం రమ్మంటే ఎట్లా వస్తుంది? కష్టపడి పనిచేసే వాడికి భూములు అందించి కావలసినటువంటి వనరులు కల్పించాలి. పనిచేయని వాళ్ళ చేతుల్లో వేలాది ఎకరాలు భూమి పెట్టి వ్యవసాయరంగంలో మార్పు రావాలంటే ఏరకంగా వస్తుందని చెప్పి ఈ సందర్భంగా అడుగుతున్నాను. ప్రభుత్వం వారు ఇచ్చిన లేటెస్టు స్టాటిస్టిక్స్ ఎకనమిక్ సర్వే ప్రకారంగా 6 శాతం భూస్వాముల చేతుల్లో 32 శాతం భూమి ఉన్నది. 94 శాతం మంది పేద రైతుల చేతుల్లో 60 శాతం భూమి వుంది అని ప్రభుత్వం వారి లెక్కల్లోనే చెప్పారు. వాళ్ళకి టైటిల్సు లేవు, వాస్తవాలు గమనించకుండా, రావాలి, రావాలి అంటే ఎక్కడ నుండి వస్తుంది. ఈ రాష్ట్రంలో ఏవిధంగా మార్పు వస్తుంది. వ్యవసాయంలో పూర్తిగా నష్టపోయిన రైతులు దెబ్బ తిన్నారని ఒక ప్రక్క చెబుతునే ప్రభుత్వం మాత్రం వ్యవసాయరంగాన్ని కాపాడుకోవాలని స్వయం సమృద్ధి చేసుకోవాలని ఆలోచన ఉన్నదా? వాళ్ళు అంతా ఎక్స్‌పరమెంటు చేసుకొని పేటెంటు హక్కుల కోసం వాళ్ళయొక్క పద్ధతుల్లో ఈ రాష్ట్రంమీద రుద్దడంకోసం చేస్తున్నటువంటి విశ్వప్రయత్నాలు అన్నిటిని ఏ రకంగా అవకాశం కల్పించారు? టెర్మినేటర్ విత్తనాలు చాలా ప్రమాదకరమైనవని మోన్‌సెంటు కంపెనీలతో కొల్యాబ్ అయిపోయి ఏవిధంగా నష్టపోతున్నారో గత శాసనసభలో చాలా తీవ్రంగా చర్చ జరిగింది. అందరిని కాపాడతామని చెప్పారు. దానిని రాజకీయంగా మార్చివేసి టెర్మినేటర్‌కాదు బోల్‌గార్డు అన్నారు. ఈ ప్రాసెస్ ఎక్కడకు దారితీసిందో దీనియొక ఫలితమే అని చెప్పి, సీరియస్‌చేసి కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వంవరకు వ్యవసాయ రంగంపై చూపు తక్కువగా వుంది. ఇది ఒక నిదర్శనం. దీని ప్రభావం రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రం మన చేతుల్లో వుంటుందా. మన విత్తనాలు మనం పండించుకొంటామా అనేటటువంటి తీవ్రమైన సమస్య మనకు వస్తుంది. దానిని ఈ ప్రభుత్వం సీరియస్‌గా

చూడాలని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. స్వేచ్ఛా మార్కెటు కల్పిస్తామనే మాట చెబుతున్నారు. చాలా స్వేచ్ఛగా పంట పండించుకోడానికి అవకాశం ఉందని చెబుతున్నారు. ఈరోజు మన పంటలు ప్రపంచంలో స్వేచ్ఛగా అమ్ముకొని రైతులు బాగుపడే ఆలోచన ఉందా మీకు. ప్రత్తి, మిర్చి, పొగాకు రైతులు మొత్తం చాలా సంక్షోభంలో ఉండి ఆత్మహత్య చేసుకొనేటటువంటి పరిస్థితి ఉన్నది. ఈ రోజు వరంగల్, హైదరాబాదు, గుంటూరు, నిజామాబాదు జిల్లాల్లో రైతులు పండించిన పంటల ధరలు ..పోయి తీవ్రమైన ఆందోళన చేస్తున్నారు. ఈ స్వేచ్ఛా మార్కెటు ఉపయోగపడుతుంది అనుకొంటే ఇక్కడ ఉన్నటువంటి ప్రత్తి, మిర్చి, పొగాకు అంతర్జాతీయ మార్కెటు తీసుకుపోయి రైతులను కాపాడలేక పోతున్నారు. మీరు తీసుకొన్న పాలసీవల్ల రైతాంగానికి నష్టం వస్తుంది; వ్యతిరేకంగా చేస్తున్నది అనేది ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ రోజు ప్రపంచం అంతా దివాళ తీసిపోయి, ప్రపంచ మార్కెటు దెబ్బతినిపోయి తీవ్రమైన సంక్షోభంలో ఉన్నది. ఒప్పందం పేరుతోటి చొరబడి లోన్సు ఇస్తామని ఆశలు పెట్టి మన మార్కెటును సొంతం చేసుకోడానికి వాళ్ళు ప్రయత్నిస్తున్నారు. వాళ్ళ భ్రమలో పడిపోయి మొత్తం దిగుమతి చేసుకోడానికి ఆలోచన చేస్తున్నాము తప్ప మరొకటి కాదు. దేశ ప్రయోజనాలు కాపాడడంకోసం రిజర్వు బ్యాంకు నాధ్‌కర్ణిగారి అధ్యక్షతన ఒక కమిటీ వేశారు. వారు అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు ప్రకారం అంతర్జాతీయ మార్కెట్టులో మన పంటలకు ఆశాజనకంగా లేదు ఇది మనకు ఉపయోగపడదు అని చెప్పి వ్రాశారు. ఈ విషయం రిపోర్టులో పెట్టినట్లు చాలా స్పష్టంగా కనిపిస్తుంది. రిజర్వుబ్యాంకు వాళ్ళు వేసిన కమీషన్ చెప్పినా మనవాళ్ళకి అది అర్థం కావడంలేదు. స్వేచ్ఛా మార్కెటు బ్రతకదు అని అంటున్నారు. ఇక్కడ పండే ముఖ్యమైన ప్రత్తి, మిర్చి, పొగాకు పంటలకు స్వేచ్ఛ లేదు. కల్పించే అవకాశం లేదు. ఈ స్వేచ్ఛా మార్కెటు ఎవరికి ఉపయోగపడుతుంది? దేనికి ఉపయోగపడుతుంది. అనే ఆలోచన ఎప్పుడైనా వుందా? ప్రపంచ బ్యాంకు వాళ్ళు పాలో అంటే రాష్ట్రాన్ని దేశాన్ని మరచిపోయి మీరు చెబుతారా చెప్పండి అని చెప్పి ఆ మాట వినవస్తుంది తప్ప ఇంకొకటి వినపడదు. నాదకర్ణి రిపోర్టు ప్రకారం అంతర్జాతీయ స్వేచ్ఛా మార్కెటులో మన రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇచ్చే విషయంలో మీరు తీసుకొనేటువంటి చర్య ఏమిటి అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను. ఇప్పుడు స్వేచ్ఛా మార్కెటు పేరుతోటి పంట మొత్తం డిజైన్ చేసి వ్యవసాయ ప్రొడక్షన్ పెంచుకొంటూ ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకొంటే నిరుద్యోగం పెరుగుతుంది తప్ప మరొకటి కాదు అని చెప్పి ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్ చాలా క్లియర్‌గా చెప్పారు. ఉత్సాపట్నాయక్, వందనాశివన్ అందరూ కలసి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకొంటే రైతులు ఆత్మహత్యలు చేసుకోడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. మన విధానంలో మార్పు కనుక రాకపోతే దిగుమతి అవకాశం కల్పించి వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేస్తే విజన్ 2020 అందమైన కలలు చూడడానికి ఎవరు రైతులు మిగలరు అందరూ చస్తారు. అటువంటి ఆందోళన కల్గుతుంది. ఈ రాష్ట్ర అభివృద్ధికొరకు ఆనాడు

1.40 మ. గౌరవ ముఖ్యమంత్రి కీర్తిశేషులు ఎన్.టి.ఆర్.గారు కొంత ప్రయత్నం చేశారు. 1988లో స్టేట్ ల్యాండ్ యూజ్ బోర్డ్ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన ఏర్పాటు చేయటం జరిగింది. రాష్ట్రంలో ఉన్నటువంటి బౌడు భూములను, సుమారు 8 లక్షల ఎకరాలవరకు ఉన్న పాడైపోయిన బౌడు భూములను సాగులోకి తీసుకురావాలని, ఆవిధంగా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్ళవలెనని యోచించటం జరిగింది. స్టేట్ లెవెల్లో ఈరోజు వరకు దానిని రెవ్యూ చేసిన పాపాన పోలేదు. దాని గురించి చర్చించాలి. గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను, ఇప్పుడైనా దాని గురించి ఆలోచన చేస్తారా? ఈ రోజు వ్యవసాయం సంక్షోభంలో పడిపోయింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కంప్లీట్ చేయండి, బడ్జెట్ కాదు కదా ఎక్కువ సమయం ఇవ్వటానికి. ఇప్పటికే 20 నిమిషాలు అయిపోయింది.

శ్రీ సి.హెచ్. రాజిరెడ్డి:– 6 పద్దులు ఉన్నాయి సర్, సజషన్స్ చేస్తున్నాను. తొందరపడితే అన్యాయం చేసినట్లు అవుతుంది సర్. నేను ఆ ప్రయత్నంలోనే ఉన్నాను. గౌరవ మంత్రిగారికి మాత్రం ఒక్క విషయంలో నేను ధన్యవాదాలు చెబుతున్నాను. చాలా స్పష్టంగా వారి నివేదిక ద్వారా ఒప్పుకున్నారు. అదేమంటే ఈ రాష్ట్రంలో ఆహారధాన్యాల దిగుమతిలో వెనుకబడ్డాము, సాగుభూమి విస్తీర్ణంలో వెనుకబడ్డాము, బడ్జెట్ కేటాయించటంలో వెనుకబడ్డాము అన్నారు. అన్నింటిలో తిరోగమనమే, పురోగమనం ఇప్పట్లో సాధ్యం కాదన్న వాస్తవాన్ని మంత్రిగారు వెల్లడించినందుకు ధన్యవాదాలు చెప్పక తప్పదు. మంత్రిగారు చూస్తున్నారు, కోపం రావచ్చుగాని, వారిచ్చిన లెక్కల ప్రకారమే చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో 1988–89లో 80,24,000 హెక్టార్లు సాగులోకి వస్తే 1994–95లో 68 లక్షల హెక్టార్లు మాత్రమే సాగులో ఉంది. 1995–96లో 62 లక్షల హెక్టార్లు, 1996–97లో 65 లక్షల హెక్టార్లు, 1997–98లో కరువు ఉంది కాబట్టి 39 లక్షల హెక్టార్లు, 1998–99లో 68 లక్షల హెక్టార్లు సాగులోకి వచ్చాయి. అంటే మనం తిరిగి 1994 సంవత్సరానికి వెనక్కిపోయాము. దీనిని బట్టి చూస్తే ఉపయోగంలో ఉన్న వ్యవసాయభూమి ఎంతమేరకు తగ్గిపోయిందో చెప్పవచ్చును. ఆహారధాన్యాల ఉత్పత్తి విషయానికొస్తే 1988–89లో ఒక కోటి ఇరవై లక్షల టన్నుల ఆహారధాన్యాలు పండిస్తుంటే 1994–95 సంవత్సరంలో 117 లక్షల టన్నులు, 1995–96లో 119 లక్షల టన్నులు, 1996–97లో 136 లక్షల టన్నులు, 1997–98లో 108 లక్షల టన్నులు, ఇప్పుడు 1998–99లో 137 లక్షల టన్నులు అని అంచనా వేశాము అనే మాట చెబుతున్నారు. 1999–2000 సంవత్సరానికి 143 లక్షల టన్నుల పంట పండటానికి అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ విధమైన పరిస్థితులు ఉంటే మనం ఎక్కడ ఉన్నామో, ఏ విధమైన పరిస్థితిలో ఉన్నామో, ఏవిధంగా అడ్వాన్స్ అవుతున్నామో అర్థం చేసుకోవాలి. వారు ఇచ్చిన లెక్కలలో ఉన్నవే ఇవి. ఆ పద్ధతిలో రెవ్యూ చేసుకోమని మనవిచేస్తున్నాను. స్టాక్ రీత్యా

మొన్న 1996–97లో 9,265 మంది స్టాఫ్ ఉంటే 1998–99కి వచ్చేసరికి 9,553కి తగ్గించటమే రాష్ట్రంలో రైతాంగానికి ఉపయోగపడే స్టాఫ్‌ను తగ్గించవలసిన పరిస్థితి ఏర్పడినట్లు కనపడుతోంది. ఈ రోజు రాష్ట్రంలో విత్తనాల నియంత్రణ అంటున్నారు. ఇవన్నీ పరిశీలించినట్లయితే చాలా బాధాకరంగా ఉంటుంది. 1411 మంది ఇన్స్‌పెక్టర్లు ఉంటే, 3786 మంది లైసెన్స్‌డ్ డీలర్లు ఉంటే, 11,630 మంది మచ్చుకలను తీసుకున్నా రెండు సర్. 327 మంది కొత్త డీలర్లను ఇప్పుడు తమని రద్దు చేశారు. వారిమీద తీసుకున్న చర్య ఏమిటంటే ఏమీ లేదు సర్. నాలుగు సంవత్సరాల పరిస్థితి మొన్న చర్య జరగబోతుంది అంటున్నారు తప్పితే, స్పెసిఫిక్‌గా చర్య చేపట్టిన విషయంలేదు. రసాయనిక ఎరువుల పరిస్థితి మొన్న స్టేట్‌లో 3 ప్రయోగ కేంద్రాలు ఉన్నాయి. 134 నిశిష్ట ప్రమాణాలు లేనివిగా తేలినందున చర్య ప్రారంభమైనదన్నారు సర్. చర్య ప్రారంభమైనదనే పాయింటే దేనికి? ఏమి చేద్దామని అనుకుంటున్నారు? మీరు ఇచ్చిన ఈ నాలుగు సంవత్సరాల నివేదికలో ఈ చర్య ప్రారంభమైనదనే ఒక్క పదం తప్ప ఎప్పుడైనా మేము ఈ నిర్ణయం తీసుకున్నామనో, రిపోర్టు ఉందనో లేదు. రిపోర్టు ఉంటే సభలో పెట్టమనండి. ఈ ప్రాసెస్ ఏవిధంగా మనం కొనసాగగలమని అడుగుతున్నాను. అతి ముఖ్యమైనటువంటి చీడ పురుగు మందుల విషయానికొస్తే 3 ప్రయోగ కేంద్రాలు ఉన్నాయి. 6,639 మచ్చులను సేకరించాము. 121 తప్పుడు మందులుగా తేలినది, ఉత్పత్తిదారులపై చర్య తీసుకోవడం ప్రారంభించటమైనది అన్నారు. ఏమిటి సర్ ఇది? వ్యవసాయరంగంమీద ప్రభుత్వ బాధ్యత ఏవిధంగా గుర్తించిందని నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను. రైతుల ఆత్మహత్యలు దినదినం పెరిగిపోతున్నాయి. నకిలీ మందులు, నకిలీ విత్తనాలు, నకిలీ కంపెనీలు పుట్టుకొస్తున్నాయి. ప్రతి మార్కెట్‌లో ఈ విధంగా జరుగుతోంది వాటిని కంట్రోల్ చేసే పరిస్థితి, చట్టంలో ఉన్నటువంటి లొసుగులను సరిచేసే పరిస్థితి, వాటిని అదుపు చేసే పరిస్థితిలేదు. ఈ విధమైన పద్ధతిలో దొంగలకు అవకాశం కల్పించి రైతుల యొక్క జీవితాలతో చెలగాటమాడుతున్న చట్టాలను సరిదిద్దకుండా ఎటువంటి పద్ధతులు పాటిస్తున్నారంటే, దొంగలకు రక్షణ కల్పించే పద్ధతి కొనసాగుతుంటే ఏవిధంగా అభివృద్ధి సాధిస్తాము సర్? ఈరోజు వాటర్ షెడ్ ప్రోగ్రాములు చాలా స్పీడ్‌గా జరుగుతున్నాయి, చాలా స్పీడ్‌గా జరుగుతున్నాయి. ఈ చాలా స్పీడ్‌గా జరిపే విషయంలో ప్రభుత్వం వారు చెబుతున్న పద్ధతి చూడండి సర్. 1995–96లో రూ. 5 కోట్ల 88 లక్షలు ఖర్చుపెట్టారు, 1996–97లో రూ.12 కోట్లు కేటాయించి రూ.7 కోట్లు ఖర్చు పెట్టారు, 1997–98లో రూ.10 కోట్ల 36 లక్షల కేటాయించి రూ. 6 కోట్లు ఖర్చుపెట్టారు, 1998–99లో రూ.41 కోట్లు కేటాయించి రూ. 13 కోట్లు ఖర్చుపెట్టారు. ఎక్కడ సర్, ఎందులో వ్యవసాయాభివృద్ధి జరిగిందని ప్రభుత్వానికి నేను ధన్యవాదాలు తెలపాలి. వారి ఆలోచనలు ఏవిధంగా ఉన్నాయో చూడండి సర్. కీలకమైన వాటర్‌షెడ్ ప్రోగ్రామ్ ద్వారా వెనుకబడిన ప్రాంతాలు డెవలప్ కావాలని దీనిని బాగా ఎంకరేజ్ చేయాలని కోరుతున్న ప్రభుత్వం ఏ రూపంలో ఈ రోజు అభివృద్ధి సాధించిందని నేను ధన్యవాదాలు తెలపాల్సిన అవసరం ఉందో

తెలపాలి. ఈ రోజు రైతులు ఆత్మహత్యలు చేసుకోవటానికి కారణం ఏమంటే చాలా చక్కగా దానికి సమాధానం చెప్పారు. ఈ రోజు మా ప్రభుత్వం మందులు పంచటం గురించి చాలా సీరియస్‌గా చెప్పిందన్నారు. ఈరోజు రైతులు చస్తున్నారంటే ఎంత తీవ్రమైన సంక్షోభంలోకి పోతున్నామో అర్థంచేసుకోవాలి. దానిని ఆపటానికి బేసికల్‌గా మీరు చేసింది ఏమిటి? ఈరోజు నాకు ఒక బాధాకరమైన స్టేట్‌మెంట్ వారు ఇచ్చారు. రైతుల వ్యవసాయ పంటలకు కావలసిన ఋణాలను బ్యాంకుల ద్వారా బాగా ఇస్తున్నామని పత్రాలలో లెక్క చెప్పారు. 1998 డిసెంబర్ నాటికి రూ.4,115 కోట్లు అవసరం కాగా రూ. 3,113 కోట్లు పంట ఋణాలు బ్యాంకుల ద్వారా ఇప్పించటం జరిగిందన్నారు. అంటే 75 శాతం ఋణాలను బ్యాంకులద్వారా ఇప్పించటం జరిగిందని ఘంటాపథంగా బుక్స్‌లో వారు వ్రాశారు. గౌరవ మంత్రిగారికి మనవిచేస్తున్నాను, అయ్యా ఈ రోజు రైతులందరూ చస్తున్నారు, గ్రామీణ ఋణ విమోచన చట్టాన్ని పునరుద్ధరించటానికి ప్రయత్నం చేయమండని ఈ శాసనసభలో అడిగితే గౌరవ మంత్రిగారు లేచి ఈరోజు బ్యాంకులు పూర్తిగా ఫెయిల్ అయిపోయాయి, 20 శాతం కంటే ఎక్కువ అవి ఇవ్వలేకపోతున్నాయి, 80 శాతం వడ్డీ వ్యాపారస్థులపై ఆధారపడి తీసుకురావటం జరుగుతోంది కాబట్టి ఈ చట్టం గురించి కొంత ఆలోచించాలని అన్నారు. మీరు అప్పుడు చెప్పినదానికి, ఇప్పుడు ఇచ్చిన నివేదికకు ఎక్కడా దగ్గర సంబంధంలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– రాజిరెడ్డిగారూ, అక్కడ వ్రాసింది మీరు ఒకసారి వెరిఫై చేసుకోండి. గత సంవత్సరం రూ.2,950 కోట్లు ఇస్తే ఈ సంవత్సరం క్రాప్‌లోన్స్ రూ.4,115 కోట్లు ఇవ్వాలనే ఆలోచనతో ఉండి రూ.3000 కోట్లు చిల్లర ఇచ్చామని (డిసెంబర్‌నాటికి), రబీతో కలిపితే ఈ రోజు రూ.4,500 కోట్లు మేము పూర్తిచేశామని ఇచ్చాము. షార్ట్ డ్యూరేషన్, మీడ్ టరమ్, లాంగ్ టరమ్ లోన్స్ అన్నీ కలిపితే రూ.4,500 కోట్లు వరకు ఇచ్చాము. ఈ సంవత్సరం రూ.4,500 కోట్లు ఇచ్చామని చెప్పామేగాని మొత్తం రైతులకు కావలసినది అంతేనని మేము ఎప్పుడూ చెప్పలేదు. గత సంవత్సరం కంటే 50 శాతం క్రెడిట్ ఈ సంవత్సరం పెంచాము. నేను గతంలో కూడా చెప్పింది రైతులు 80 శాతం ప్రైవేట్ సెక్టార్‌లో లోన్స్ తీసుకుంటున్నారని చెప్పాను, 20 శాతం మాత్రమే బ్యాంకర్స్ ద్వారా ఇస్తున్నామని అన్నాను. దానిని పెంచటానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పానుగాని మొత్తం ప్రభుత్వమే ఇస్తుందని చెప్పలేదు. మీరు ఆనాడు డెట్ రిలీఫ్ యాక్ట్ ఇంట్రడ్యూస్ చేయాలంటే క్రెడిట్ ఫెసిలిటీ అరేంజ్ చేయకుండా ఆ యాక్ట్ మనం తీసుకు వస్తే రైతులకు విపరీతమైన నష్టం జరుగుతుందని ఆ రోజు కాషన్ చేశాను. కాబట్టి మీరు తప్పుగా అర్థం చేసుకోవద్దు.

శ్రీ సివాచ్. రాజిరెడ్డి:– మంత్రిగారూ, మాకు ఇచ్చిన రిపోర్ట్‌లోనిది చెబుతున్నాను తప్ప మరొకటి కాదు. ఇంత అవసరం కాగా ఇంత ఇచ్చామని చెప్పి చాలా స్పష్టంగా వ్రాసి ఉంది కాబట్టి చెప్పాను. ఇందులో మీరు ఇచ్చిన బుక్‌లోనే రూ.4,115 కోట్లు అవసరం కాగా రూ.3,113 కోట్ల పంట ఋణాలను ఇవ్వటం జరిగిందనే విషయం ఉంది కాబట్టి

నేను చదివాను. ఒక విషయము నేను సభలో ఛాలెంజ్ చేస్తున్నాను. మొన్న కరువు వచ్చినందువల్ల గత సంవత్సరం బ్యాంక్ లోన్స్ రీషెడ్యూల్ చేసి, ఈ సంవత్సరం ఫ్రెష్‌గా లోన్స్ ఇచ్చామన్నారు. ఏ జిల్లాలో, ఎక్కడ జరిగాయో చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను. బుక్ ఎడ్జస్ట్‌మెంట్ చేశాయి తప్ప లోన్స్ తిరిగి ఇవ్వలేదు. వరంగల్ డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో నేను చాలా స్పష్టంగా ప్రూవ్ చేశాను. 20 శాతం బ్యాంక్స్ ఇచ్చేది కూడా భూస్వామ్య ధనిక వర్గాలకు చేరినాయి తప్ప భూమిని నమ్ముకుని జీవించే పేద రైతులకు చేరలేదు. కావాలంటే బ్యాంక్‌లవద్దకు వెళ్ళి చూడమనండి లేదంటే వరంగల్ జిల్లాకు రమ్మనండి చూపిస్తాను. చేతనైతే అక్కడకు వచ్చి ఇప్పించండి, నేను ధన్యవాదాలు చెబుతాను. ఈ రోజు బ్యాంకులు 10 శాతం మాత్రమే ఇస్తున్నాయి, 90 శాతం వడ్డీ వ్యాపారస్తులపై రైతులు ఆధారపడి అప్పు కట్టలేక, గిట్టుబాటు ధర లేక విలవిలలాడి పోతున్నారు. వరంగల్‌వంటి చోట్ల తట్టుకోలేక రాస్తారోకోలు చేస్తున్నారు, అధిక ధరలు అడుగుతుంటే హైదరాబాదు మహబూబ్ మేన్షన్‌వద్ద పోలీసులు చేత లాఠీఛార్జి చేపించారు. వడ్డీ వ్యాపారస్థుల బారి నుండి రైతులను ఆదుకోవటానికి గ్రామీణ ఋణ విమోచన చట్టం తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. సస్యరక్షణ సదస్సులని అన్నారు, వాటివల్ల పెద్ద మార్పులు వచ్చాయని అన్నారు. అవి ఎంతవరకు పనిచేశాయో లెక్కలు చెప్పలేదు, చూడాలి. ఈ రోజు మరొక ప్రధానమైన విషయమేమంటే సాగుభూమి 50 శాతం నదులు, వర్షాలద్వారా అందే నీటిపై ఆధారపడి ఉంటే మరొక 50 శాతం భూమి కరెంట్ మీద ఆధారపడి ఉన్నది. అయితే కరెంట్ అందించే విషయంలో జరుగుతున్న గొడవలు మీకు తెలుసు. ప్రభుత్వానికి దీనిపై ఎంత చిన్నచూపు ఉందో అనే దానికి ఒక నిదర్శనం మాత్రమే చెబుతున్నాను. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు మనమే త్రవ్వించిన బావులు 6 సంవత్సరాలనుండి కరెంట్ కనక్షన్స్ లేక అంతే ఉన్న పరిస్థితులు నేడు నెలకొని ఉన్నాయి. ఆవిధంగా మనం దానిని కూడా ఉపయోగించులేని పరిస్థితిలో ఉన్నాము. నికరంగా వచ్చే ఆదాయానికి కూడా మనం కనక్షన్స్ ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాము. నేడు సుమారు నాలుగున్నర లక్షల మంది కరెంట్ కనక్షన్‌లు పెండింగ్‌లో ఉన్నాయంటే కరెంట్ ద్వారా భూమిని సాగుచేయటానికి సంబంధించిన ప్రతిపాదనలు ఏవీ ప్రభుత్వంవద్ద లేవని అర్థమవుతున్నాయి. రెండవ వైపు చూస్తే కోస్తా ఆంధ్ర ప్రాంతం మొత్తం దరిదాపు 5, 6 ఎకరాలు ఉన్నటువంటి వారు కౌలుదారులకు భూములను కౌలుకు ఇస్తున్నారు. విపరీతంగా కౌలు రేట్లు పెరుగుతున్నాయి. కౌలుదారుల చేతిలో చిల్లిగవ్వ కూడా పెట్టుబడి లేక అనేక ఇబ్బందులు పడుతుంటే వారి రక్షణకు కూడా చట్టాలు లేవు. కష్టపడి పనిచేసే రైతులకు ఏవిధమైన పెట్టుబడి అందించే పరిస్థితిలేదు. అటువంటప్పుడు ఏ రకంగా ఆహారధాన్యాలు అభివృద్ధి చెందుతాయో అర్థం చేసుకోవాలి. ఇప్పటిదాకా చర్చ జరిగింది. పోయిన సంవత్సరానికి, ఇప్పటికి చూస్తే మిర్చి ధర 50 శాతం పడిపోయింది. రూ.5,600 నుండి రూ.2,500 మరియు రూ.2,900లకు రేటు పడిపోయింది.

1.50 మ. ఈ విధంగా ధరలు పడిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూవుంటే వారిని ఏవిధంగా ఆదుకుంటారో చెప్పాలని కోరుతున్నాను. కాబట్టి వ్యవసాయరంగం పూర్తిగా సంక్షోభంలో ఇరుక్కుపోయిందని మనవిచేస్తున్నాను. ఇక సహకారరంగం: ఇది సహకార రంగం కాదు స్వాహాకార రంగంగా మారిపోయింది. అన్నీ బినామీ సొసైటీలు. దానిని బాగుపరచవలసిన అవసరముంది. దానిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మనవి చేస్తున్నాను. నేను ప్రత్యేకంగా మీ దృష్టికి తీసుకువచ్చే సమస్య మార్కెటింగ్ సమస్య. రైతులు ఎన్నిరకాల దోపిడికి గురవుతున్నారో మేము ప్రతిసారి మీ దృష్టికి తీసుకువస్తూనే ఉన్నా మీరు ఎటువంటి చర్యలూ తీసుకోవడంలేదు. రైతులు పంటలు పండించేవరకు ధరలు బాగానే ఉంటాయి. పంటలు రైతుల ఇళ్ళకు వచ్చిన తరువాత ధరలు పడిపోతున్నాయి. షావుకార్లు రింగై మొత్తం ధరలను దింపేసి రైతులకు ఎన్నో ఇబ్బందులు కల్పించి వారిని దోపిడీచేసి వారు ఆత్మహత్యలు చేసుకోడానికి కారకులవుతున్నారు. మా వరంగల్ మార్కెట్ ఐదు రోజులనుండి బంధ్ అయ్యింది. మహబూబ్ మ్యాన్షన్‌లో రైతులను తన్నించారు. తప్పుడు తూకాలతో దోపిడీ చేస్తున్నారు. సైకిల్, ఆటో, బస్సుల మీద వస్తే ఒకొక్కదానికి ఒక గుర్తు పెట్టుకుని సైకిల్ అంటే రెండు కిలోలు, ఆటో అంటే మూడు కిలోలు, బస్సు అంటే నాలుగు కిలోల చొప్పున మంచి మాకు ఇవ్వండని చెప్పి రైతులనుండి దోపిడీ చేస్తున్నారు. వారికి అన్యాయం జరుగుతున్నది. అన్నిచోట్లా ఎలక్ట్రానిక్ యంత్రాలను పెట్టమని మేము పదేపదే మొత్తుకున్నా రైతులపట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేక కోట్లాది రూపాయలు మార్కెట్ కిమటీల్లో మురుగుతున్నా, ఎలక్ట్రానిక్ యంత్రాల కొనుగోలు ప్రతిపాదన ఇంతవరకు చేపట్టలేదు. కాబట్టి రైతులను ఏవిధంగా కాపాడతారని అడుగుతున్నాను. మార్కెట్లలో అమ్మకం విషయంలో కాని, తూకం విషయంలో కాని, కమీషన్ విషయంలో కాని రైతులు ఆరుగాలం పండించిన పంటకు గంటలో ఎకరం వరిపంట మీద రెండు వేలు, పత్తిమీద మూడు వేలు దోపిడీ జరుగుతున్నది. ఆవిధంగా జరుగుతూవుంటే రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా ఎలా ఉంటారు? కాబట్టి మార్కెటింగ్ శాఖను సంస్కరించవలసిన అవసరముంది. లేకపోతే రైతులను కాపాడే అవకాశంలేదని మనవిచేస్తున్నాను. రైతులు పూర్తిగా దీనావస్థలో ఉన్నారు. వ్యవసాయరంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయింది. రైతులు చస్తున్నారంటే వ్యవసాయరంగం కూలిపోయిందని అర్థం. ఈ ప్రభుత్వం వారిని ఆదుకోవడం లేదని అర్థం అవుతున్నది. కాబట్టి వ్యవసాయరంగాన్ని డెవలప్ చేయవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను.

ఇక పశుసంవర్ధక శాఖ విషయానికి వస్తే పొరపాటున ఒక్క పైసా కూడా గొర్రెలు, మేకలు, పశువులు మొదలైన వాటికి ఇచ్చి ఆదుకున్న పాపాన పోలేదు. ఈ శాఖను మనం ఈరోజు క్లోజ్ చేయవలసిన పరిస్థితి వచ్చింది. డాక్టర్స్ లేరు. వెటర్నరీ అసిస్టెంట్స్ లేరు. మందులు లేవు. గొర్రెలకాపరుల సంఘానికని కోట్ల రూపాయలు ఆరు సంవత్సరాల నుండి

వసూలు చేసి బ్యాంకుల్లో పెట్టారు. ఫెడరేషన్ చేసి మీకు డబ్బు ఇస్తామంటే వారు పుస్తెలు, మెట్టెలు అమ్మి డబ్బు కట్టారు. ఎంతోమంది మంత్రులు మారారు కాని దీనిని ఫెడరేషన్ చేయడంలేదు. గొర్రెలకాపరుల సంఘానికి లోన్స్ కూడా ఇవ్వడం లేదు. వారిని ఆదుకునే ప్రయత్నమేలేదు. ఈ విధంగా ఈ రాష్ట్రంలో ఏ ఒక్క శాఖను చూసినా ఆ శాఖ పరిస్థితి బాగాలేదు.

ఇక సివిల్ సప్లయ్స్ గురించి మీ దృష్టికి తేసుకువస్తాను. రేషన్ కార్డులు అందరికి ఇస్తామన్నారు కాని ఇంతవరకు ఇవ్వలేదు. దీని గురించి ఒక పాలసీని రూపొందించడంలేదు... రేషన్ కార్డులకొరకు వేలమంది దరఖాస్తులు పెట్టుకున్నారు. వాస్తవంగా పేదలైన వారందరికీ రేషన్ కార్డులివ్వాలని మేము కోరుతూనేవున్నాము. ధరలు పెంచినా అవికూడా దొరకడం లెదు. వారు ఇస్తున్న బియ్యం నాణ్యత ఎలా ఉందంటే మంత్రిగారి దృష్టికి తేసుకువస్తున్నాను. ఎఫ్.సి.ఐ. మొత్తం గ్రేడ్ ఇన్స్పెక్టర్స్, క్వాలిటీ ఇన్స్పెక్టర్ మిల్లర్లతో కుమ్మక్కై బ్రోకెన్ రైస్, చెడిపోయిన బియ్యాన్ని తేసుకువచ్చి గోదాముల్లో పోసి మీరు తక్కువ ధరలకు అమ్మిస్తున్నారు. నేను ప్రతిసారి పాయింటవుట్ చేస్తూనేవున్నాను. ఎందుకు వారిమీద చర్య తేసుకోవడం లేదు? పోయినసారి సమావేశాలలో కూడా మాట్లాడాను. కాని ఇంతవరకు దాని గురించి చర్యలు తేసుకోలేదు. సివిల్ సప్లయిస్ను, రైస్ మిల్లర్స్ను అడ్డం పెట్టుకుని కలెక్టర్గారు ఏవిధంగా ప్రోత్సాహం ఇచ్చారో ఇప్పుడు చర్చించడం జరిగింది. కాని వ్యాపారస్తులు అంటున్నారు రెవిన్యూ వారు మమ్మల్ని పీడిస్తున్నారు, డబ్బు కలెక్టు చేస్తున్నారని బాధపడుతున్నారు. ఎఫ్.సి.ఐ. వారు బస్తాకు పది రూపాయలు మా దగ్గర కలెక్టు చేస్తున్నారు. డబ్బు ఇస్తేనే బిల్లు పాస్ అవుతుంది, మా ధాన్యం పోయి గోదాముల్లో పడుతుంది అని రైస్మిల్లర్స్ లబోదిబో మంటున్నారు. దీనిని ఏ విధంగా అరికడతారని సివిల్ సప్లయ్స్ మినిస్టర్గారిని అడుగు తున్నాను.

ఈనాడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా దివాళా తేయించారు. నేను చెప్పేది అరణ్యరోదన కాకూడదు. వరల్డ్ బ్యాంకు అన్న ఆలోచన కట్టిపెట్టి అన్ని హంగులూ, అన్ని నదీజలాలు ఉన్నప్పటికీ, చేయడానికి రైతులూ, భూమి ఉన్నప్పటికీ మనం సరిగా ఉపయోగించుకోవడంలేదు. రాష్ట్రంలో రైతులు తమ ఉత్పత్తిని పెంచడానికి ప్రత్యేక పథకాలు చేయాలి. ఈ శాసనసభలోనే చీడ, పీడ, పురుగులకు అవకాశం కల్పిస్తున్న మార్కెట్దారు, విత్తనదారుల డీలర్లకు అవకాశాలు కల్పిస్తున్న వ్యక్తులను అరికట్టడానికి ఒక చట్టం తేసుకురావాలి. మీకు చిత్తశుద్ధి ఉంటే దానిని సాధించాలని మనవి చేస్తున్నాను. ఇక పంటల భీమా పథకమన్నారు. ఒక్కపైసా ఎక్కడయినా ఇచ్చారా? బ్యాంక్లోన్ ఇన్సూరెన్స్, అది పట్టా ఇన్సూరెన్స్కాదు. లోన్స్ ఇచ్చిన రైతుల దగ్గర డబ్బులు కలెక్టు చేసుకొని తింటున్నారు కాని ఒక్క పైసా రైతులకు ఇచ్చిన పాపాన పోలేదు. కారణం మండలం యూనిట్గా ఉండడమే. అన్ని పంటలనూ దృష్టిలో పెట్టుకుని మీరు గ్రామాన్ని యూనిట్గా తేసుకొని రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా కాపాడాలి.

2·00 మ· శ్రీ కె· విద్యాధరరావు:- సార్, జాతీయ పార్టీ అయిన సి·పి·ఎం· పార్టీ ప్రతినిధిగా రాజిరెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలను వక్రీకరించారు·

మేము అన్ని విషయాలను సర్క్యులేట్ చేసిన టెక్స్ట్‌లో చాలా స్పష్టంగా తెలియజేశాం, టెక్స్ట్‌లో ఒకటివుంటే దాన్ని వక్రీకరించి మాట్లాడడం వారికి మంచిది కాదు, వారి స్టేటస్‌కు కూడా తగదు, ఈ విధంగా వక్రీకరించిన ఈస్ట్రన్ బ్లాక్ ఏవిధంగా కుప్పకూలిపోయిందో మనకు తెలుసు· అదే పరిస్థితి ఈ భారతదేశానికి, ముఖ్యంగా ఈ ఆంధ్ర రాష్ట్రానికి రానీయం· Regarding Agriculture Demand only an amount of Rs.3,133 crores is disbursed to the Co-operate Regional Rural Commercial Banks during 1998-99 as against Rs.4,115 crores. సహకార బ్యాంకుల ద్వారా రూ·4115 కోట్లను అంచనాగా పెట్టుకొని దాంట్లో రూ·3133 కోట్లను పంచిపెట్టాం, తెలియకపోతే తెలుసుకొని మాట్లాడవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మాకు అవకాశం యివ్వండి, వారం రోజులైనా అగ్రికల్చర్ డిమాండ్స్‌మీద మాట్లాడడానికి మాకు అవకాశం రావడంలేదు·

శ్రీ సిహెచ్· రాజిరెడ్డి:- అధ్యక్షా, ఎక్కువ సమయం లేదు కాబట్టి మంత్రిగారు చెప్పిన విషయాన్ని కాంట్రోవర్షియల్ చేయదలచుకోలేదు· ఈరోజు వ్యవసాయరంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయింది, దాన్ని కాపాడడంకోసం మెజారిటీ, మైనారిటీ అనకుండా పథకాలను రూపొందిస్తారా?

పంటల బీమా పథకం గురించి కూడా ఏమి అడగదలచుకోలేదు, అయితే దాన్ని మార్చి రైతులకు ప్రయోజనం కలిగేవిధంగా ప్రయత్నం చేస్తారా? ఎందుకంటే, యిపుడున్న పథకాలు అమలుకావడంలేదు కాబట్టి, కొత్త చట్టాలను తీసుకొస్తారా? అని అడుగుతున్నాను· రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకరావడానికి ప్రతిపక్షాలకు మీరు యిచ్చే సమయం సరిపోవడంలేదు కాబట్టి నిరసన తెలియజేస్తూ, మాపార్టీపట్ల గౌరవ మంత్రిగారు చెప్పిన విషయంపై వాస్తవాలు చెప్పదలచుకున్నాను, అయితే మీరు సమయం యివ్వనందున నా ప్రసంగం అసంపూర్తిగా ముగుస్తున్నందుకు బాధపడుతూ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను·

Mr. Deputy Speaker:- The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(The House then adjourned at 2.04 p.m. to meet again on Thursday, the 11th March, 1999.)

----------XXX----------